# 5. అల్ మాయిద (భోజన బల్ల) సూరా

## పరిచయం

ఇది మదీనాలో అవతరించిన సూరా. ఈ సూరా ముఖ్యంగా మూడు విషయాలను నొక్కి చెబుతుంది. అవి : తౌహీద్ అంటే ఏకదైవారాధన, ఇస్లామీయ చట్టాలు, గ్రంథప్రజలు (అంటే తౌరాత్, ఇంజీల్ గ్రంథాలు పంపబడిన ప్రజలు – యూదులు, క్రైస్తవులు). ముఖ్యంగా ఈ సూరా క్రైస్తవులను ఉద్దేశించింది. ఈ సూరా పేరు, ఇందులోని 112వ ఆయతు వల్ల వచ్చింది. ఆ ఆయతులో ఈసా ప్రవక్త (అస) శిష్యులు ఆయన్ను ఆకాశం నుంచి ఆహార పదార్థాలు వడ్డించిన భోజన బల్లను దించమని కోరతారు. దానినే ఈ సూరాకు పేరుగా పెట్టడం జరిగింది.

ఈ సూరా మూడు ముఖ్యమైన చారిత్రక కథనాలను తెలియజేస్తోంది.

1. మొదటి కథనం ఇస్రాయీల్ సంతతి గురించి.
2. రెండవ కథనం ఈసా ప్రవక్త (అస) శిష్యులకు సంబంధించినది. మెస్సయ్య అల్లాహ్ కాదని ఈ సూరా నొక్కి చెప్పింది.
3. మూడవ కథనం హాబీల్, ఖాబీల్ గురించినది. ఒక అమాయకుడైన, సన్మార్గుడైన వ్యక్తి ఒక స్వార్థపరుడైన, దుష్టుని చేతిలో ఎలా హత్యగావించబడ్డాడో ఈ కథనం తెలుపుతుంది.

ఈ సూరాలో అనేక చోట్ల గ్రంథ ప్రజల ప్రస్తావన వచ్చింది. కొత్త సందేశహరుడిని (ప్రవక్త ముహమ్మద్ (స)ను) విశ్వసించాలని అల్లాహ్ వారికి పిలుపునిచ్చాడు. ప్రవక్త ముహమ్మద్ (స)కు, ఆయన తీసుకువచ్చిన దైవసందేశానికి మద్దతుగా ఉండాలని అన్నాడు. యూదులు, క్రైస్తవులు దేవుని సంతానం అని చెప్పడాన్ని, దేవుని ప్రీతిపాత్రులని వాదించడాన్ని ఈ సూరా సవాలు చేస్తూ, వారు కూడా సాధారణ మానవులే అని స్పష్టం చేసింది.

ఈ సూరా చివర్లో తీర్పుదినం దృశ్యాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఆనాడు ప్రజలు తమ ప్రభువు ఎదుట హాజరవుతారు. ఆనాడు ఈసా ప్రవక్త (అస)ను ఆరాధించిన వారి అసత్యం బట్టబయలవుతుంది. ఆనాడు అల్లాహ్ ఈసా ప్రవక్త (అస)ను "నన్ను కాదని నిన్ను, నీ తల్లిని ఆరాధించాలని నీవు ప్రజలకు బోధించావా?" అని ప్రశ్నిస్తాడు. ఈసా ప్రవక్త (అస) బదులిస్తూ తాను అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలని బోధించినట్లు తెలుపుతారు.

# 5. అల్ మాయిదా సూరా

అవతరణ : మదీనా　　ఆయతులు : 120

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

1 ఓ విశ్వాసులారా! ప్రమాణాలను, ఒప్పందాలను నెరవేర్చండి.[1] మీకు చదివి వినిపించబడేవి తప్ప[2] మిగిలిన చతుష్పాద పశువులన్నీ మీ కోసం ధర్మసమ్మతం (హలాల్) గావించబడ్డాయి.[3] అయితే మీరు 'ఇహ్రామ్' స్థితిలో ఉన్నప్పుడు వేటను ధర్మసమ్మతంగా పరిగణించకండి. నిశ్చయంగా అల్లాహ్ తాను కోరినది ఆజ్ఞాపిస్తాడు.

## سُورَةُ المَائِدَة

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اَوْفُوْا بِالْعُقُوْدِ ۗ اُحِلَّتْ لَكُمْ بَهِيْمَةُ الْاَنْعَامِ اِلَّا مَا يُتْلٰى عَلَيْكُمْ غَيْرَ مُحِلِّى الصَّيْدِ وَاَنْتُمْ حُرُمٌ ؕ اِنَّ اللّٰهَ يَحْكُمُ مَا يُرِيْدُ ①

1. అరబీలో **'ఉఖూద్'** అనే పదం వచ్చింది. ఇది 'అఖ్ద్' అనే పదానికి బహువచనం. 'అఖ్ద్' అంటే ముడివేయటమని అర్థం. ఈ పదాన్ని ఏదేని వస్తువుకు ముడివేయటం కోసమూ ఉపయోగిస్తారు, అలాగే గట్టి ఒప్పందం చేసుకోవటం అనే భావంలో కూడా ఈ పదాన్ని ఉపయోగిస్తారు. ఇక్కడ 'అఖ్ద్' అంటే దేవుడు మానవులకు జారీ చేసిన ఆజ్ఞలు అని భావం. మనుషులు పరస్పరం చేసుకునే వ్యవహారాలకు, రకరకాల ఒప్పందాలకు కూడా ఈ పదం వర్తిస్తుంది. వ్యవహారం దైవంతో జరిగినదైనా, సాటి మనుషులతో జరిగినదైనా – రెంటికీ కట్టుబడి ఉండటం ఎంతో అవసరం.

2. ఈ వివరాలు మూడవ ఆయతులో రానున్నాయి.

3. అరబీలో **'బహీమతుల్ అన్ఆమ్'** అని ఉంది. **'బహీమ'** అంటే చతుష్పాదం, నాలుగు కాళ్లపై నిలబడే జంతువు అని అర్థం. ఇది 'బహ్మున్' లేక 'ఇబ్హామ్' అనే మూలపదం నుంచి ఏర్పడింది. ఇబ్హామ్ అంటే అస్పష్టత. జంతువుల పలుకు, సంభాషణ అస్పష్టంగా, అర్థం కాకుండా ఉంటుంది కనుక వాటిని 'బహీమ' అని అనటం జరిగిందని కొంతమంది చెబుతారు. ఇకపోతే **అన్ఆమ్;** ఒంటె, ఆవు, మేక, పొట్టేలును 'అన్ఆమ్' అంటారు. దీని మూలపదానికి 'మెత్తదనం' అన్న అర్థం ఉంది. పైన పేర్కొనబడిన పశువుల నడకలో కూడా కాస్త మెత్తదనం ఉండటం చేత వాటిని 'అన్ఆమ్' అని పిలిచారు. మొత్తానికి ఈ చతుష్పాద పశువులు (బహీమతుల్ అన్ఆమ్) ఆడ మగ కలిపి మొత్తం ఎనిమిది రకాలున్నాయి. వీటి వివరాలు అల్ అన్ఆమ్

**2** విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్ చిహ్నాలనుగానీ,[4] ఏ నిషిద్ధ మాసాన్నిగానీ[5] అగౌరవపరచకండి. ఖుర్బానీ నిమిత్తం కాబా గృహానికి గొనిపోబడుతున్న జంతువుల, మెడలో పట్టాలు కట్టబడి ఉన్న

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تُحِلُّوا شَعَائِرَ اللَّهِ وَلَا الشَّهْرَ الْحَرَامَ
وَلَا الْهَدْيَ وَلَا الْقَلَائِدَ وَلَا آمِّينَ الْبَيْتَ الْحَرَامَ يَبْتَغُونَ
فَضْلًا مِّن رَّبِّهِمْ وَرِضْوَانًا ۚ وَإِذَا حَلَلْتُمْ فَاصْطَادُوا ۚ

సూరా 143వ ఆయతులో వస్తాయి. ఇవిగాక లేడి, జింక మొదలగు వేటాడబడే జంతువులు కూడా ధర్మసమ్మతమే. అయితే హజ్ మరియు ఉమ్రాల కోసం 'ఇహ్రామ్' దీక్షబూని ఉన్నప్పుడు ఈ జంతువులనుగానీ, పక్షులనుగానీ వేటాడటం ధర్మసమ్మతం కాదు. సున్నతులో తెలుపబడిన సూత్రాల ప్రకారం ఏ జంతువులు కోరపళ్లతో చీల్చితినవో (అంటే జూ నాబ్ కావో), మరే పక్షులు పంజాతో దాడి చేయవో (అంటే జూ మిఖ్‌లబ్ కావో) అవన్నీ ధర్మసమ్మతమే. అల్ బఖరా సూరా 173వ ఆయతుకు ఇవ్వబడిన వ్యాఖ్యానంలో ఈ వివరాలు వచ్చాయి. **'జూ నాబ్'** అంటే కోరపళ్ళతో జంతువులను పట్టుకొని చీల్చి తినే జంతువులు. ఉదా : పులి, చిరుతపులి, కుక్క, తోడేలు మొదలగునవి. **'జూ మిఖ్‌లబ్'** అంటే పంజాతో వేటాడే పక్షులు. ఉదా : డేగ, రాబందు, గ్రద్ద మొదలగునవి.

4. అరబీలో **'షఆయిర్'** అని ఉంది. ఇది 'షయీరతున్'కు బహువచనం. **'షఆయిర్'** అంటే చిహ్నాలు, సూచనలు అని అర్థం. దేవుడు ఏ ఏ వస్తువులను భక్తికి, పవిత్రతకు సూచనలుగా చేశాడో వాటిని దేవుని చిహ్నాలుగా పరిగణిస్తారు. కొంతమంది విద్వాంసులు ఈ పదాన్ని సర్వసాధారణ భావంలో తీసుకోగా, మరి కొంతమంది హజ్ ఉమ్రాలకే పరిమితం చేశారు. అంటే హజ్, ఉమ్రా యాత్రల్లో చేయవలసిన పనులన్నమాట! అలాగే హజ్ ఉమ్రాల సంకల్పంతో దైవగృహం వైపుకు సాగిపోయే వారిని అడ్డుకోవటం కూడా దేవుని చిహ్నాలను అగౌరవపరచటం క్రిందికే వస్తుంది.

5. అరబీలో **'అష్షహ్‌రల్ హరామ్'** (నిషిద్ధ మాసం) అని ఏకవచనం ప్రయోగించబడింది. అయితే భావం రీత్యా నిషిద్ధ మాసాలన్నీ అందులోకి వచ్చేస్తాయి. నిషిద్ధ మాసాలు లేక గౌరవప్రదమైన మాసాలు అంటే రజబ్, జుల్‌ఖఅద, జిల్‌హజ్జ్, ముహర్రమ్. ఈ నాల్గు మాసాలకు అల్లాహ్ కల్పించిన గౌరవప్రతిపత్తిని కాపాడాలి. ఈ మాసాల్లో యుద్ధాలు చేయటం, రక్తపాతం సృష్టించటం తగదు. ఆయతులో ఏకవచన ప్రయోగాన్ని దృష్టిలో పెట్టుకొని కొంతమంది విద్వాంసులు ఇక్కడ 'నిషిద్ధ మాసం' అంటే జిల్‌హజ్జ్ మాసం ఒక్కటే అని అభిప్రాయపడ్డారు. తౌబా సూరాలోని 'ముష్రిక్కులు ఎక్కడ కనిపిస్తే అక్కడ వారిని వధించండి' అన్న ఆయతు అవతరణతో, అసలు ఈ ఆయతులోని మాసాల నిషిద్ధతే రద్దయిపోయిందని మరికొంతమంది భావించారు. కాని ఈ విధంగా భావించనవసరం లేదు. పై రెండు ఆదేశాలకూ వాటి వాటి ఆచరణ పరిధులున్నాయి. వాటి మధ్య ఎలాంటి వైరుధ్యం లేదు.

وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ اَنْ صَدُّوْكُمْ عَنِ الْمَسْجِدِ الْحَرَامِ اَنْ تَعْتَدُوْاۘ وَتَعَاوَنُوْا عَلَى الْبِرِّ وَالتَّقْوٰى ۪ وَلَا تَعَاوَنُوْا عَلَى الْاِثْمِ

జంతువుల జోలికిపోకండి.[6] అలాగే తమ ప్రభువు అనుగ్రహాన్ని, ప్రసన్నతను పొందే ఉద్దేశ్యంతో పవిత్రగృహం (కాబా) వైపుకు వెళుతున్న వారికి అడ్డు తగలకండి.[7] అయితే మీరు ఇహ్రామ్ దీక్షను విరమించిన మీదట వేటాడవచ్చు.[8] మస్జిదె హరామ్‌కు పోకుండా (ఒకప్పుడు) మిమ్మల్ని నిలువరించిన వారి పట్ల ద్వేషం మిమ్మల్ని

6. హజ్ యాత్రీకుడు హరమ్‌లో 'ఖుర్బానీ' ఇవ్వడానికి తన వెంట తోలుకుని వెళ్ళే పశువును 'హదీ'గా వ్యవహరిస్తారు. **'ఖలాయిద'** అనే పదం ఖలాదతున్ నుండి వచ్చింది. అంటే మెడలో కట్టబడిన పట్టాలు అని అర్థం. గుర్తుకోసం మెడలో బూట్లుగాని లేక పట్టాలుగాని కట్టబడి ఉండి, హజ్ లేక ఉమ్రా యాత్ర సందర్భంగా ఖుర్బానీ చేయబడే పశువులని ఇక్కడ దాని భావం. మొత్తానికి ఖలాయిద్ అంటే హరమ్‌కు గొనిపోబడే పశువులు మాత్రమే. అరబీ మూలంలో ఖలాయిద్‌కు ముందు వచ్చిన 'హదీ' అన్న పదానికి కూడా అర్థం అదే. అయితే వాటి ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ రెండేసి పదాలను ఉపయోగించటం జరిగింది. మొత్తానికి చెప్పదలచుకున్న దేమిటంటే, అటువంటి పశువులను ఎవరి నుండీ లాక్కోవటంగానీ, హరమ్‌కు వెళ్ళకుండా అడ్డుకోవటం గానీ చేయరాదు.

7. అంటే హజ్ ఉమ్రాల ఉద్దేశ్యంతోగానీ, ఉపాధి అన్వేషణలోగానీ పవిత్ర క్షేత్రానికి వెళ్ళే వారిని అడ్డుకోకండి. వారిని వేధించకండి. ఈ ఆజ్ఞ విశ్వాసులు – ముష్రిక్కులు కలసి హజ్ చేసే కాలానికి సంబంధించినదనీ, తర్వాత తౌబా సూరాలోని 28వ ఆయతు (ముష్రిక్కులు అపరిశుద్ధులు. కనుక ఈ ఏడాది తరువాత వారు కాబా గృహం దరిదాపులకు కూడా పోకూడదు) అన్న ఆయతు అవతరించిన తర్వాత పై ఆయతులో ముష్రిక్కుల మటుకు భావం రద్దయిపోయిందని కొంతమంది విద్వాంసులు అభిప్రాయపడ్డారు. అయితే ఈ ఆయతు రద్దుకాలేదనీ, పైగా ఇదొక ముహ్‌కమ్ (అనగా అమల్లో ఉన్న) ఆయతు అనీ, ఇందులోని ఆజ్ఞ ముస్లింలకు సంబంధించినది మాత్రమేనని మరికొంతమంది పండితులు చెప్పారు (ఫత్‌హుల్ ఖదీర్).

8. 'ఇహ్రామ్' అంటే హజ్ ఉమ్రాల కోసం బూనే దీక్ష. ఈ దీక్షబూనినవారు రెండు తెల్లటి దుప్పట్లు ధరిస్తారు. సాధారణ సమయాలలో ఒక ముస్లింకు 'హలాల్' (ధర్మసమ్మతం)గా ఉండే కొన్ని పనులు 'ఇహ్రామ్' స్థితిలో 'హరామ్' (నిషిద్ధం) అయిపోతాయి. వాటిల్లో వేటాడటం కూడా ఒకటి.

హద్దుమీరినవారుగా మార్చి వేయరాదు.[9] సత్కార్యాలలో, అల్లాహ్ భీతితో కూడిన విషయాలలో ఒండొకరికి తోడ్పడుతూ ఉండండి. పాపకార్యాలలో, దౌర్జన్యపు పనుల్లో ఎవరితోనూ సహకరించకండి.[10] అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. నిస్సందేహంగా అల్లాహ్ చాలా కఠినంగా శిక్షించేవాడు.

وَالْعُدْوَانِ ۖ وَاتَّقُوا اللَّهَ ۖ إِنَّ اللَّهَ شَدِيدُ الْعِقَابِ ﴿٢﴾

**3** మీ కొరకు నిషేధించబడిన వస్తువులు ఇవి : మృతపశువు, రక్తం, పందిమాంసం, అల్లాహ్ పేరుతో గాక వేరితరుల పేరుతో జిబహ్[11] చేయబడిన పశువు, గొంతు పిసకబడటం వల్ల చచ్చిన పశువు,[12] దెబ్బ తగిలి చనిపోయిన పశువు,[13] ఎత్తయిన

حُرِّمَتْ عَلَيْكُمُ الْمَيْتَةُ وَالدَّمُ وَلَحْمُ الْخِنْزِيرِ وَمَا أُهِلَّ لِغَيْرِ

9. ముష్రిక్కులు హిజ్రీ 6వ యేట ముస్లింలను కాబాగృహం సందర్శించకుండా అడ్డుకున్న సంగతి వాస్తవమే అయినప్పటికీ, మీరు ఆ సంగతిని జ్ఞాపకం ఉంచుకుని వారిపై ప్రతీకారానికి దిగకండి. ప్రతీకారం తీర్చుకునే స్థితిలో ఉన్నప్పటికీ శత్రువును క్షమించి వదలిపెట్టడం అత్యుత్తమమని ఈ ఆయతులో బోధించబడింది.

10. అత్యంత ముఖ్యమైన నీతిసూత్రం ముస్లిములకు ఇవ్వబడింది. దాన్ని ప్రతి ముస్లిం అడుగడుగునా, క్షణక్షణాన గుర్తుంచుకుని, తదనుగుణంగా మసలుకోవాలి. మంచిపనులలో పరస్పరం చేదోడు వాదోడుగా ఉండటం, చెడు చేష్టలకు, పాపిష్టి పనులకు పచ్చజెండా చూపకుండా ఉండటంలోనే సమాజ శ్రేయస్సు, పురోగతి, మానవ మనుగడ ఇమిడి ఉన్నాయి. నేటి ముస్లింలంతా ఈ సూత్రాన్ని తమ మధ్య అమలుపరిస్తే ఎంత బావుండు!

11. ఈ సూరా మొదటి ఆయతులో సూచించబడిన నిషిద్ధ జంతువుల పేర్లు ఇక్కడ ప్రస్తావించబడ్డాయి. బఖరా సూరాలోని 173వ ఆయతులో ఈ ప్రస్తావన పాక్షికంగా వచ్చింది.

12. ఎవరన్నా గొంతు పిసికి చంపినా, లేక ఆ జంతువు ఎక్కడయినా ఇరుకు ప్రదేశంలో ఇరుక్కుపోయి ఊపిరాడక చచ్చిపోయినా దాన్ని తినకూడదు.

13. ఎవరయినా రాయి విసరటం వల్లగానీ, లాఠీతో, కర్రతో కొట్టడం వల్లగానీ చనిపోయిన జంతువు. కాని అది చావకముందే దాన్ని జిబహ్ చేసినట్లయితే తినవచ్చు.

اللَّهِ بِهِ وَالْمُنْخَنِقَةُ وَالْمَوْقُوذَةُ وَالْمُتَرَدِّيَةُ وَالنَّطِيحَةُ وَمَا
أَكَلَ السَّبُعُ إِلَّا مَا ذَكَّيْتُمْ وَمَا ذُبِحَ عَلَى النُّصُبِ وَأَنْ تَسْتَقْسِمُوا

స్థలం నుంచి క్రిందపడి చనిపోయినది[14] లేక కొమ్ము తగలటం వల్ల చచ్చి పోయినది,[15] క్రూరమృగాలు చీల్చి తినటం వల్ల చనిపోయిన పశువు[16] (ఇవి మీ కొరకు హరామ్ గావించబడ్డాయి). కాని మీరు ఒకవేళ 'జిబహ్' చేస్తే అది మీ కొరకు నిషిద్ధం కాదు.[17] అలాగే

అజ్ఞానకాలంలో దెబ్బతగిలి చచ్చిన జంతువులను తినేవారు. ఇస్లామీయ షరీయత్ దాన్ని నిషేధించింది.

**తుపాకీతో వేట :** తుపాకీతో వేటాడబడిన జంతువు ధర్మసమ్మతమా కాదా అన్న విషయంలో పండితుల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి. ఇమామ్ షౌకానీ ఒక హదీసు ఆధారంగా తుపాకీతో వేటాడబడిన జంతువును ధర్మసమ్మతం (హలాల్)గా ఖరారు చేశారు (ఫత్‌హుల్ ఖదీర్). అంటే 'బిస్మిల్లాహ్' పఠించి తుపాకీ గుండు పేల్చగా, దాంతో జంతువు (జిబహ్ చేయకముందే) చనిపోతే దాన్ని తినటం ఈ అభిప్రాయం ప్రకారం ధర్మసమ్మతమే అవుతుంది.

14. ఆ జంతువు తనంతట తానుగా క్రిందపడినదైనాసరే, ఎవరన్నా క్రిందికి త్రోసి పడగొట్టినాసరే – రెండు పరిస్థితుల్లోనూ – అది నిషిద్ధమే.

15. **'నతీహతున్'** అంటే, ఏదయినా వస్తువు ఢీ కొనటం వల్ల చనిపోయిన జంతువు అన్నమాట! జిబహ్ చేయకముందే గనక అది చచ్చిపోతే, దాన్ని తినకూడదు.

16. అంటే – పులి, చిరుతపులి, సింహం, తోడేలు – ఇత్యాది క్రూర మృగాలు తమ గోళ్ళతో చీల్చటంవల్లగానీ, తినటం వల్లగానీ చచ్చిపోయిన జంతువులు. అజ్ఞాన కాలంలో జనులు ఇలాంటి వాటిని కూడా తినేవారు. ఇస్లాం దీన్ని కూడా నిషేధించింది.

17. అత్యధికమంది ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతల దృష్టిలో 'జంతువు బ్రతికి ఉంటే దాన్ని జిబహ్ చేసి తినవచ్చనే ఈ 'మినహాయింపు' పైన పేర్కొనబడిన జంతువులన్నింటికీ వర్తిస్తుంది. అనగా గొంతు పిసకబడినది (మున్‌ఖనిఖహ్), దెబ్బతగిలినది (మౌఖూజహ్), పైనుంచి క్రిందికి జారిపడినది (ముతరద్దియహ్), ఢీకొన్నది (నతీహా) క్రూరమృగాలు దాడిచేసినది – అన్ని జంతువులకూ ఈ మినహాయింపు వర్తిస్తుంది. అంటే ఒకవేళ అటువంటి జంతువేదయినా బ్రతికున్న స్థితిలో కనిపిస్తే దాన్ని షరీయతు సూచించే పద్ధతిలో జిబహ్ చేసి తినవచ్చు. జిబహ్ చేసే క్షణం వరకూ అది ప్రాణంతోనే ఉంది

بِالْأَزْلَامِ ذَٰلِكُمْ فِسْقٌ الْيَوْمَ يَئِسَ الَّذِينَ كَفَرُوا مِن دِينِكُمْ
فَلَا تَخْشَوْهُمْ وَاخْشَوْنِ الْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ

ఆస్థానాల వద్ద బలి ఇచ్చినవి కూడా నిషిద్ధమే.[18] అదే విధంగా బాణాల ప్రయోగం ద్వారా అదృష్టాన్ని పరీక్షించుకోవటం కూడా నిషిద్ధమే.[19] ఇవన్నీ అత్యంత నీచమైన పాపకార్యాలు. ఈ రోజు అవిశ్వాసులు మీ ధర్మం గురించి ఇక ఆశను వదులు కున్నారు. జాగ్రత్త! మీరు భయ పడవలసింది వారికి కాదు, మీరు నాకు భయపడండి. ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను.

అని భావించటానికి ఆనవాలు ఏమిటంటే, గొంతు కోసినప్పుడు అది తడతడా కాళ్ళతో కొట్టుకోవాలి. కత్తితో జిబహ్ చేస్తున్నప్పుడు ఈ కదలిక గనక లేకపోతే అప్పటికే అది ప్రాణం విడిచిందని అనుకోవాలి.

జిబహ్ చేసే పద్ధతి : 'బిస్మిల్లాహ్' పఠించి పదునైన పరికరంతో గొంతు నాళాలు వేగంగా తెగిపోయేలా కోయాలి. 'జిబహ్'తో పాటు 'నహర్' పద్ధతి కూడా ధర్మ సమ్మతమే. ఈ పద్ధతి ప్రకారం జంతువు నిలబడి ఉండగా దాని గొంతు తెగేలా కత్తితో వేటు వేయబడుతుంది. దానిమూలంగా గొంతునాళాలు తెగి రక్తమంతా బయటికి వెళ్ళిపోతుంది. సాధారణంగా ఒంటెను ఈ విధంగానే జిబహ్ చేస్తారు.

18. ముష్రిక్కులు తాము ప్రతిష్ఠించిన విగ్రహాలకు సమీపంలో రాయితోనో, మరేదైనా వస్తువుతోనో బలిపీఠం ఒకటి నిర్మిస్తారు. దాన్నే **'నుసుబ్'** అంటారు. దేవీదేవతల పేరు మీద మొక్కుకున్న జంతువులను వారు ఇక్కడికి తెచ్చి, బలిపీఠంపై బలి యిస్తారు. దైవేతరుల పేర జంతుబలి ఇచ్చే పద్ధతుల్లో ఇదొకటి. దీనిద్వారా విదితమయ్యే దేమిటంటే ఆస్థానాల వద్ద, సమాధుల, దర్గాల వద్ద అక్కరలు తీర్తాయన్న సంకల్పంతోనో, సమాధుల్లో ఉన్న మృతుల్ని ప్రసన్నుల్ని చేసే ఉద్దేశ్యంతోనో (కోడి, మేకలాంటి) పశువులను కోయటం, పలావులు వండి తినిపించటం ముమ్మాటికీ నిషిద్ధం (హరామ్). ఈ పనులన్నీ "దైవేతరుల పేర ఆస్థానాల వద్ద ఇచ్చే జంతుబలి" క్రిందికే వస్తాయి.

19. అరబీలో **'తస్తఖ్సిమూ బిల్ అజ్లామ్'** అని వచ్చింది. దీనికి రెండు అర్థాలున్నాయి. ఒకటి: బాణాల ద్వారా పంపకం చేయటం. రెండు : బాణాల ప్రయోగం ద్వారా జాతకాన్ని తెలుసుకోవటం. మొదటి అర్థంలో తీసుకుంటే – జూదంలో జిబహ్ చేయబడిన జంతువుల్ని పంపిణీ చేసేందుకు ఈ బాణ ప్రయోగం చేసేవారు. ఈ పద్ధతి ప్రకారం అవి కొందరికి దొరికేవి, కొందరికి దొరికేవి కావు. రెండవ అర్థంలో

మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను. ఇంకా, ఇస్లాంను మీ ధర్మంగా సమ్మతించి ఆమోదించాను. ఎవడయినా తీవ్రమయిన ఆకలి బాధతో అల్లాడి పోతూ – గత్యంతరంలేని పరిస్థితిలో పాపానికి పాల్పడే ఉద్దేశం లేకుండా ఉండి, (పై వాటిలో దేన్నయినా తిన్నట్లయితే) నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడు, కనికరించేవాడూను.[20]

عَلَيْكُمْ نِعْمَتِي وَرَضِيتُ لَكُمُ الْإِسْلَامَ دِينًا ۚ فَمَنِ اضْطُرَّ فِي مَخْمَصَةٍ غَيْرَ مُتَجَانِفٍ لِإِثْمٍ ۙ فَإِنَّ اللَّهَ غَفُورٌ رَحِيمٌ ③

4 (ఓ ప్రవక్తా!) తమ కొరకు 'హలాల్' (అనగా ధర్మసమ్మతం) చేయబడిన వస్తువులేవి? అని ప్రజలు నిన్ను అడుగుతున్నారు. వారికి ఇలా చెప్పు: "పరిశుద్ధమైన వస్తువులన్నీ మీ కోసం హలాల్ చేయబడ్డాయి.[21] అలాగే మీరు శిక్షణ

يَسْأَلُونَكَ مَاذَا أُحِلَّ لَهُمْ ۖ قُلْ أُحِلَّ لَكُمُ الطَّيِّبَاتُ ۙ وَمَا عَلَّمْتُمْ مِنَ الْجَوَارِحِ مُكَلِّبِينَ تُعَلِّمُونَهُنَّ مِمَّا عَلَّمَكُمُ اللَّهُ ۖ فَكُلُوا مِمَّا

తీసుకుంటే – ఏదైనా పనిని ప్రారంభించటానికి వారు బాణప్రయోగం ద్వారా శకునం చూసేవారు. దీనికోసం వారు మూడు రకాల బాణాలను తయారుచేశారు. వాటిలో ఒకదానిపై 'ఇఫ్అల్' (చెయ్యి) అనీ, రెండవదానిపై 'లా తఫ్అల్' (చెయ్యవద్దు) అనీ ఉండేది. మూడవ దానిపై ఏమీ రాయబడి ఉండేది కాదు. మొదటిబాణం తగిలితే పని మొదలెట్టేవారు. రెండవది తగిలితే పని మానేసేవారు. మూడవ బాణం గనక తగిలితే మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకునేవారు. ఇది కూడా జోస్యం వంటి పనే. ఒకరకంగా ఇది కూడా అల్లాహ్‌ను గాకుండా ఇతరుల్ని సహాయం కోసం అర్థించటం (ఇస్తిమ్‌దాద్ బిగైరిల్లాహ్) క్రిందికే వస్తుంది. అందుచేత ఇస్లామీయ షరీయతులో ఇది కూడా నిషిద్ధంగా ఖరారు చేయబడింది; **'ఇస్తిఖ్‌సామ్'** అంటే అదృష్టం తెలుసుకోవటం అని అర్థం. అజ్ఞానకాలంలో అరబ్బులు బాణాల ద్వారా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేవారు.

20. తీవ్రమయిన ఆకలి బాధకు తట్టుకోలేక ప్రాణం పోయే క్లిష్టపరిస్థితి ఏర్పడినప్పుడు పైన నిషేధించబడిన జంతువులను సయితం మనిషి తినడానికి అనుమతి ఇవ్వబడింది. అయితే దైవాదేశాలను ధిక్కరించే ఉద్దేశంగానీ, మితిమీరి ప్రవర్తించే దుష్ట సంకల్పంగానీ లేకుండా – కేవలం ప్రాణాన్ని కాపాడుకునే సత్సంకల్పంతో మాత్రమే తినాలి.

21. అంటే హలాల్ (ధర్మసమ్మతం) గా ఖరారు చేయబడిన వస్తువులన్నీ పరిశుభ్రమైనవి,

أَمْسَكْنَ عَلَيْكُمْ وَاذْكُرُوا اسْمَ اللَّهِ عَلَيْهِ وَاتَّقُوا اللَّهَ إِنَّ اللَّهَ
سَرِيعُ الْحِسَابِ ④

ఇచ్చిన వేట జంతువులు[22] మీ కోసం ఏదైనా వేటాడితే (ఆ వేట మాంసాన్ని మీరు తినండి). కాని, మీరు వాటిని అల్లాహ్ మీకు బోధించిన పద్ధతిలో తర్ఫీదు చేసి ఉండాలి సుమా! దానిపై అల్లాహ్ నామాన్ని స్మరించండి.[23] అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. నిస్సందేహంగా అల్లాహ్ తొందరగా లెక్క తీసుకునేవాడు."

الْيَوْمَ أُحِلَّ لَكُمُ الطَّيِّبٰتُ وَطَعَامُ الَّذِينَ أُوتُوا الْكِتٰبَ حِلٌّ
لَّكُمْ وَطَعَامُكُمْ حِلٌّ لَّهُمْ وَالْمُحْصَنٰتُ مِنَ الْمُؤْمِنٰتِ وَالْمُحْصَنٰتُ

**5** ఈ రోజు పరిశుద్ధమైన వస్తువులన్నీ మీ కోసం హలాల్ చేయబడ్డాయి. గ్రంథ వహులు జిబహ్ చేసినది మీ కొరకు ధర్మ సమ్మతం.[24] మీరు జిబహ్ చేసినది వారి

---

పవిత్రమైనవిగానే భావించబడతాయి. హరామ్ (అధర్మం)గా నిర్ధారించబడిన వస్తువులు పైకి ఎంత పరిశుభ్రంగా కానవచ్చినా ధార్మికంగా అవి అశుద్ధమైనవే, నీచమైనవే.

22. అరబీలో **'జవారిహ్'** అని ఉంది. ఇది జారిహ్ అనే పదానికి బహువచనం. ఇక్కడ ఈ పదం సంపాదించిపెట్టేవి (కాసిబ్) అనే అర్థంలో ఉంది. అంటే వేట జంతువులు. ఉదాహరణకు : వేటకుక్క, వేట పక్షి, చిరుతపులి మొదలగునవి. అయితే ఈ వేట జంతువులను వేట కోసం వదలక ముందు, వేట గురించి తర్ఫీదు ఇవ్వాలి. అంటే జంతువును వేటాడటానికి వదలగానే అవి వేటకోసం పరుగెత్తాలి. ఆగమన్నప్పుడు ఆగాలి, వెనక్కి తిరిగి రమ్మన్నప్పుడు వెనక్కి తిరిగి రావాలి.

23. ఈ విధంగా తర్ఫీదు ఇవ్వబడిన వేట జంతువుల ద్వారా వేటాడబడిన జంతువులు రెండు షరతులపై హలాల్ (ధర్మసమ్మతం) అవుతాయి – 1. వేటకోసం వదిలేటప్పుడు 'బిస్మిల్లాహ్' పఠించబడి ఉండాలి. 2. వేటాడిన జంతువును అది తన యజమాని కోసం ఉంచాలి. అంటే దాన్ని అది తినకుండా ఉండాలి. ఒకవేళ ఆ విధంగా వేటాడబడిన జంతువు చచ్చిపోయినా దాన్ని తినవచ్చు. ఎందుకంటే తర్ఫీదు పొందిన వేట జంతువును వదిలేటప్పుడు యజమాని 'బిస్మిల్లాహ్' పఠించాడు గనక! అయితే తర్ఫీదు పొందిన వేట జంతువుతోపాటు మరో జంతువు కూడా ఆ వేటలో పాల్గొంటే, అట్టి పరిస్థితిలో వేటాడబడిన జంతువును తినకూడదు (సహీహ్ బుఖారీ : కితాబుజ్జబాయిహ్ వస్సైద్; ముస్లిం – కితాబుస్సైద్).

24. అయితే జంతువు రక్తం ప్రవహించే తీరులో వారు జిబహ్ చేసినప్పుడే అది హలాల్

مِنَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ مِن قَبْلِكُمْ إِذَا آتَيْتُمُوهُنَّ أُجُورَهُنَّ

కొరకు ధర్మసమ్మతం. సౌశీల్యవతులగు ముస్లిం స్త్రీలు, మీకు పూర్వం గ్రంథం వొసగబడిన వారి సౌశీల్యవతులగు స్త్రీలు కూడా మీ కొరకు హలాల్ అవుతారు.[25] అయితే మీరు వారికి చెల్లించవలసిన మహర్ సొమ్మును చెల్లించి, వారిని వివాహబంధంలోకి తెచ్చుకోవాలి. అంతే

అవుతుంది. ప్రస్తుతం యూరపు దేశాలలో గ్రంథవహులు (యూదులు, క్రైస్తవులు) జంతువుల 'జిబహ్' కొరకు ఉపయోగించే యంత్రపరికరాల ద్వారా రక్తం ప్రవహించదని అంటున్నారు. అలాంటి యంత్రాల ద్వారా కోసిన జంతువులు ముస్లింల కోసం ధర్మసమ్మతం కావు అని గమనించాలి.

25. గ్రంథవహుల (యూదుల, క్రైస్తవుల) స్త్రీలను వివాహమాడటానికి పెట్టబడిన ఒక ముఖ్యమైన షరతు వారు సౌశీల్యవతులై ఉండాలి. కాని నేటి పాశ్చాత్య సంస్కృతికి ప్రభావితులైన గ్రంథవహుల స్త్రీలు ఏ మేరకు శీలవతులై ఉంటారో ఊహించవచ్చు. రెండో విషయం: ఎవరైనా విశ్వసించిన తరువాత, అవిశ్వాస మార్గాన్ని కూడా అవలంబిస్తే వారి కర్మలన్నీ బూడిదలో పోసిన పన్నీరులా వృధా అయిపోతాయి. ఈ వాక్యం ద్వారా ముస్లింలకు చెయ్యబడే ఒక హెచ్చరిక ఏమిటంటే, ఏ స్త్రీని వివాహమాడటం వల్ల మీ విశ్వాసం (ఈమాన్) ప్రమాదంలో పడే అవకాశముందో అలాంటి మగువ వలలో పడకుండా ఉండటంలోనే మీకు మేలుంది. ఈ మధ్య కాలంలో గ్రంథవహుల స్త్రీలను వివాహం చేసుకున్న అనేకమంది ముస్లింల విశ్వాసం ఎలా డోలాయమాన స్థితిలో ఉందో విడమరచి చెప్పనవసరం లేదు. లోకజ్ఞానం ఉన్న వారందరికీ ఈ సంగతి తెలుసు. 'ఈమాన్' (విశ్వాసం)ను కాపాడుకోవటం ప్రతి ముస్లిం విధ్యుక్త ధర్మం. ధర్మసమ్మతమయిన ఒక పనికోసం విధ్యుక్త ధర్మాన్ని (ఫర్జ్‌ను) ప్రమాదంలో పడవెయ్యవలసినంతటి రిస్క్ తీసుకోరాదు. పైన ప్రస్తావించ బడిన రెండు షరతులు ఖచ్చితంగా నెరవేరగలవన్న గ్యారంటీ ఉన్నప్పుడే (1. ఆ స్త్రీ సౌశీల్యవతి అయి ఉండాలి. 2. ఆమెను మనువాడటం మూలంగా మన 'ఈమాన్'కు ఎలాంటి విఘాతం కలగబోదన్న దృఢ నమ్మకం, భరోసా ఉన్నప్పుడే) ఈ సాహసానికి పూనుకోవాలి. అదీగాక, గమనించవలసిన మరో విషయమేమిటంటే ఈ గ్రంథవహుల స్త్రీలకు తమ ధర్మం గురించిన పరిజ్ఞానం బొత్తిగా లేదాయె! పైగా వారు ధర్మం మీద తిరుగుబాటు చేస్తున్నారు. ఇక దైవభీతి అంటారా, అది అసలే లేదు. మరలాంటప్పుడు వారు నిజంగానే గ్రంథవహులనబడతారా?! ఏమో దేవుడే ఎరుగు!

مُحْصِنِيْنَ غَيْرَ مُسٰفِحِيْنَ وَلَا مُتَّخِذِيْٓ اَخْدَانٍ ؕ وَمَنْ يَّكْفُرْ
بِالْاِيْمَانِ فَقَدْ حَبِطَ عَمَلُهٗ ؗ وَهُوَ فِي الْاٰخِرَةِ مِنَ الْخٰسِرِيْنَ ۝ ٥

గాని, బహిరంగంగా వ్యభిచారం చేయటం కోసం, చాటుమాటు ప్రేమకలాపాలు జరపటం కోసం వారు మీకు హలాల్ కారు. విశ్వాసాన్ని తిరస్కరించినవారి కర్మలు వృథా అయిపోతాయి. పర లోకంలో వారు నష్టపోయిన వారిలో చేర్తారు.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِذَا قُمْتُمْ اِلَى الصَّلٰوةِ فَاغْسِلُوْا
وُجُوْهَكُمْ وَاَيْدِيَكُمْ اِلَى الْمَرَافِقِ وَامْسَحُوْا بِرُءُوْسِكُمْ وَاَرْجُلَكُمْ
اِلَى الْكَعْبَيْنِ ؕ وَاِنْ كُنْتُمْ جُنُبًا فَاطَّهَّرُوْا ؕ وَاِنْ كُنْتُمْ

**6** ఓ విశ్వసించిన వారలారా! మీరు నమాజు కొరకు లేచినప్పుడు మీ మొహాలను, మోచేతుల సమేతంగా మీ చేతులను కడుక్కోండి.[26] మీ తలలను మసహ్ చేయండి,[27] చీలమండల వరకు మీ కాళ్ళను కడుక్కోండి.[28] ఒకవేళ మీరు

26. కనీసం ఒకసారిగాని, రెండేసి మూడేసిసార్లు గాని అరచేతులు కడిగి, పుక్కిలించి, ముక్కులోకి నీరు పోనిచ్చి శుభ్రంచేసిన మీదట మొహం కడగాలి. మొహం కడిగిన తరువాతే రెండు చేతుల్నీ మోచేతుల సమేతంగా కడగాలి. ఈ క్రియలన్నీ 'వుజూ'లో అంతర్భాగాలు. హదీసుల ద్వారా సయితం ఈ సంగతి రుజువవుతోంది.

27. మసహ్ చేసేటప్పుడు రెండు (తడి) అరచేతులతో పూర్తి తలను తుడుచుకోవాలి. తల ముందు భాగం నుంచి మొదలెట్టి తల వెనుక భాగం వరకూ తుడవాలి. ఆ తరువాత రెండు అరచేతులనూ తల ముందు భాగం వైపుకు తీసుకురావాలి. తరువాత చెవుల మసహ్ కూడా చేయాలి. ఒకవేళ తలకు తలపాగా చుట్టుకుని ఉంటే మేజోళ్లపై మసహ్ చేసినట్లు దానిపైనే మసహ్ చేయవచ్చని హదీసుల ద్వారా తెలుస్తోంది (సహీహ్ ముస్లిం – కితాబుత్తహారత్). ఈ విధంగా ఒక్కసారి మసహ్ చేస్తే సరిపోతుంది.

28. వుజూ సందర్భంగా చీలమండల సమేతంగా రెండు కాళ్ళూ కడగాలి. అయితే వుజూ చేసి ఉన్న స్థితిలో మేజోళ్ళు ధరిస్తే, హదీసు ప్రకారం మలిసారి వుజూ చేసేటప్పుడు ఆ మేజోళ్లపై మసహ్ చేసినా సరిపోతుంది.

**సూచన:** 1. మనిషి మొదటి నుంచే వుజూతో ఉన్నట్లయితే నమాజుకు ఉపక్రమించి నపుడు మళ్లీ వుజూ చేయనక్కరలేదు. అయితే ప్రతి నమాజు కోసం సరికొత్తగా వుజూ చేయటం మొత్తమ్మీద మంచిదే. 2. వుజూకు ముందు సంకల్పం చేసుకోవటం విధి. 3. వుజూకు ముందు 'బిస్మిల్లాహ్' పఠించటం కూడా అవసరమే. 4. మొహంపై

مَرْضَىٰ أَوْ عَلَىٰ سَفَرٍ أَوْ جَاءَ أَحَدٌ مِّنكُم مِّنَ الْغَائِطِ
أَوْ لَامَسْتُمُ النِّسَاءَ فَلَمْ تَجِدُوا مَاءً فَتَيَمَّمُوا صَعِيدًا
طَيِّبًا فَامْسَحُوا بِوُجُوهِكُمْ وَأَيْدِيكُم مِّنْهُ مَا يُرِيدُ اللَّهُ

లైంగిక అశుద్ధావస్థకు లోనవుతే స్నానం చేసి పరిశుద్ధులు అవ్వండి.[29] ఒకవేళ మీరు వ్యాధిగ్రస్తులైతే లేక ప్రయాణావస్థలో ఉంటే లేక మీలో ఎవరయినా కాలకృత్యాలు తీర్చుకుని వస్తే లేక మీరు స్త్రీలతో సమాగమం జరిపి ఉంటే – అట్టి పరిస్థితిలో – నీరు లభ్యం కాకపోతే పరిశుభ్రమైన మట్టితో 'తయమ్ముమ్' చేసుకోండి. దాన్ని మీ మొహాలపై, చేతులపై తుడుచుకోండి.[30]

గుబురుగా గడ్డం ఉన్నప్పుడు వ్రేళ్లతో 'ఖిలాల్' చేయాలి. 5. నిర్ణీత శరీరావయవాలను క్రమబద్ధమైన రీతిలోనే కడగాలి. 6. ఒక అవయవం కడిగిన తరువాత – మరో అవయవం వెంటనే కడగాలి– అంతరం ఉండకూడదు. 7. వుజూలోని నిర్ణీత శరీరావయవాలు పూర్తిగా కడగాలి. అవి మధ్యలో ఎక్కడా పొడిగా ఉండకుండా జాగ్రత్త వహించాలి. లేకపోతే వుజూ పూర్తికాదు. 8. ఏ శరీరావయవం కూడా మూడుసార్లకన్నా ఎక్కువగా కడగకూడదు. ఒకవేళ ఎక్కువ సార్లు కడిగితే అది సంప్రదాయ (సున్నత్‌కు) విరుద్ధం అవుతుంది (తఫ్సీర్ ఇబ్నె కసీర్, ఫత్‌హుల్ ఖదీర్).

29. ఇది 'జనాబత్' అనే అశుద్ధావస్థ. వీర్య స్ఖలనం వల్లగానీ, భార్యతో సంభోగించటం వల్లగానీ మనిషి ఈ అపరిశుద్ధ (జనాబత్) స్థితికి లోనవుతాడు. హైజ్ (బహిష్టు స్థితి), నిఫాస్ (పురిటి రక్తస్రావం) కూడా ఈ అపరిశుద్ధ పరిధిలోకి వస్తాయి. రక్తస్రావం పూర్తిగా ఆగిపోయిన మీదట పరిశుద్ధత పొందటానికి తలంటి స్నానం చేయటం అవసరం. ఒకవేళ నీరు లభించకపోతే పరిశుద్ధతా సంకల్పంతో 'తయమ్ముమ్' చేసుకోవాలి. దీనికి సంబంధించిన వివరాలు హదీసులో ఉన్నాయి (ఫత్‌హుల్ ఖదీర్, ఐసరుత్తఫాసీర్).

30. ఈ ఆయతులో అశుద్ధావస్థను తొలగించే నిమిత్తం సూచించబడిన పద్ధతి నిసా సూరాలోని 43వ వచనంలో కూడా ఇంతకుముందు వివరించబడింది. సహీహ్ బుఖారీలో ఈ ఆయతు పూర్వరంగం వివరించబడింది. దీని ప్రకారం ఒకానొక ప్రయాణంలో 'బైదా' అనే స్థలంలో హజ్రత్ ఆయిషా (ర.అన్హా) కంఠహారం పోగొట్టుకున్నారు. ఈ కారణంగా పయనబృందం అంతా అక్కడే ఆగిపోవలసి వచ్చింది. ఫజ్ర్ నమాజ్ చేద్దామంటే అక్కడ నీరు లేదు. పరిసరాల్లో వెతికితే ఎక్కడా నీరు లభ్యం కాలేదు. ఆ సందర్భంగా ఈ ఆయతు అవతరించింది. ఇందులో 'తయమ్ముమ్' సౌలభ్యం ముస్లింలకు కల్పించబడింది. ఈ ఆయతును విన్నప్పుడు హజ్రత్ ఉసైద్

لِيَجْعَلَ عَلَيْكُمْ مِّنْ حَرَجٍ وَّلٰكِنْ يُّرِيْدُ لِيُطَهِّرَكُمْ وَ
لِيُتِمَّ نِعْمَتَهٗ عَلَيْكُمْ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝٦

అల్లాహ్ మిమ్మల్ని ఎలాంటి ఇబ్బందికీ గురి చేయదలచుకోడు.[31] మీరు కృతజ్ఞులయ్యేందుకు[32] మిమ్మల్ని పరిశుద్ధులుగా చేసి, మీపై తన అనుగ్రహాన్ని సంపూర్ణం గావించాలన్నదే ఆయన అభిలాష!

وَاذْكُرُوْا نِعْمَةَ اللّٰهِ عَلَيْكُمْ وَمِيْثَاقَهُ الَّذِىْ
وَاثَقَكُمْ بِهٖٓ اِذْ قُلْتُمْ سَمِعْنَا وَاَطَعْنَا
وَاتَّقُوا اللّٰهَ اِنَّ اللّٰهَ عَلِيْمٌ بِذَاتِ الصُّدُوْرِ ۝٧

**7** మీపై ఉన్న అల్లాహ్ అనుగ్రహాన్ని, ఆయన మీనుండి తీసుకున్న ప్రమాణాన్ని జ్ఞాపకం ఉంచుకోండి. అప్పుడు మీరు, "మేము విన్నాము, శిరసావహించాము" అని చెప్పి ఉన్నారు. అల్లాహ్‌కు భయ పడుతూ ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ మనసుల్లోని విషయాలు సయితం ఎరిగినవాడు.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا قَوّٰمِيْنَ لِلّٰهِ شُهَدَآءَ
بِالْقِسْطِ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ عَلٰٓى

**8** ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ కొరకు సత్యంపై నిలకడగా ఉండండి. న్యాయానికి సాక్షులుగా ఉండండి.[33]

బిన్ హుజైర్ (రజి), 'ఓ అబూ బక్ర్ కుటుంబీకులారా! మీ మూలంగా అల్లాహ్ జనులకు ఎన్నో శుభాలను ప్రసాదించాడు. ఇది మీ ద్వారా లభించిన మొదటి శుభం కాదు' అని అభిప్రాయపడ్డారు (అంటే మీ కుటుంబం ఉమ్మత్ కొరకు శుభప్రదమైనది అని భావం). (సహీహ్ బుఖారీ, అల్ మాయిద సూరా).

31. అందుకే మీకు 'తయమ్ముమ్' సౌకర్యం కల్పించబడింది.

32. అందుకే వుజూచేసిన ప్రతిసారీ దుఆ చేయమని హదీసులు మనల్ని ఉపదేశిస్తున్నాయి. దుఆల పుస్తకాల నుండి ఈ దుఆను కంఠస్తం చేసుకోవాలి.

33. న్యాయానికి సంబంధించి ఇంతకుముందు నిసా సూరాలోని 135వ ఆయతులో కూడా తాకీదు చేయబడింది. అలాగే దాని తర్వాతి వాక్యం గురించి ఈ సూరా ఆరంభంలోనూ నొక్కి వక్కాణించబడింది. దైవప్రవక్త (సఅసం) వారి దృష్టిలో న్యాయానికి ఎంత ప్రాధాన్యత ఉండేదోనన్నదానికి హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి)గారు తెలిపిన ఈ సంఘటన ఓ మచ్చుతునక. ఆయన ఇలా వివరించారు: "మా నాన్నగారు నాకు ఒక కానుకను యిచ్చారు. అది చూసి మా అమ్మగారు, ఈ

أَلَّا تَعْدِلُوا ۚ اعْدِلُوا هُوَ أَقْرَبُ لِلتَّقْوَىٰ ۖ
وَاتَّقُوا اللَّهَ ۚ إِنَّ اللَّهَ خَبِيرٌ بِمَا تَعْمَلُونَ ﴿٨﴾

ఏదైనా ఒక వర్గంతో ఉన్న విరోధం మిమ్మల్ని న్యాయవిరుద్ధతకు పాల్పడ నీయకూడదు. న్యాయం చెయ్యండి. ఇది దైవభీతికి అత్యంత చేరువైనది. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. మీరు చేసే పనులన్నీ అల్లాహ్‌కు తెలుస్తూనే ఉంటాయి.

وَعَدَ اللَّهُ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ ۙ لَهُم
مَّغْفِرَةٌ وَأَجْرٌ عَظِيمٌ ﴿٩﴾

**9** విశ్వసించి, మంచిపనులు చేసిన వారికి గొప్ప మన్నింపుతో పాటు, గొప్ప ప్రతిఫలం కూడా ఉందని అల్లాహ్ వాగ్దానం చేశాడు.

وَالَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا أُولَٰئِكَ أَصْحَابُ
الْجَحِيمِ ﴿١٠﴾

**10** మరెవరు అవిశ్వాసానికి ఒడిగట్టి, మా ఆదేశాలను ధిక్కరించారో వారే నరక వాసులు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اذْكُرُوا نِعْمَتَ اللَّهِ عَلَيْكُمْ إِذْ
هَمَّ قَوْمٌ أَن يَبْسُطُوا إِلَيْكُمْ أَيْدِيَهُمْ فَكَفَّ
أَيْدِيَهُمْ عَنكُمْ ۖ وَاتَّقُوا اللَّهَ ۚ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ
الْمُؤْمِنُونَ ﴿١١﴾

**11** విశ్వాసులారా! అల్లాహ్ మీకు చేసిన ఉపకారాన్ని కాస్త జ్ఞప్తికి తెచ్చుకోండి – అప్పుడు ఒక జాతివారు మీపై చేయి చేసుకోవాలని అనుకున్నారు. అయితే అల్లాహ్ వారి చేతులు మీపై లేవకుండా ఆపాడు.[34] అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. విశ్వాసులు నమ్ముకోవలసింది కూడా అల్లాహ్‌నే.

కానుకకు దైవప్రవక్త (స) సాక్షిగా ఉండనంతవరకూ తాను దాన్ని ఒప్పుకోనని అంది. అప్పుడు మా నాన్న దైవప్రవక్త(స) వద్దకువెళ్ళి విషయాన్ని వివరించారు. 'నువ్వు నీ పిల్లలందరికీ ఈ కానుకను యిచ్చావా?' అని దైవప్రవక్త (స) దర్యాప్తు చేశారు. 'లేద'ని మా నాన్నగారు బదులిచ్చారు. 'మరయితే అల్లాహ్‌కు భయపడు. సంతానం మధ్య న్యాయాన్ని పాటించు. నేను అన్యాయానికి సాక్షిగా ఉండను' అని చెప్పారు (సహీహ్ బుఖారీ, ముస్లిం–కితాబుల్ హిబ).

34. ఈ ఆయతు నేపథ్యంపై ఖుర్ఆన్ వ్యాఖ్యాతలు పలు సంఘటనలను పేర్కొన్నారు. ఉదాహరణకు : ఒక పల్లెటూరి బైతు జరిపిన దాడి. దైవప్రవక్త (స) ఒకానొక

**12** అల్లాహ్ ఇస్రాయీల్ సంతతి నుండి గట్టి వాగ్దానాన్ని తీసుకున్నాడు.[35] వారిలో నుంచే పన్నెండు మంది నాయకులను మేము నియమించాము.[36] ఇంకా అల్లాహ్ వారితో ఇలా అన్నాడు : “నిశ్చయంగా నేను మీకు తోడుగా ఉన్నాను. మీరు గనక నమాజును నెలకొల్పుతూ ఉంటే, జకాత్ ఇస్తూ ఉంటే,

وَلَقَدْ أَخَذَ اللَّهُ مِيثَاقَ بَنِي إِسْرَاءِيلَ وَبَعَثْنَا مِنْهُمُ اثْنَيْ عَشَرَ نَقِيبًا ۖ وَقَالَ اللَّهُ إِنِّي مَعَكُمْ ۖ لَئِنْ أَقَمْتُمُ

ప్రయాణం నుండి తిరిగివస్తూ దారిలో ఒక వృక్షం క్రింద విశ్రమించారు. ఖడ్గం వృక్షానికి వ్రేలాడుతూ ఉంది. ఆ వ్యక్తి ఖడ్గం తీసుకుని ఆయన (స)పై విరుచుకుపడ్డాడు. ‘ఓ ముహమ్మద్ (స)! ఇప్పుడు నా బారినుండి నిన్ను రక్షించగల వారెవరో చెప్పుకో!’ అన్నాడు. “అల్లాహ్” అని ఆయన (స) ప్రశాంతంగా బదులిచ్చారు. ఆ సమాధానం విన్నంతనే అతని చేతిలోని ఖడ్గం జారి క్రిందపడింది. మరి కొంతమంది కథనం ప్రకారం కాబ్ బిన్ అష్రఫ్ బృందం మహాప్రవక్త (స)కు, ఆయన సహచరులకు కీడు తలపెట్టింది. మోసంతో హాని కలిగించాలని కుట్రపన్నింది. కాని అల్లాహ్ ఈ దుష్ట పన్నాగం నుంచి తన ప్రవక్తను కాపాడాడు.

వేరొక కథనం ప్రకారం ఒక ముస్లిం చేతిలో పొరపాటున ఇద్దరు ఆమిర్ తెగకు చెందిన మనుషులు హతమార్చబడ్డారు. యూద తెగ అయిన బనూ నజీర్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం రక్త పరిహారం (దియత్) చెల్లించే విషయంలో వారినుంచి తీసుకోవలసిన సహాయ సహకారాల గురించి మాట్లాడటానికి మహాప్రవక్త (స) తన సహచరులతో కలసి అక్కడికి వెళ్ళారు. యూదులతో సంప్రతింపులు జరిపే ఉద్దేశ్యంతో ఆయన (స) ఒక గోడకు ఆనుకుని కూర్చున్నారు. ఆ గోడ పైనుంచి తిరుగలి రాయిని ఆయన (స)పై పడేయాలని యూదులు కుట్రపన్నారు. అయితే అల్లాహ్ ‘వహీ’ ద్వారా ఈ సంగతిని తన ప్రవక్తకు తెలియజేశాడు. ఈ సంఘటనలన్నింటి తర్వాత అల్లాహ్ ఈ ఆయతును అవతరింపజేసి ఉండవచ్చు. ఎందుకంటే ఒక్కో ఆయతు అవతరణ వెనుక ఒకటికన్నా ఎక్కువ కారణాలు, పరిస్థితులు ఉండవచ్చు (తఫ్సీర్ ఇబ్నె కసీర్, ఐసరుత్తఫాసీర్, ఫత్‌హుల్ ఖదీర్).

35. అల్లాహ్, ఇంతకు ముందు ఆయతుల్లో ముహమ్మద్ ప్రవక్త (స) ద్వారా తాను విశ్వాసుల నుంచి తీసుకున్న ఒప్పందాన్ని, ప్రమాణాన్ని నెరవేర్చమని వారికి గట్టిగా తాకీదు చేశాడు. సత్యాన్ని స్థాపించమనీ, న్యాయానికి కట్టుబడి సాక్ష్యం చెప్పమని ఆదేశించాడు. తర్వాత తాను వారిపై కురిపించిన భౌతిక, ఆధ్యాత్మిక వరాలను గుర్తు చేశాడు. ముఖ్యంగా తాను వారిని సత్యధర్మంపై, రుజుమార్గంపై నడిచే సద్బుద్ధిని

الصَّلٰوةَ وَاٰتَيْتُمُ الزَّكٰوةَ وَاٰمَنْتُمْ بِرُسُلِيْ وَعَزَّرْتُمُوْهُمْ وَاَقْرَضْتُمُ اللّٰهَ قَرْضًا حَسَنًا لَّاُكَفِّرَنَّ عَنْكُمْ سَيِّاٰتِكُمْ وَلَاُدْخِلَنَّكُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۚ فَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ مِنْكُمْ فَقَدْ ضَلَّ سَوَآءَ السَّبِيْلِ ﴿١٢﴾

నా ప్రవక్తలను విశ్వసిస్తూ, వారిని గౌరవించి వారికి సహాయపడితే, అల్లాహ్‌కు ఉత్తమ రుణాన్ని ఇస్తూ ఉంటే నేను మీ చెడుగులను మీ నుంచి దూరం చేస్తాను. క్రింద సెలయేళ్లు ప్రవహించే స్వర్గ వనాలలోకి మిమ్మల్ని తీసుకు పోతాను. ఈ ప్రమాణం తరువాత కూడా మీలో ఎవడైనా తిరస్కార వైఖరికి పాల్పడితే అతడు రుజుమార్గం (సవావుస్సబీల్) నుంచి తప్పిపోయాడు."

فَبِمَا نَقْضِهِمْ مِّيْثَاقَهُمْ لَعَنّٰهُمْ وَجَعَلْنَا قُلُوْبَهُمْ قٰسِيَةً ۚ يُحَرِّفُوْنَ الْكَلِمَ عَنْ مَّوَاضِعِهٖ ۙ وَنَسُوْا

**13** ఆ తరువాత వారు తమ వాగ్దానాన్ని భంగపరచిన కారణంగా మేము వారిని శపించాము. వారి హృదయాలను కఠినం చేశాము. (తత్కారణంగా) వారు పదాలను వాటి (అసలు) స్థానం నుంచి తారుమారు చేస్తున్నారు.[37] అంతేకాదు,

ప్రసాదించిన సంగతి – వీటన్నింటినీ ప్రస్తావించిన తర్వాత అల్లాహ్ ఇస్రాయిల్ వంశంవారి నుంచి తీసుకున్న వాగ్దానాన్ని, ప్రమాణాన్ని గురించి పేర్కొంటున్నాడు. ఆ ప్రమాణాన్ని వారు నెరవేర్చలేకపోయారు. అల్లాహ్ ఈ ఉదాహరణ ద్వారా ముస్లింలను పరోక్షంగా హెచ్చరిస్తున్నాడు. బనీ ఇస్రాయిల్‌లోని అధిక సంఖ్యాకుల మాదిరిగా ఒప్పందాన్ని ఉల్లంఘించి, విర్రవీగకండి అని ముందుగానే అప్రమత్తం చేస్తున్నాడు.

36. దైవప్రవక్త హజ్రత్ మూసా (అలైహిస్సలాం) 'జబాబిరహ్' (ఆజానుబాహుల)తో యుద్ధానికి సన్నద్ధమైనపుడు తన జాతి ప్రజలకు చెందిన 12 తెగలపై 12 మంది కావలివాళ్ళను (నఖీబ్‌లను) నియమించారు. ఆయా తెగలను యుద్ధం కోసం సమాయత్తపరచటం, వాటికి మార్గదర్శకత్వం వహించటం, వారి వ్యవహారాలను చక్కదిద్దటం ఈ నఖీబ్‌ల (నాయకుల) బాధ్యతగా నిర్ణయించారు.

37. ఇన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన మీదట కూడా ఇస్రాయిల్ సంతతి వారు ఆడిన మాట తప్పారు. అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని భంగపరిచారు. ఫలితంగా వారు దేవుని శాపానికి గురయ్యారు. ఈ శాపం మూలంగానే వారి హృదయాలు పాషాణ హృదయాలై పోయాయి. అందువల్లనే సత్యామృతాన్ని అవి ఆస్వాదించలేకపోయాయి.

حَظًّا مِّمَّا ذُكِّرُوا بِهٖ ۚ وَلَا تَزَالُ تَطَّلِعُ عَلٰی خَآئِنَةٍ
مِّنْهُمْ اِلَّا قَلِيْلًا مِّنْهُمْ فَاعْفُ عَنْهُمْ
وَاصْفَحْ ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُحْسِنِيْنَ ﴿۱۳﴾

తమకు బోధించబడిన ఉపదేశంలో చాలా భాగం వారు మరచిపోయారు.[38] (ఓ ప్రవక్తా!) వారు పాల్పడే ఏదో ఒక ద్రోహానికి సంబంధించిన సమాచారం నీకు అందుతూనే ఉంటుంది.[39] అయితే వారిలో కొద్దిమంది మాత్రం అలాంటి వారు కారు.[40] అయినా సరే నువ్వు వారిని మన్నిస్తూ, ఉపేక్షిస్తూ ఉండు.[41] నిస్సందేహంగా అల్లాహ్ ఉత్తమంగా వ్యవహరించేవారిని అమితంగా ప్రేమిస్తాడు.

దైవప్రవక్తల దయ, జాలి, కరుణ లాంటి ప్రవచనాలకు ఆ కరకు గుండెలు కరగలేదు. పైగా వారు దైవ వచనాలలో ప్రక్షిప్తాలకు, మార్పులు చేర్పులకు పాల్పడటం మొదలెట్టారు. వాస్తవిక విషయాలకు వక్రభాష్యం చెప్పసాగారు. అసలు విషయం ఏమిటంటే వారి మనసుల్లో వక్రత వచ్చేసింది. వారి నిర్భయం, నిర్లక్ష్యవైఖరి నానాటికీ పెరిగిపోయింది. ఫలితంగా వారు అల్లాహ్ వాక్యాలలో సయితం ఇష్టం వచ్చినట్లు మార్పులూ చేర్పులూ మొదలెట్టారు.

యూదుల ఈ వైఖరి ముస్లింలకు కనువిప్పు కావాల్సింది. కాని దురదృష్టవశాత్తూ ముస్లింలు సయితం కఠిన మనస్కులుగా తయారవుతున్నారు. దైవ వచనాలకు వక్రభాష్యం చెప్పే దుర్గుణం వారిలోనూ చోటు చేసుకుంటోంది. అజ్ఞానుల సంగతటుంచండి, జ్ఞానులు, బుద్ధిజీవులు సయితం దైవానికి ఏ మాత్రం భయపడకుండా దైవవచనాలతో చెలగాటమాడుతున్నారు. ఖుర్ఆన్ సాక్షిగా వారి ముందు దైవోపదేశం చేసినా వారి కరకు గుండెలు కరగటం లేదు. తాము పాల్పడిన అత్యాచారాలపై వారు పశ్చాత్తాపభావంతో సిగ్గు పడటం లేదు. తాము సృష్టించే బిద్అత్ల కోసం, ధర్మానికి తాము చెప్పదలచే సరికొత్త వ్యాఖ్యానాల కోసం వారు దివ్య వచనాలకు తప్పుడు అర్థాలు తీయడానికి కూడా వెనుకాడటం లేదు (దైవం మన్నించుగాక!).

38. ఇది మూడవ దుష్పరిణామం. దైవాదేశాలను అమలుపరచే విషయంలో వారు కనబరచిన అలసత్వం, నిర్లక్ష్యం మూలంగా వారు ధార్మికంగా అధోగతి పాలయ్యారు. వారి మదిలో సకారాత్మక ఆలోచనలు కొరవడ్డాయి. వారి భావాలలో స్థిరత్వం, నిలకడ లోపించాయి. మొత్తమ్మీద వారు సన్మార్గానికే దూరమైపోయారు.

39. అంటే మోసం, దగా, అప్పగింతల్లో ద్రోహం, కుట్రలు కుతంత్రాలు – వారి నడవడికలో అంతర్భాగాలై పోయాయి. వాటికి సంబంధించిన సంఘటనలు అనుదినం మీ ముందుకు వస్తుంటాయి.

14 తమను తాము 'నసారా'[42] (క్రైస్తవులు)గా చెప్పుకునే వారినుండి కూడా మేము వాగ్దానం తీసుకున్నాము. అయితే వారు కూడా తమకు చేయబడిన ఉపదేశంలోని ఎక్కువ భాగాన్ని విస్మరించారు. ఈ కారణంగా మేము వారి మధ్య విరోధాన్ని, విద్వేషాలను తగిలించాము. అవి ప్రళయ దినం వరకూ ఉంటాయి.[43] వారు చేస్తూ ఉండిన పనులన్నింటినీ అల్లాహ్ త్వరలోనే వారికి తెలియజేస్తాడు.

وَمِنَ الَّذِينَ قَالُوٓا۟ إِنَّا نَصَٰرَىٰٓ أَخَذْنَا مِيثَٰقَهُمْ فَنَسُوا۟ حَظًّا مِّمَّا ذُكِّرُوا۟ بِهِۦ فَأَغْرَيْنَا بَيْنَهُمُ ٱلْعَدَاوَةَ وَٱلْبَغْضَآءَ إِلَىٰ يَوْمِ ٱلْقِيَٰمَةِ ۚ وَسَوْفَ يُنَبِّئُهُمُ ٱللَّهُ بِمَا كَانُوا۟ يَصْنَعُونَ ﴿١٤﴾

40. ఆ కొద్దిమంది గ్రంథవహులలోని వారే. వారు అల్లాహ్‌ను విశ్వసించి ముస్లింలయ్యారు. వారి సంఖ్య పదికి లోపే ఉంది.

41. పోరాడేందుకు అనుమతి లేని కాలంలో ఈ మన్నింపుల వైఖరి గురించి తాకీదు చేయబడింది. ఆ తరువాత కొంతకాలానికి దీని స్థానంలో "అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించని వారితో యుద్ధం చేయండి" అన్న తౌబా సూరా, 29వ వాక్యం అవతరించింది. అయితే కొంతమంది వ్యాఖ్యాతల ప్రకారం "మన్నింపుల వైఖరిని అవలంబించండి" అన్న ఆజ్ఞ రద్దు కాలేదు. పరిస్థితుల స్వరూపాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ దైవోపదేశాన్ని సయితం అవలంబించవచ్చు. యుద్ధం ద్వారా లభించే ప్రయోజనాలే ఒక్కోసారి ఈ మన్నింపుల ద్వారా కూడా ప్రాప్తిస్తాయి.

42. అరబీలో **'నసారా'** అని ఉంది. అంటే క్రైస్తవులని దాని అర్థం. అసలు నసారా అనే పదం 'నుస్రత్' నుంచి వచ్చింది. నుస్రత్ అంటే సహాయం అని అర్థం. "దైవధర్మం విషయంలో మీలో నాకు సహాయపడే వారెవరు?" అన్న హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) ప్రశ్నకు సమాధానంగా చిత్తశుద్ధిగల కొంతమంది అనుచరులు, "నహ్‌ను అన్సారుల్లాహ్" (మేము దైవానికి సహాయకులం) అంటూ ముందుకు వచ్చారు. ఈ నస్రానీలు (క్రైస్తవులు) కూడా యూదుల మాదిరిగా గ్రంథవహులే. వీళ్లనుంచి కూడా అల్లాహ్ ప్రమాణం తీసుకున్నాడు. కాని తరువాత వారు కూడా ఈ ఒప్పందాన్ని ఖాతరు చెయ్యలేదు. తత్ఫలితంగా వీళ్ళ హృదయాలు కూడా ప్రభావరహితం అయిపోయాయి. వీళ్ల నడవడిక భావితరాలకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకం కాకుండా పోయింది.

43. దేవునికి ఇచ్చిన మాట పట్ల వీరు చూపిన విముఖత మూలంగానూ, ఆచరణ

**15** ఓ గ్రంథవహులారా! మీ వద్దకు మా ప్రవక్త (సఅసం) వచ్చేశాడు. మీరు కప్పిపుచ్చుతూ ఉండిన[44] గ్రంథంలోని ఎన్నో విషయాలను అతను మీ ముందు విపులీకరిస్తున్నాడు. మరెన్నో విషయాలను ఉపేక్షిస్తున్నాడు. అల్లాహ్ తరఫునుంచి మీ వద్దకు జ్యోతి వచ్చేసింది. అంటే, స్పష్టమైన గ్రంథం వచ్చేసింది.[45]

يَا أَهْلَ الْكِتَابِ قَدْ جَاءَكُمْ رَسُولُنَا يُبَيِّنُ لَكُمْ
كَثِيرًا مِمَّا كُنْتُمْ تُخْفُونَ مِنَ الْكِتَابِ
وَيَعْفُو عَنْ كَثِيرٍ ۚ قَدْ جَاءَكُمْ مِنَ اللَّهِ نُورٌ
وَكِتَابٌ مُبِينٌ ﴿١٥﴾

**16** దాని ద్వారా అల్లాహ్ తన ప్రసన్నతను అనుసరించేవారికి శాంతి మార్గాలను చూపుతాడు. తన కోరిక మేరకు వారిని చీకట్లలో నుంచి వెలికితీసి, కాంతి వైపుకు తీసుకువస్తాడు. రుజుమార్గం వైపుకు దర్శకత్వం వహిస్తాడు.

يَهْدِي بِهِ اللَّهُ مَنِ اتَّبَعَ رِضْوَانَهُ سُبُلَ
السَّلَامِ وَيُخْرِجُهُمْ مِنَ الظُّلُمَاتِ إِلَى النُّورِ بِإِذْنِهِ
وَيَهْدِيهِمْ إِلَىٰ صِرَاطٍ مُسْتَقِيمٍ ﴿١٦﴾

---

లోపించిన ప్రవర్తన కారణంగానూ అల్లాహ్ వారి మధ్య సదవగాహన, సఖ్యత లేకుండా చేశాడు. ఇది ప్రళయం వరకూ ఉంటుంది. నేడు క్రైస్తవంలో అనేక వర్గాలున్నాయి. ఒకరి పొడ ఇంకొకరికి గిట్టదు. వారు పరస్పరం వైరభావం కలిగి ఉంటారు. ఒక వర్గం వారు ఇంకొక వర్గం వారి ప్రార్థనాలయంలో ప్రార్థన చేయరు.

శోచనీయమైన విషయం ఏమిటంటే ముస్లిం సమాజం కూడా ఇలాంటి వైమనస్యానికి లోనై ఉంది. వారిలోనూ అనేక అభిమతాలు గలవారున్నారు. ఒకరి అభిమతం ఇంకొకరికి పడదు. వారి మధ్య తీవ్రమయిన భేదాభిప్రాయాలున్నాయి. ఒకరింకొకరిని విరోధులుగా చూసుకుంటారు. ఇదంతా చూస్తుంటే పూర్వం క్రైస్తవులకు పడిన శిక్ష ముస్లింలపై కూడా పడిందేమోననిపిస్తోంది. (అల్లాహ్ మనపై దయజూపుగాక!)

44. అంటే తౌరాతు, ఇంజీలు (బైబిలు) గ్రంథాలలో వారు తమ మనోవాంఛలకనుగుణంగా చేసిన ప్రక్షిప్తాలను, తారుమారు చేసిన ఆజ్ఞలను వారు కప్పిపుచ్చేందుకు ప్రయత్నించే వారు. అంతిమ దైవప్రవక్త (సఅసం) ఇలాంటి కీలకమయిన విషయాలను స్పష్టంగా విడమరచి చెప్పారు. ఉదాహరణకు : శిలా శిక్ష విషయంలో వారు ఆడిన దాగుడుమూతలు ఇందుకు ఒక నిదర్శనం. హదీసులలో ఇది వివరంగా వచ్చింది.

45. జ్యోతి (నూర్) అన్నా, స్పష్టమైన గ్రంథం (కితాబుమ్ ముబీన్) అన్నా యిక్కడ ఖుర్ఆన్ అని భావం. ఈ గ్రంథం ద్వారా అల్లాహ్ మానవులకు సన్మార్గం వైపుకు దర్శకత్వం వహిస్తున్నాడు. అరబీలో **"నూరున్ వ కితాబుమ్ ముబీన్"** (జ్యోతి 'మరియు' స్పష్టమైన

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ هُوَ الْمَسِيحُ ابْنُ
مَرْيَمَ قُلْ فَمَن يَمْلِكُ مِنَ اللَّهِ شَيْئًا إِنْ أَرَادَ أَن
يُهْلِكَ الْمَسِيحَ ابْنَ مَرْيَمَ وَأُمَّهُ وَمَن فِي الْأَرْضِ

**17** “అల్లాహ్ (అంటే) మర్యమ్ పుత్రుడైన మసీహ్‌యే” అని అన్నవారు నిస్సందేహంగా అవిశ్వాసానికి పాల్పడ్డారు. (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: “ఒకవేళ అల్లాహ్ మర్యమ్ పుత్రుడైన మసీహ్‌ని, అతని తల్లిని, భూమండలంలోని సమస్త జనులనూ నాశనం చేయదలిస్తే, ఆయన్ని అడ్డుకోగల శక్తి, అధికారం ఎవరి కున్నాయి?

గ్రంథం) అని వచ్చింది. ఇక్కడ ‘మరియు’ అన్న పదం ‘జ్యోతి’ మరియు ‘స్పష్టమైన గ్రంథం’ – రెండూ వేర్వేరు వస్తువులని సూచించటానికి రాలేదు. నిజానికి ఇక్కడ ‘మరియు’ అన్న పదం జ్యోతి అంటే ఏమిటో వివరించటం కోసం ఉపయోగించబడింది. అది స్పష్టమైన గ్రంథమని విశదీకరిస్తోంది. దీనినే అరబీలో ‘అత్ఫె తఫ్‌సీరి’ అంటారు. ఈ వివరణకు నిదర్శనం కూడా లేకపోలేదు. అదేమిటంటే దీని తర్వాతి వాక్యంలో “యహ్దీ బిహిల్లాహ్” (అల్లాహ్ దీనిద్వారా మార్గం చూపుతాడు) అని చెప్పబడింది. ఒకవేళ జ్యోతి మరియు స్పష్టమైన గ్రంథం – రెండూ వేర్వేరు వస్తువులు అయి ఉన్నట్లయితే తర్వాతి వాక్యంలో ‘యహ్దీ బిహిమల్లాహు’ (అల్లాహ్ ఆ రెండిటి ద్వారా – లేక – వాటి ద్వారా సన్మార్గం చూపుతాడు) అని చెప్పాల్సింది. కాని తర్వాతి ఆ వాక్యంలో అలా లేదు. దీనిద్వారా బోధపడేదేమిటంటే ఈ వాక్యంలోని జ్యోతి మరియు స్పష్టమైన గ్రంథం – రెండూ వేర్వేరు వస్తువులు కావు. రెండూ ఒక్కటే. అదే ఖుర్‌ఆన్. దీనికి విరుద్ధంగా ఇక్కడ నూర్ (జ్యోతి) అంటే మహాప్రవక్త (స) అనీ, గ్రంథమంటే ఖుర్‌ఆన్ అనీ కొందరు చేసిన వ్యాఖ్యానం సరైంది కాదు. ముఖ్యంగా బిద్‌అతీలు ఈ విధంగా వాదిస్తారు. మహాప్రవక్త (స) విషయంలో వారు “నూరుమ్మిన్ నూరిల్లాహి (అల్లాహ్ జ్యోతిలో అంతర్భాగం)” అనే దృక్పథానికి రూపకల్పన చేశారు. మహాప్రవక్త (స) మానవమాత్రులన్న విషయాన్ని నిరాకరించారు. తమ స్వకల్పిత విశ్వాసానికి అనుకూలంగా వారు, “అల్లాహ్ అన్నిటికన్నా ముందు దైవప్రవక్త కాంతిని సృజించి, ఆ కాంతి ద్వారా సమస్త జగతినీ సృష్టించాడు” అన్న హదీసును ఆసరాగా తీసుకుంటారు. మరి చూడబోతే, ప్రామాణిక హదీసు సంకలనాలలో ఎక్కడా ఈ హదీసు కనిపించదు. కాగా; ఇది తిర్మిజీ మరియు అబూ దావూద్ గ్రంథాల్లోని “అల్లాహ్ ప్రప్రథమంగా కలమును సృష్టించాడు” అన్న మహాప్రవక్త (సఅసం) ప్రవచనానికి విరుద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో విఖ్యాత హదీసువేత్త అల్ బానీ ఇలా రాశారు : (అల్లాహ్ ప్రప్రథమంగా కలమును సృష్టించాడు) అన్న ఈ హదీసు ప్రామాణికమైనది. ఇందులో ఎలాంటి సందేహానికీ తావులేదు. అంతేకాదు, జనుల్లో

జَمِيعًاؕ وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَاؕ يَخْلُقُ مَا يَشَآءُؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ⑰

భూమ్యాకాశాలలోనూ, వాటి మధ్యలోనూ ఉన్నవాటి సమస్త సార్వభౌమత్వానికి అధిపతి అల్లాహ్‌యే. ఆయన తాను కోరిన దాన్ని సృష్టిస్తాడు. అల్లాహ్ ప్రతిదీ చేయగల అధికారం కలవాడు."[46]

وَقَالَتِ الْيَهُوْدُ وَالنَّصٰرٰى نَحْنُ اَبْنٰٓؤُا اللّٰهِ وَاَحِبَّآؤُهٗؕ قُلْ فَلِمَ يُعَذِّبُكُمْ بِذُنُوْبِكُمْؕ بَلْ اَنْتُمْ بَشَرٌ مِّمَّنْ خَلَقَؕ يَغْفِرُ لِمَنْ يَّشَآءُ

**18** "మేము అల్లాహ్ పుత్రులం, ఆయనకు ప్రియమైన వారం"[47] అని యూదులు, క్రైస్తవులు (నస్రానీలు) అంటారు. (ఓ ప్రవక్తా!) వారిని ఇలా అడుగు :

ప్రాచుర్యం పొందివున్న 'ఓ జాబిర్! అల్లాహ్ మొట్టమొదటగా నీ ప్రవక్త జ్యోతిని సృష్టించాడు' అన్న హదీసు 'మిథ్య' అని చెప్పటానికి కూడా పై హదీసు ఒక ప్రబల తార్కాణం (తాలీఖాతుల్ మిష్కాత్, మొదటి సంపుటి 34వ పేజీ).

46. ఈ ఆయతులో అల్లాహ్ తన సంపూర్ణ ఆధిపత్యాన్ని, అసాధారణమైన తన అధికారాన్ని గురించి ప్రస్తావించాడు. క్రైస్తవుల త్రిత్వ విశ్వాసాన్ని, మెస్సయ్య దేవుడు అన్నవారి మూఢ నమ్మకాన్ని ఖండించటం దీని అసలు ఉద్దేశ్యం. పూర్వం క్రైస్తవుల్లో ఒక వర్గం 'యాకూబియ్యా' మాత్రమే ఏసుక్రీస్తును దైవంగా భావించేది. కాని ప్రస్తుతం క్రైస్తవుల్లో దాదాపు అన్ని వర్గాలూ, ఏదో ఒక విధంగా ఏసుక్రీస్తును దైవంగా భావించి కొలుస్తున్నాయి. ప్రస్తుతం క్రైస్తవ ప్రపంచంలో "మూడు దైవాలభావన" వేళ్లూను కుంది. అయితే ఏ ప్రవక్తనయినా దైవంగాగానీ, దైవాంశసంభూతుడుగా గానీ ఖరారుచేసి, ఆ విధంగా కొలవటం పచ్చి కుఫ్ర్ (దైవ తిరస్కారం) అనీ ఈ సందర్భంగా ఖుర్ఆన్ తేటతెల్లం చేస్తోంది. క్రైస్తవులు ఏసుక్రీస్తు (మసీహ్)ను దైవంగా ఖరారు చేసి ఈ రకమయిన అవిశ్వాసానికి ఒడిగట్టారు. అలాగే మరే వర్గంవారైనా ఏ ప్రవక్తనయినాసరే ప్రవక్తా పదవినుంచి, మానవత్వ స్థాయి నుంచి తొలగించి అమాంతం దైవత్వపు పీఠంపై కూర్చోబెడితే వారు కూడా అవిశ్వాసుల సరసనే నిలబడతారు. **ఫ నవూజు బిల్లాహి మిన్ హాజిహిల్ అఖీదతిల్ ఫాసిదతి.**

47. యూదులు హజ్రత్ ఉజైర్‌ను దేవుని కుమారునిగా ఖరారు చేయగా, క్రైస్తవులు హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు)ను దేవుని కుమారుడని అన్నారు. తాము కూడా దేవుని మానస పుత్రులమని చెప్పుకున్నారు. వారు దేవుని కుమారులని చెప్పలేదనీ, దేవుని కుమారుల అనుయాయులం (అత్‌బావు అబ్‌నాయిల్లాహి) అని చెప్పుకున్నారని మరికొంతమంది వ్యాఖ్యానించారు. రెండింటి మధ్య తేడా పెద్దగా లేదు. ఆ రెంటిలో ఏమాట చెప్పినా దేవుని పట్ల వారికి గల విశ్వాసం ఎటువంటిదో బహిర్గతమవుతూనే ఉంది.

وَيُعَذِّبُ مَن يَشَآءُ ۚ وَلِلَّهِ مُلْكُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَمَا
بَيْنَهُمَا ۖ وَإِلَيْهِ ٱلْمَصِيرُ ﴿١٨﴾

"మరయితే మీ పాపాలకుగాను ఆయన మిమ్మల్ని ఎందుకు శిక్షిస్తున్నాడు?[48] కాదు, మీరు కూడా ఆయన సృష్టించిన మానవ వర్గానికి చెందినవారే. ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు, తాను కోరిన వారిని శిక్షిస్తాడు.[49] భూమ్యాకాశాల లోనూ, వాటి మధ్యనూ ఉన్నవాట న్నింటిపై అధికారం అల్లాహ్‌దే. ఆయన వైపుకే మరలిపోవలసి ఉంది."

يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ قَدْ جَآءَكُمْ رَسُولُنَا يُبَيِّنُ لَكُمْ عَلَىٰ فَتْرَةٍ مِّنَ
ٱلرُّسُلِ أَن تَقُولُوا۟ مَا جَآءَنَا مِنۢ بَشِيرٍ وَلَا نَذِيرٍ ۖ فَقَدْ جَآءَكُم
بَشِيرٌ وَنَذِيرٌ ۗ وَٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ﴿١٩﴾

**19** గ్రంథవహులారా! ప్రవక్తల ఆగమన క్రమంలో విరామం తర్వాత మా ప్రవక్త మీ వద్దకు వచ్చేశాడు. అతను మీకు స్పష్టంగా విడమరచి చెబుతున్నాడు. మా వద్దకు శుభవార్త అందించేవాడు, భయ పెట్టేవాడు ఎవరూ రాలేదన్న మాట మీరు అనకుండా ఉండేందుకుగాను (ఈ ఏర్పాటు జరిగింది). అందుకే ఇప్పుడు నిజంగా శుభవార్త వినిపించేవాడు, భయపెట్టేవాడు మీ వద్దకు వచ్చేశాడు.[50] అల్లాహ్ అన్నింటిపై అధికారం కలవాడు.

48. యూదుల, క్రైస్తవుల మాటల్లో ఏమాత్రం పసలేదన్నదానికి ఇది నిదర్శనం. ఒకవేళ మీరు నిజంగానే అల్లాహ్‌కు ప్రీతిపాత్రులై ఉంటే మీ పరిస్థితి ఇలా ఉండేది కాదు. మీరు దైవానికి ప్రియమైన వారై ఉంటే మీరు తలచిందల్లా చేయటానికి మీకు స్వేచ్ఛ ఉండేది. మీ తప్పులను గురించి దేవుడు మిమ్మల్ని నిలదీసేవాడు కాదు. కాని వాస్తవ పరిస్థితులు అలా లేవు. మీ పాపాలకు ప్రతిగా అల్లాహ్ మిమ్మల్ని కఠినాతి కఠినంగా శిక్షిస్తున్నాడు. అంటే మీరు ఆయనకు ప్రీతిపాత్రులు కారనేగా అర్థం. అల్లాహ్ వట్టి వాదనల ఆధారంగా తీర్పు చేయడు. విశ్వాసం (ఈమాన్), ఆచరణ (అమల్), భక్తి (తఖ్వా) ఆధారంగా ఆయన మనుషుల వ్యవహారాలపై నిర్ణయం గైకొంటాడు. ఇహపర సాఫల్యాలు రెండూ వీటిపైనే ఆధారపడి ఉంటాయి.

49. ఈ క్షమించటమయినా, శిక్షించటమయినా దేవుని సంవిధానం ప్రకారమే జరుగుతుంది. అదేమిటంటే విశ్వాసులు క్షమాపణకు అర్హత పొందగా, అవిశ్వాసులు

وَاِذْ قَالَ مُوْسٰى لِقَوْمِهٖ يٰقَوْمِ اذْكُرُوْا نِعْمَةَ اللّٰهِ عَلَيْكُمْ اِذْ جَعَلَ فِيْكُمْ اَنْۢبِيَآءَ وَجَعَلَكُمْ مُّلُوْكًا ۖۗ وَّاٰتٰىكُمْ مَّا لَمْ يُؤْتِ اَحَدًا مِّنَ الْعٰلَمِيْنَ ۝٢٠

**20** మూసా తన జాతి వారినుద్దేశించి చెప్పిన విషయాన్ని జ్ఞాపకం చేసుకోండి : “ఓ నా జాతి ప్రజలారా! అల్లాహ్ మీకు చేసిన ఉపకారాన్ని కాస్త మననం చేసుకోండి – ఆయన మీలో ప్రవక్తల్ని నియమించాడు. మిమ్మల్ని రాజులుగా చేశాడు.[51] లోకవాసులలో ఎవరికీ ప్రసాదించని దానిని మీకు ప్రసాదించాడు.”[52]

శిక్షకు పాత్రులవుతారు. కనుక ఓ గ్రంథవహులారా! మీరు కూడా అందరిలాంటి మానవులే. మరలాంటప్పుడు ఇతర మనుషులకు భిన్నంగా మీపట్ల ప్రత్యేక వ్యవహారం ఎలా జరుగుతుంది?

50. హజ్రత్ ఈసా (అలైహిస్సలాం)కీ – అంతిమ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మదు (సఅసం) వారికీ మధ్య దాదాపు 570 లేక 600 సంవత్సరాల వ్యవధి ఉంది. ఇది ‘సంధికాలం’ (ఫత్‌రా) గా పరిగణించబడుతుంది. ఈ సంధికాలం తరువాత మేము మా అంతిమ సందేశహరుణ్ణి మీ వద్దకు పంపించాము. లేకపోతే, ‘మా వద్దకు శుభవార్తాహరుడు గానీ, హెచ్చరిక చేసేవాడు గానీ రాలేదే!’ అని మీరు మాట మార్చే అవకాశం ఉంది. కనుక నేను మీకు సాకులు చెప్పే అవకాశం ఇవ్వదలచుకోలేదు అని అల్లాహ్ గ్రంథవహుల్ని ఉద్దేశించి చెబుతున్నాడు.

51. దైవప్రవక్తల్లో చాలామంది బనీ ఇస్రాయీల్ నుంచే నియుక్తులయ్యారు. ఈ పరంపర హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) వరకూ సాగింది. అంతిమ దైవప్రవక్త (సఅసం) మాత్రం ఇస్మాయీల్ సంతతికి చెందినవారు. అలాగే ఇస్రాయీల్ సంతతికి చెందినవారు ఎంతోమంది భూమండలంలో రాజ్యాలను ఏలారు. కొంతమంది ప్రవక్తలకు సయితం రాజ్యాధికారం లభించింది. హజ్రత్ దావూద్ (అలైహిస్సలాం)గారి రాజ్యాధికారం ఇందుకు ఒక ఉదాహరణ. దీన్నిబట్టి విదితమయ్యే దేమిటంటే ప్రవక్త పదవిలాగే రాజరికం కూడా దేవుని మహదనుగ్రహమే. కాబట్టి రాజకీయాన్ని, అధికారాన్ని చెడు అంశంగా భావించటం సమంజసం కాదు. రాజ్యాధికారమే గనక స్వతహాగా చెడ్డ వస్తువు అయిఉంటే దేవుడు ప్రవక్తల్ని రాజులుగా చేసేవాడే కాదు. పరిపాలన చేయటం మంచిది కాదనుకుంటే అల్లాహ్ దీన్ని తన అనుగ్రహంగా పేర్కొనేవాడే కాదు. రాజరికంగానీ, రాజకీయాలు గానీ స్వతహాగా చెడ్డవి కావు. వాటిని ఏలే వారిలో ఉన్న చెడుగు మూలంగా వాటికి చెడ్డ పేరు వచ్చింది. ఈ చెడ్డ పేరును అంటగట్టడంలో పాశ్చాత్య ప్రజాస్వామిక ధ్వజవాహకులు కూడా ప్రముఖ

**21** "నా జాతివారలారా! అల్లాహ్ మీకు రాసిపెట్టిన[53] ఈ పవిత్ర ప్రదేశంలో ప్రవేశించండి.[54] వెన్ను చూపి మరలి పోకండి.[55] వెన్నుచూపి మరలిపోయారంటే మీరే నష్టపోతారు."

يَٰقَوۡمِ ٱدۡخُلُواْ ٱلۡأَرۡضَ ٱلۡمُقَدَّسَةَ ٱلَّتِي كَتَبَ ٱللَّهُ لَكُمۡ وَلَا تَرۡتَدُّواْ عَلَىٰٓ أَدۡبَارِكُمۡ فَتَنقَلِبُواْ خَٰسِرِينَ ﴿٢١﴾

భూమికను పోషించారు. వారు స్వయంగా ప్రపంచ రాజకీయాలు నడుపుతూనే ప్రాచ్యుల మదిలో రాజకీయాల పట్ల ఏవగింపును, జుగుప్సను నాటే ప్రయత్నం చేశారు. మొత్తమ్మీద రాజరికంగానీ, ఏకసత్తాక పరిపాలనగానీ – పరిపాలకుడు గనక దైవభీతి పరుడు, న్యాయశీలుడైన పక్షంలో – ప్రజాస్వామిక వ్యవస్థకన్నా మంచి ఫలితాలను ఇవ్వగలదు.

52. ఇస్రాయీల్ సంతతికి వొసగిన అసంఖ్యాకమైన వరాలను దేవుడు యిక్కడ జ్ఞాపకం చేయిస్తున్నాడు. ఉదాహరణకు : మన్, సల్వా అనే ఆహారపదార్థాల అవతరణ, మేఘాల ఛాయ, ఫిర్ఔన్ బారినుంచి రక్షించటానికి వారికోసం సముద్రంలో మార్గం ఏర్పరచటం మొదలగునవి. ఈ రకంగా ఈ జాతి ఆధిక్యత, దైవానుగ్రహాల దృష్ట్యా తన కాలంలో ఇతర జాతులకన్నా ఎంతో ముందంజలో ఉండేది. అయితే అంతిమ దైవప్రవక్త (సఅసం) ప్రభవించిన తరువాత ఈ శ్రేష్ఠత ముహమ్మద్ (స) గారి అనుచర సమాజానికి లభించింది. "మానవుల కోసం ఉనికిలోకి తీసుకురాబడిన శ్రేష్ఠ సమాజం మీరు" అని దేవుడు వారికి కితాబు ఇచ్చాడు (ఆలి ఇమ్రాన్–110). అయితే ఈ శ్రేష్ఠత ఒక షరతుతో ముడిపడి ఉంది. ఈ షరతు కూడా ఈ ఆయతులోనే తెలియజేయబడింది – "మీరు ప్రజలకు మంచిని గురించి ఆజ్ఞాపిస్తారు. చెడునుండి ఆపుతారు. దైవాన్ని విశ్వసిస్తారు." కారుణ్యప్రభువు అయిన అల్లాహ్ ముస్లింలకు ఈ 'పని' చేసే సద్బుద్ధిని వొసగి, వారు నిజంగానే శ్రేష్ఠ సమాజంగా విరాజిల్లే అవకాశం ప్రసాదించుగాక!

53. ఇస్రాయీల్ సంతతికి మూలపురుషుడైన హజ్రత్ యాఖూబ్ (అలైహిస్సలాం) బైతుల్ మఖ్దిస్‌లో ఉండేవారు. అయితే హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) ఈజిప్టులో నాయకత్వం వహిస్తున్నప్పుడు ఇస్రాయీల్ సంతతివారు ఈజిప్టుకు తరలిపోయారు. దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) వారిని ఫిర్ఔన్ బెడదనుంచి కాపాడేందుకు రాత్రికి రాత్రే అక్కడినుంచి తరలించే దాకా వారు అక్కడే నివాసముండేవారు. ఆ రోజుల్లో బైతుల్ మఖ్దిస్‌పై అమాలిఖా జాతి యొక్క అధికారం ఉండేది. అదొక వీరజాతి. వారిలో శౌర్యం, పరాక్రమం మెండుగా ఉండేవి. మళ్ళీ బైతుల్ మఖ్దిస్ ప్రదేశంలోకి వెళ్ళి స్థిరపడాలని దైవప్రవక్త మూసా నిశ్చయించుకున్నారు. దానికోసం

**22** దానికి వారు ఇలా బదులిచ్చారు : "మూసా! అక్కడ మహా బలవంతులు ఉన్నారు. వారక్కణ్ణుంచి వెళ్ళిపోనంత వరకూ మేము అందులో ప్రవేశించేది లేదు. ఒకవేళ వారు వెళ్ళిపోతే మాత్రం, మేము తప్పకుండా అందులోకి ప్రవేశిస్తాము."[56]

قَالُوْا يٰمُوْسٰٓى اِنَّ فِيْهَا قَوْمًا جَبَّارِيْنَ ۖ وَاِنَّا لَنْ نَّدْخُلَهَا حَتّٰى يَخْرُجُوْا مِنْهَا ۚ فَاِنْ يَّخْرُجُوْا مِنْهَا فَاِنَّا دٰخِلُوْنَ ﴿٢٢﴾

**23** అప్పుడు, అల్లాహ్‌కు భయపడే వారిలో ఆయన అనుగ్రహం పొందిన ఇద్దరు ఇలా అన్నారు : "మీరు వారిని ఎదుర్కోవటానికి (కనీసం) ద్వారం లోపలికైనా ప్రవేశించండి. మీరు లోపలికి ప్రవేశిస్తే చాలు, మీరే ఆధిక్యత పొందుతారు. మీరు విశ్వాసులే అయితే అల్లాహ్‌నే నమ్మండి."[57]

قَالَ رَجُلٰنِ مِنَ الَّذِيْنَ يَخَافُوْنَ اَنْعَمَ اللّٰهُ عَلَيْهِمَا ادْخُلُوْا عَلَيْهِمُ الْبَابَ ۚ فَاِذَا دَخَلْتُمُوْهُ فَاِنَّكُمْ غٰلِبُوْنَ ۬ۚ وَعَلَى اللّٰهِ فَتَوَكَّلُوْٓا اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿٢٣﴾

అమాలిఖా జాతితో పోరాడటం తప్ప మార్గాంతరం లేదు. కాస్త ధైర్యం చేసి ఆ పవిత్ర క్షేత్రంలోకి ప్రవేశిస్తే దేవుని తోడ్పాటుతో అది తమ వశం అవుతుందని మూసా (అలైహిస్సలాం) శుభవార్త అందించారు. అయినాసరే అమాలిఖాతో పోరాడటానికి ఇస్రాయీల్ సంతతివారు సాహసించలేదు (ఇబ్నె కసీర్).

54. అంటే తన మార్గంలో పోరాడిన పక్షంలో అల్లాహ్ ప్రసాదిస్తానని వాగ్దానం చేసిన విజయం, సహాయాలన్నమాట.

55. 'వెన్నుచూపి మరలకండి' అంటే పోరాటం పట్ల విముఖత చూపరాదని భావం.

56. అమాలిఖా జాతి శౌర్య పరాక్రమాలకు ఇస్రాయీల్ సంతతివారు జడుసుకున్నారు. ఈ కారణంగా తొలి దశలోనే వారు చేతులెత్తేశారు. ఆ సమయంలో వారు దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) మాటను లక్ష్య పెట్టకపోవటమే గాక, దేవుని వాగ్దానంపై కూడా వారికి నమ్మకం లేకుండా పోయింది.

57. మూసా (అలైహిస్సలాం) జాతి ప్రజలలో ఆ యిద్దరు మాత్రమే నిజభావంలో విశ్వసనీయులుగా, నిజాయితీపరులుగా నిరూపించుకున్నారు. వారికి దైవసహాయం పట్ల సంపూర్ణ విశ్వాసం ఉంది. 'కాస్తంత ధైర్యంతో అడుగుముందుకు వేయండి, ఆ తర్వాత దైవసహాయం ఎలా లభిస్తుందో మీరే చూద్దురుగాని' అంటూ వారు తమ తోటివారికి నచ్చజెప్పడానికి శాయశక్తులా ప్రయత్నించారు.

قَالُوا يٰمُوسٰى إِنَّا لَنْ نَّدْخُلَهَا أَبَدًا مَّا دَامُوا فِيهَا فَاذْهَبْ أَنْتَ وَرَبُّكَ فَقَاتِلَا إِنَّا هٰهُنَا قٰعِدُونَ ﴿٢٤﴾

**24** (కాని ఈ మాటల్ని వారు లక్ష్య పెట్టలేదు). "ఓ మూసా! వారు అక్కడ ఉన్నంత వరకూ మేము సుతరామూ అక్కడికి వెళ్ళబోము. నువ్వూ, నీ ప్రభువూ పోయి ఉభయులూ వారితో పోరాడండి. మేమిక్కడే కూర్చుని ఉంటాము"[58] అని వారు చెప్పారు.

قَالَ رَبِّ إِنِّي لَا أَمْلِكُ إِلَّا نَفْسِي وَأَخِي فَافْرُقْ بَيْنَنَا وَبَيْنَ الْقَوْمِ الْفٰسِقِينَ ﴿٢٥﴾

**25** అప్పుడు మూసా ఇలా విన్నవించు కున్నాడు : "ప్రభూ! నాకు నా స్వయంపైనా, నా సోదరునిపైన మాత్రమే అధికారం ఉంది. కాబట్టి నువ్వు మమ్మల్ని – ఈ అవిధేయులను వేరు చెయ్యి."[59]

قَالَ فَإِنَّهَا مُحَرَّمَةٌ عَلَيْهِمْ أَرْبَعِينَ سَنَةً يَتِيهُونَ فِي الْأَرْضِ فَلَا تَأْسَ عَلَى الْقَوْمِ الْفٰسِقِينَ ﴿٢٦﴾

**26** అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు: "ఇక ఈ భూమి వారి కోసం నలభై సంవత్సరాల దాకా నిషేధించబడింది. వారు ఎక్కడా నిలువ నీడ లేకుండా నేలపై తచ్చాడుతూ తిరుగుతుంటారు.[60] కనుక నువ్వు ఈ అవిధేయ జనుల విషయంలో దుఃఖించకు."[61]

58. కాని ఎంత నచ్చజెప్పినా ఇస్రాయీల్ సంతతివారికి కనువిప్పు కాలేదు. వారు కీలక సమయంలో పిరికిపందలుగా ప్రవర్తించారు. అమర్యాదను, మొండితనాన్నీ ప్రదర్శించారు. 'నువ్వూ, నీ ప్రభువు – ఇద్దరూ కలసి పోరాడండి' అంటూ తమ నిర్లక్ష్యధోరణిని, సోమరితనాన్ని వ్యక్తం చేశారు. దీనికి భిన్నంగా బద్ర్ యుద్ధాన్నే తీసుకోండి! పోరాడేవారు చాలా కొద్దిమందే అయినప్పటికీ, తగు ఆయుధసామగ్రి లేకపోయినప్పటికీ సహాబీలు ఎలాంటి సాకులూ చెప్పకుండా దైవప్రవక్త (స) ఆదేశాన్ని శిరసావహిస్తూ యుద్ధరంగానికి తరలివచ్చారు. ఆ సందర్భంగా వారు ఇలా అన్నారు: "దైవప్రవక్తా! మూసా జాతివారు మూసాకు పెడసరిగా సమాధానం ఇచ్చినట్లుగా మేము ఇవ్వము" (సహీహ్ బుఖారీ : కితాబుల్ మగాజీ, కితాబుత్తఫ్సీర్).

59. దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) గారి ఈ వినతిలో తన జాతివారి విషయంలో ఒకింత నిస్సహాయ స్థితి, ఒకింత తెగత్రెంపుల ఆలోచన – రెండూ తొణికిసలాడు తున్నాయి.

60. అది **'తీహ్'** మైదానంగా పేరుమోసింది. అవిధేయత, జిహాద్ పట్ల విముఖత మూలంగా

**27** (ఓ ముహమ్మద్–స!) ఆదం యొక్క ఇద్దరు కుమారుల వృత్తాంతాన్ని కూడా వారికి యధాతథంగా వినిపించు.[62] వారిరువురూ దైవానికి నజరానా సమర్పించగా, వారిలో ఒకరి నజరానా స్వీకరించబడింది. మరొకరిది స్వీకరించ

وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ ابْنَيْ اٰدَمَ بِالْحَقِّ اِذْ قَرَّبَا قُرْبَانًا فَتُقُبِّلَ مِنْ اَحَدِهِمَا وَلَمْ يُتَقَبَّلْ مِنَ الْاٰخَرِ قَالَ لَاَقْتُلَنَّكَ قَالَ

ఈ జాతివారు నలభై ఏండ్లదాకా అక్కడే తచ్చాడుతూ ఉండవలసి వచ్చింది. ఆ స్థితిలో కూడా వారిపై మన్, సల్వా ఆహార పదార్థాలు అవతరించాయి. దానిపై కూడా వారు సంతృప్తి చెందకుండా, "ఒకే రకమయిన ఆహారం తినీ తినీ మాకు మొహం మొత్తింది. మా కోసం కూరగాయలు, ఆహారధాన్యాలు, పప్పుదినుసులు పండించమని నీ ప్రభువును ప్రార్థించు" అని మూసాపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ మైదానంలో వుండగానే వారిపై మేఘాల ద్వారా నీడ కల్పించబడింది. హజ్రత్ మూసా (అలైహిస్సలాం) తన కర్రతో కొండరాయిపై కొట్టగా 12 తెగల కోసం 12 ఊటలు చిమ్ముకు వచ్చాయి. ఈ విధంగా రకరకాల అనుగ్రహాలు వారికి లభించాయి. నలభై యేండ్ల తర్వాత వారు బైతుల్ మఖ్దిస్‌లో ప్రవేశించేలా పరిస్థితులు మలచబడ్డాయి.

61. ప్రవక్తలు తమ జాతి ప్రజల మేలును కోరుకునే వారై ఉంటారు. తాము అందజేసే సందేశాన్ని స్వీకరించి వారు ఇహలోకంలోనూ, పరలోకంలోనూ సాఫల్యం పొందాలని ఉవ్విళ్ళూరుతూ ఉంటారు. దానికోసం ప్రవక్తలు అహర్నిశలూ ప్రయత్నిస్తారు. ఎంత బోధపరచినా జాతి ప్రజలు సన్మార్గం వైపుకు రాకపోతే సహజంగానే వారు మనస్తాపానికి లోనవుతారు. అంతిమ దైవప్రవక్త (సఅసం) సయితం ఇలాంటి పరిస్థితికి లోనవుతూ ఉండేవారు. దివ్య ఖుర్ఆన్‌లో అనేకచోట్ల అల్లాహ్ ఈ విషయాన్ని ప్రస్తావించాడు. ఈ ఆయతు చివరిలో అల్లాహ్ తన ప్రవక్త అయిన మూసా (అలైహిస్సలాం)ను ఓదార్చాడు – మూసా! ప్రవక్తా ధర్మాన్ని నిర్వర్తించటం వరకే నీ పని. నువ్వు ఈ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించావు. వారి జీవితాలను తీర్చిదిద్దుతూ, వారిని విజయ ద్వారం వరకూ తెచ్చి నిలబెట్టావు. ఒకవేళ వారిప్పుడు విముఖులై, చపలచిత్తులై మూర్ఖంగా ప్రవర్తిస్తే అది నీ తప్పు కాదు. నువ్వు నీ కర్తవ్యాన్ని నెరవేర్చావు. ఇక ఇప్పుడు నీవు వారి పర్యవసానం గురించి చింతించవలసిన పనిలేదు. ఇలాంటి సందర్భాలలో మనిషికి దుఃఖం ముంచుకు రావటం సహజం. కాని నిన్ను ఈ విషయమై నిలదీయటం జరగదు. దేవుని దృష్టిలో నీ బాధ్యత నెరవేరింది అని అల్లాహ్ చెప్పదలిచాడు.

62. ఆదం ఇద్దరు కుమారులలో ఒకరి పేరు హాబిల్, మరొకరి పేరు ఖాబిల్.

إِنَّمَا يَتَقَبَّلُ اللَّهُ مِنَ الْمُتَّقِينَ ﴿٢٧﴾

బడలేదు.[63] అప్పుడు రెండవతను "నేను నిన్ను చంపేస్తాను" అన్నాడు. దానికి సమాధానంగా మొదటివాడు, "అల్లాహ్ భీతిపరుల నజరానాను మాత్రమే స్వీకరిస్తాడు –

لَئِن بَسَطتَ إِلَيَّ يَدَكَ لِتَقْتُلَنِي مَا أَنَا بِبَاسِطٍ يَدِيَ إِلَيْكَ لِأَقْتُلَكَ ۖ إِنِّي أَخَافُ اللَّهَ رَبَّ الْعَالَمِينَ ﴿٢٨﴾

**28** "నువ్వు నన్ను చంపటానికి చెయ్యి ఎత్తినా, నేను మాత్రం నిన్ను చంపే ఉద్దే శంతో చెయ్యి ఎత్తను. నేను సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌కు భయపడుతున్నాను.

إِنِّي أُرِيدُ أَن تَبُوءَ بِإِثْمِي وَإِثْمِكَ فَتَكُونَ مِنْ أَصْحَابِ النَّارِ ۚ وَذَٰلِكَ جَزَاءُ الظَّالِمِينَ ﴿٢٩﴾

**29** "నువ్వు నీ పాపంతో పాటు, నా పాపం కూడా నీ నెత్తినపెట్టుకుని[64] నరక వాసుల్లో చేరిపోవాలని కోరుకుంటాను (గాని నేను మాత్రం ఆ పాపానికి ఒడిగట్ట లేను). దుర్మార్గులకు ప్రతిఫలం ఇదే" అని అన్నాడు.

63. ఈ నజరానా లేక ఖుర్బానీ ఎందుకు సమర్పించబడింది? అన్నది ప్రశ్న. దీని గురించి ప్రామాణికమైన ఉల్లేఖనం ఏదీ లేదు. అయితే దీని గురించి ఒక సంఘటన సుప్రసిద్ధమయింది. ఆది మానవులైన ఆదం – హవ్వాల (అలైహిస్సలాం) కలయిక వల్ల ఒకే కాన్పులో హవ్వాకు అబ్బాయి – అమ్మాయి పుట్టేవారు. రెండో కాన్పులో కూడా ఒక అబ్బాయితో పాటు ఒక అమ్మాయి జన్మించేది. ఒక కాన్పులో పుట్టిన పిల్లల పెళ్ళి మరో కాన్పులో పుట్టిన పిల్లలతో జరిపించబడేది. అయితే హాబీలుతో కలసి పుట్టిన ఆడపిల్ల అందవికారంగా ఉండేది. కాగా; ఖాబీలుతో కలసి జన్మించిన అమ్మాయి మాత్రం అందగత్తె. ఆనాటి నియమాల ప్రకారం హాబీలు వివాహం ఖాబీలు చెల్లెలితోనూ, ఖాబీలు వివాహం హాబీలు చెల్లెలితోనూ జరగాలి. కాని ఖాబీలు అందవికారంగా ఉన్న హాబీలు చెల్లెలికి బదులు అందగత్తె అయిన తన తోబుట్టువునే వివాహమాడదలచాడు. పితామహుడైన ఆదం (అలైహిస్సలాం) అతన్ని ఎంతగానో నచ్చజెప్పారు కాని అతడు వినిపించుకోలేదు. ఎట్టకేలకు హజ్రత్ ఆదం ఆ సమస్యకు పరిష్కార మార్గం సూచిస్తూ, దైవసమక్షంలో ఖుర్బానీ ఇవ్వమని ఆదేశించారు. ఎవరి ఖుర్బానీ స్వీకరించబడుతుందో వారికి ఖాబీలు చెల్లెలినిచ్చి వివాహం జరిపించబడు తుందని ముందుగానే చెప్పారు. ఆఖరికి హాబీలు ఖుర్బానీ స్వీకరించబడింది. అంటే ఆకాశం నుంచి అగ్నివచ్చి ఆ ఖుర్బానీని హరించింది. ఆ విధంగా అగ్ని వచ్చి

**30** తర్వాత అతని మనసు తన సోదరుని హత్యకే పురికొల్పింది. అతణ్ణి హత్యచేసి అతడు నష్టపోయిన వారిలో చేరిపోయాడు.[65]

فَطَوَّعَتْ لَهٗ نَفْسُهٗ قَتْلَ اَخِيْهِ فَقَتَلَهٗ فَاَصْبَحَ مِنَ الْخٰسِرِيْنَ ۝٣٠

**31** ఆ తరువాత సోదరుని శవాన్ని ఎలా దాచాలో అతనికి చూపించటానికి అల్లాహ్ ఒక కాకిని పంపాడు. అది నేలను త్రవ్వసాగింది. అతను (ఆ దృశ్యాన్ని

فَبَعَثَ اللّٰهُ غُرَابًا يَّبْحَثُ فِى الْاَرْضِ لِيُرِيَهٗ كَيْفَ يُوَارِىْ سَوْءَةَ اَخِيْهِ ۗ قَالَ يٰوَيْلَتٰٓى اَعَجَزْتُ اَنْ اَكُوْنَ مِثْلَ هٰذَا

ఖుర్బానీని హరించటం ఖుర్బానీ స్వీకృతికి నిదర్శనంగా భావించబడేది. కొంతమంది వ్యాఖ్యాతల అభిప్రాయం ప్రకారం హాబీలు ఒక మంచి పొట్టేలును ఖుర్బానీ చేయగా ఖాబీలు మాత్రం గోధుమ వెన్నును నజరానాగా సమర్పించాడు. అప్పుడు హాబీలు ఖుర్బానీ స్వీకారయోగ్యం అవటంతో అతనిపై ఖాబీలు అసూయ చెందాడు.

64. 'నా పాపం' అంటే అర్థం ఒకవేళ నేను నిన్ను హతమార్చదలిస్తే నాపై పడే పాపం అన్న మాట! 'హంతకునితో పాటు హతుడు కూడా నరకంలోకి పోతాడు' అని హదీసులో ఉంది. 'హంతకుడు నరకానికి పోవటం ఎలాగూ సహజమే. కాని హతుడు నరకానికి పోవటమేమిటీ?' అని ప్రవక్త సహచరులు (రజి) అడగ్గా, "హతుడు కూడా తన ప్రత్యర్థిని చంపే ఉద్దేశ్యంతోనే ఉంటాడు!" అని మహాప్రవక్త (సఅసం) చెప్పారు (సహీహ్ బుఖారీ, ముస్లిం – కితాబుల్ ఫితన్).

65. అందుకే హదీసులో అనబడింది : "అన్యాయంగా ఏ హత్యచేయబడినా (హంతకునితో పాటు) ఆ పాపభారం ఆదం యొక్క ఆ మొదటి పుత్రునిపై కూడా వేయబడుతుంది. ఎందుకంటే హత్యా నేరానికి ప్రప్రథమంగా పాల్పడింది ఇతనే గనక!" (సహీహ్ బుఖారీ: కితాబుల్ అంబియా– అధ్యాయం : 1; ముస్లిం : కితాబుల్ ఖసామ).

ఇమామ్ ఇబ్నె కసీర్ ఇలా అంటున్నారు : "హాబీలును అన్యాయంగా చంపిన నేరానికి ఖాబీలుకు ఈ ప్రపంచంలోనే తక్షణం శిక్ష విధించబడినట్లు పైకి కనిపిస్తోంది." హదీసు ఏమంటుందో గమనించండి – మహనీయ ముహమ్మద్ (సఅసం) ఇలా ప్రవచించారు : "దౌర్జన్యం, బంధుత్వ సంబంధాల తెగత్రెంపులు – ఈ రెండు అపరాధాలు ఎంత ఘోరమైనవంటే వీటికి పాల్పడినవారికి అల్లాహ్ ఇహలోకంలోనే తక్షణం శిక్ష విధిస్తాడు. అయితే పరలోక శిక్ష వేరుగా ఉంటుంది. అక్కడ కూడా వారు ఈ శిక్షను అనుభవించక తప్పదు" (అబూ దావూద్ : కితాబుల్ అదబ్ ; ఇబ్నె మాజ: కితాబుజ్జుహ్ద్). కాగా; ఖాబీలు చేసిన నేరంలో ఈ రెండు అపరాధాలు ఇమిడి ఉన్నాయి (ఇబ్నె కసీర్).

ٱلْغُرَابِ فَأُوَارِيَ سَوْءَةَ أَخِي فَأَصْبَحَ مِنَ ٱلنَّٰدِمِينَ ﴿٣١﴾

చూసి,) "అయ్యో! నా సోదరుని శవాన్ని దాచే విషయంలో నేను ఈ కాకిపాటి వాణ్ణి కూడా కాలేకపోయానే" అంటూ సిగ్గుతో కుమిలిపోయాడు.

مِنْ أَجْلِ ذَٰلِكَ كَتَبْنَا عَلَىٰ بَنِيٓ إِسْرَٰٓءِيلَ أَنَّهُۥ مَن قَتَلَ نَفْسًۢا بِغَيْرِ نَفْسٍ أَوْ فَسَادٍ فِي ٱلْأَرْضِ فَكَأَنَّمَا قَتَلَ ٱلنَّاسَ جَمِيعًا وَمَنْ أَحْيَاهَا فَكَأَنَّمَآ أَحْيَا ٱلنَّاسَ جَمِيعًا ۚ وَلَقَدْ جَآءَتْهُمْ رُسُلُنَا بِٱلْبَيِّنَٰتِ ثُمَّ إِنَّ كَثِيرًا مِّنْهُم بَعْدَ ذَٰلِكَ فِي ٱلْأَرْضِ لَمُسْرِفُونَ ﴿٣٢﴾

**32** ఈ కారణంగానే మేము ఇస్రాయీలు సంతతిపై ఈ ఫర్మానా విధించాము: "ఎవరయినా ఒకరి హత్యకు ప్రతీ కారంగా కాకుండా, భూమిలో కల్లోలాన్ని రేకెత్తించి నందుకు కాకుండా, అకార ణంగా ఎవరినయినా చంపినట్లయితే అతడు సమస్త మానవులను చంపినవాడవు తాడు. అలాగే ఎవరయినా ఒకరి ప్రాణాన్ని రక్షిస్తే అతడు సమస్త మానవుల ప్రాణాలను రక్షించిన వాడవుతాడు."[66] వారివద్దకు మా ప్రవక్తలెందరో స్పష్ట మయిన నిదర్శనాలను తీసుకువచ్చారు. కాని ఆ తరువాత కూడా వారిలో చాలా మంది అవనిలో దుర్మార్గం, దౌర్జన్యాలకు పాల్పడేవారు ఉన్నారు.[67]

66. ఈ దారుణమైన హత్య తరువాత అల్లాహ్ మనిషి ప్రాణం విలువను తెలియజేసే నిమిత్తం ఇస్రాయీల్ సంతతికి ఈ ఫర్మానాను జారీ చేశాడు. మానవ రక్తానికి దేవుని దృష్టిలో ఎంత విలువ ఉందో, హత్యానేరం ఎంత ఘోరమైనదో దీన్నిబట్టి ఊహించవచ్చు. ఈ సూత్రం ఒక్క బనీ ఇస్రాయీల్‌కు మాత్రమే వర్తించదు, ఇస్లాం బోధనల ప్రకారం ఈ సూత్రం నాటికీ, నేటికీ, మరెన్నటికీ వర్తిస్తుంది. సులైమాన్ బిన్ రబీ ఇలా అంటున్నారు: "బనీ ఇస్రాయీల్‌ని ఉద్దేశించిన ఈ ఆయతు మనక్కూడా వర్తిస్తుందా?" అని నేను హసన్ బస్రీని అడగ్గా, దానికాయన, "అవును, సహవర్తు లెవరూ లేని దేవుని సాక్షిగా చెబుతున్నా – బనీ ఇస్రాయీల్ వారి రక్తం అల్లాహ్ దృష్టిలో మన రక్తంకన్నా ఎక్కువ గౌరవప్రదమైంది కాదు" అని సమాధానమిచ్చారు (ఇబ్నె కసీర్).

67. ఈ ఆయతు యూదులకు మందలింపు లాంటిది. వారివద్దకు దైవప్రవక్తలు స్పష్టమయిన సూచనలను, ఆధారాలను తీసుకువచ్చేవారు. కాని సర్వదా వారు హద్దుమీరి

إِنَّمَا جَزَٰٓؤُا۟ ٱلَّذِينَ يُحَارِبُونَ ٱللَّهَ وَرَسُولَهُۥ وَيَسْعَوْنَ
فِى ٱلْأَرْضِ فَسَادًا أَن يُقَتَّلُوٓا۟ أَوْ يُصَلَّبُوٓا۟ أَوْ تُقَطَّعَ
أَيْدِيهِمْ وَأَرْجُلُهُم مِّنْ خِلَٰفٍ أَوْ يُنفَوْا۟ مِنَ
ٱلْأَرْضِ ۚ ذَٰلِكَ لَهُمْ خِزْىٌ فِى ٱلدُّنْيَا ۖ وَلَهُمْ فِى
ٱلْءَاخِرَةِ عَذَابٌ عَظِيمٌ ﴿٣٣﴾

**33** ఎవరు అల్లాహ్‌తోనూ, ఆయన ప్రవక్త తోనూ పోరాడుతారో, భూమిలో కల్లోలాన్ని రేకెత్తిస్తూ తిరుగుతుంటారో వారు వధించ బడాలి. లేదా ఉరి కంబం ఎక్కించబడాలి. లేదా ఎదురుగా వారి కాళ్లు చేతులు ఖండించబడాలి. లేదా వారిని దేశం నుంచి బహిష్కరించాలి.[68] ఇది ఇహ లోకంలో వారికి కలగవలసిన పరాభవం. పరలోకంలో వారికి విధించబడే శిక్ష (ఇంతకన్నా) ఘోరంగా ఉంటుంది.

ప్రవర్తించారు. దేవుడు ఈ ఆయతు ద్వారా తన అంతిమ ప్రవక్త (సఅసం)ను ఓదారుస్తున్నాడు – ఓ ప్రవక్తా! నిన్ను తుదముట్టించటానికి, నీ కార్యక్రమానికి విఘాతం కలిగించటానికి వీళ్లు పన్నే కుట్రలు, కుయుక్తులు కొత్తవేమీ కావు. వీళ్ల చరిత్ర అంతా కుట్రలు, కుతంత్రాలతోనే నిండి ఉంది. మొత్తానికి నువ్వు సహన స్థయిర్యాలను ప్రదర్శిస్తూ, దైవసహాయంపై ఆధారపడు. వీళ్ల ఎత్తులకు పై ఎత్తులు వేయటంలో దేవుడు సాటిలేని మేటి అని ఆయన ధైర్యం చెబుతున్నాడు.

68. ఈ ఆయతు అవతరణకు దారితీసిన సంఘటన గమనించదగినది. అకల్, ఉరైనా తెగలకు చెందిన కొంతమంది ఇస్లాం స్వీకరించి మదీనా నగరానికి వచ్చారు. కాని మదీనా వాతావరణం వారికి పడలేదు. వారు అస్వస్థతకు గురయ్యారు. దైవప్రవక్త (సఅసం) ఆ బృందాన్ని మదీనాకు కొంతదూరంలో సదఖా ఒంటెలు మేసే ప్రదేశానికి పంపుతూ, కొంతకాలం అక్కడే ఉండి ఒంటెపాలు, ఒంటె మూత్రం తాగమన్నారు. దానివల్ల దేవుడు స్వస్థతను చేకూరుస్తాడని సలహా యిచ్చారు. ఆ విధంగానే వారు పాటించి, కొద్దికాలంలోనే ఆరోగ్యవంతులయ్యారు. స్వస్థత చేకూరటంతోనే వారి బుద్ధి కూడా గడ్డికరిచింది. ఒంటెల కాపరిని, పర్యవేక్షకుణ్ణి దారుణంగా చంపేసి, ఒంటెల్ని తోలుకుపోసాగారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న దైవప్రవక్త (స) కొంతమందిని పంపారు. వారు ఆ నేరస్థుల్ని పట్టుకుని వచ్చి దైవప్రవక్త (స) సమక్షంలో హాజరుపరిచారు. దైవప్రవక్త (స) వారి కాళ్లు చేతుల్ని వ్యతిరేక దిశలో నరకమని ఆదేశించారు. వారి కళ్లల్లో సలసలా కాలే ఇనుపచువ్వల వాత పెట్టించారు (ఎందుకంటే వీళ్ళు ఈ విధంగానే పశువుల కాపరిపట్ల ప్రవర్తించారు). తరువాత వాళ్లను మండు టెండల్లో పడవేశారు. కడకు వారు అక్కడే మలమలా మాడి చచ్చిపోయారు. సహీహ్ బుఖారీలోని హదీసులో– వారు దొంగతనానికి పాల్పడటమే గాకుండా హత్య కూడా చేశారు, విశ్వసించిన తరువాత అవిశ్వాసానికి కూడా పాల్పడ్డారు. అల్లాహ్ మరియు

**34** కాని వారిలో ఎవరయినా మీ అదుపులోకి రాకముందే[69] పశ్చాత్తాప పడితే, అల్లాహ్ అమితంగా క్షమించే వాడు, అపారంగా కరుణించేవాడని తెలుసుకోండి.

إِلَّا ٱلَّذِينَ تَابُوا۟ مِن قَبْلِ أَن تَقْدِرُوا۟ عَلَيْهِمْ ۖ فَٱعْلَمُوٓا۟ أَنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٣٤﴾

ఆయన ప్రవక్త (స) పట్ల తిరుగుబాటు కూడా చేశారు అని ఉంది (సహీహ్ బుఖారీ : కితాబుద్దియాత్ ... సహీహ్ ముస్లిం : కితాబుల్ ఖసామ).

దివ్య ఖుర్ఆన్‌లోని ఈ ఆజ్ఞ సర్వసాధారణమయింది. ఇది విశ్వాసులకు, అవిశ్వాసులకు – ఇద్దరికీ వర్తిస్తుంది. ఈ ఆయతు 'ఆయతె ముహారబ' అనబడుతుంది. ముహారబా అంటే ఇస్లామీయ రాజ్యపరిధిలో లేదా దాని సరిహద్దు ప్రాంతాల్లో ప్రయాణం చేసే వారిపై పకడ్బందీగా, మాటువేసి సాయుధులై దాడి చేయటం, హత్యాకాండకు పాల్పడటం, దోపిడీ చేయటం, కిడ్నాపులకు పాల్పడటం, మానభంగాలు చేయటం మొదలగునవి. ఆయతులో 4 శిక్షలు ప్రస్తావించబడ్డాయి. పరిస్థితుల స్వరూపాన్ని దృష్టిలో పెట్టుకుని సమకాలీన నాయకుడు (లేదా ఖలీఫా) ఆ నాల్గింటిలో తనకు సముచితమనిపించిన శిక్షను విధించగలడు.

మరి కొంతమంది ఇలా అభిప్రాయపడ్డారు : ఒకవేళ తిరుగుబాటుదారులు హత్యలు మరియు దోపిడీలు చేస్తే, ఉగ్రవాదానికి పాల్పడితే వారికి మరణ శిక్ష విధించటం మరియు ఉరితీయటం జరుగుతాయి. ఒకవేళ ఎవరయినా కేవలం హత్యచేసి సొమ్మును లూటీ చేయకుండా ఉంటే అతనికి మరణ దండన విధించబడుతుంది. ఎవరయినా హత్యచేయటంతో పాటు, సొమ్మును కూడా దోచుకుంటే, అతని ఒక కుడి చెయ్యితో పాటు ఎడమ కాలు తియ్యబడుతుంది. లేదా ఎడమ చెయ్యితోపాటు కుడి కాలు తీసెయ్యబడుతుంది. ఎవరయినా హత్యా నేరానికిగానీ, దోపిడీకి గానీ పాల్పడకుండా కేవలం అలజడిని సృష్టిస్తే అతన్ని దేశం నుంచి బహిష్కరించటం జరుగుతుంది.

అయితే వీటన్నింటిలో,శిక్ష విధించే విషయంలో నాయకునిదే అంతిమనిర్ణయం అన్న మొదటి అభిప్రాయమే సరైనదని ఇమామ్ షౌకానీ అంటున్నారు (ఫత్హుల్ ఖదీర్).

69. అంటే వారు పట్టుబడకముందే పశ్చాత్తాపం చెంది, ఇస్లామీయ రాజ్యవ్యవస్థకు లోబడి ఉంటామని ప్రకటిస్తే, అలాంటి వారిని క్షమించి వదలిపెట్టాలి. ఇంతకు ముందు ప్రస్తావించిన శిక్షలు వారికి విధించకూడదు. మరి వారు హత్యచేసి లేదా దోపిడీకి పాల్పడి లేదా మానభంగాలు చేసి, ప్రజలపై చేయిచేసుకున్నా క్షమించాల్సిందేనా? లేక వారికి ప్రతీకారం చేయవచ్చా? అన్న విషయంలో భేదాభిప్రాయం ఉంది.

**35** విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. ఆయన సామీప్యాన్ని అన్వేషించండి.[70] ఆయన మార్గంలో (యుద్ధ ప్రాతిపదికన) కృషి సలపండి. తద్వారా మీరు సాఫల్యం పొందవచ్చు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَابْتَغُوا إِلَيْهِ الْوَسِيلَةَ وَجَاهِدُوا فِي سَبِيلِهِ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٣٥﴾

కొంతమంది పండితుల ప్రకారం ఈ పెద్ద నేరాలు క్షమార్హం కావు. వారినుంచి పరిహారం తీసుకోవలసిందే. అయితే ఇమామ్ షౌకానీ, ఇమామ్ ఇబ్నె కసీర్ లాంటి విద్వాంసులు వారిని పూర్తిగా క్షమించవలసిందేనని అంటున్నారు. ఆయతు యొక్క బాహ్యార్థం ద్వారా కూడా ఈ విషయమే బోధపడుతున్నది. కాని పట్టుబడిన తరువాత పశ్చాత్తాపం చెందితే మాత్రం వారి అపరాధాలు క్షమించబడవు, వారు శిక్షార్హులే (ఫత్‌హుల్ ఖదీర్, ఇబ్నె కసీర్).

70. ఆయతులో 'వసీలా' అనే పదం ఉంది. వసీలా అంటే ఏదేని ఆశయాన్ని సాధించటానికి, సామీప్యం, సాన్నిధ్యం పొందటానికి అవలంబించబడే మార్గం లేక సాధనం అని అర్థం. "అల్లాహ్ సామీప్యాన్ని పొందే సాధనం వెతకండి" అంటే ఆయనకు దగ్గర చేర్చే సత్కార్యాలను చేయమని అర్థం. ఇమామ్ షౌకానీ ఇలా అంటున్నారు : "సామీప్యం అన్న భావంలో వున్న 'వసీలా' భయభక్తులను, సదాచరణలను సూచిస్తున్నది. వాటి ద్వారా దాసులు తమ ప్రభువు సామీప్యాన్ని పొందుతారు." అదేవిధంగా నిషిద్ధ పనులకు, వ్యర్థ కార్యకలాపాలకు దూరంగా మసలుకోవటం ద్వారా కూడా దైవసామీప్యం ప్రాప్తిస్తుంది. కాని అజ్ఞానులు కొందరు ఈ నిజమయిన వసీలాను వదిలేసి సమాధులలో ఖననమై ఉన్న వారిని 'వసీలా'గా భావించారు. షరీయతులో ఇలాంటి భావనలకు, తలంపులకు ఎలాంటి ఆధారం లేదు. అయితే తీర్పుదినాన అల్లాహ్ అంతిమ దైవప్రవక్త (సఅసం) గారికి ప్రసాదిస్తానని వాగ్దానం చేసిన 'మఖామె మహ్మూద్' కూడా వసీలాయేనని హదీసు ద్వారా తెలుస్తోంది. అందుకే 'అజాన్' పిలుపు తరువాత నా కోసం ఈ 'వసీలా దుఆ'ను చేసే వారు నా సిఫారసుకు అర్హులవుతారని మహనీయ ముహమ్మద్ (సఅసం) తెలియజేశారు (సహీహ్ బుఖారీ : కితాబుల్ అజాన్; సహీహ్ ముస్లిం : కితాబుస్సలాత్). అజాన్ పిలుపు యిచ్చిన ప్రతిసారీ పఠించబడే ఆ 'వసీలా దుఆ' ఇది : **"అల్లాహుమ్మ రబ్బ హాజిహిద్దావ తిత్తామ్మతి వస్సలాతిల్ ఖాయిమతి ఆతి ముహమ్మద నిల్ వసీలత వల్ ఫజీలత వబ్ అస్‌హు మఖామమ్ మహ్మూద నిల్లజీ వ అత్తహు"** (బుఖారీ, ముస్లిం – కితాబ్ మజ్‌కూర్).

إِنَّ الَّذِينَ كَفَرُوا لَوْ أَنَّ لَهُم مَّا فِي الْأَرْضِ
جَمِيعًا وَمِثْلَهُ مَعَهُ لِيَفْتَدُوا بِهِ مِنْ عَذَابِ يَوْمِ
الْقِيَامَةِ مَا تُقُبِّلَ مِنْهُمْ ۖ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٣٦﴾

**36** తిరస్కార వైఖరిని అవలంబించిన వారివద్ద భూమిలో ఉన్న సంపద మొత్తం, ఇంకా అంతే సంపద దానితోపాటు ఉండి, ఆ మొత్తం సంపదను వారు ప్రళయ దినపు శిక్షనుంచి తప్పించుకోవటానికి పరిహారంగా ఇవ్వదలచినా – అది వారినుండి స్వీకరింపజాలదు. వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.[71]

يُرِيدُونَ أَن يَخْرُجُوا مِنَ النَّارِ وَمَا هُم بِخَارِجِينَ
مِنْهَا ۖ وَلَهُمْ عَذَابٌ مُّقِيمٌ ﴿٣٧﴾

**37** వారు నరకాగ్ని నుంచి బయటపడా లని పరితపిస్తారు. కాని వారు దాన్నుంచి బయటికి రాలేరు. వారి కోసం శాశ్వత మైన శిక్ష ఉంటుంది.[72]

وَالسَّارِقُ وَالسَّارِقَةُ فَاقْطَعُوا أَيْدِيَهُمَا جَزَاءً بِمَا كَسَبَا
نَكَالًا مِّنَ اللَّهِ ۗ وَاللَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٣٨﴾

**38** దొంగతనం చేసినది – పురుషుడైనా, స్త్రీ అయినా – ఉభయుల చేతులూ నరకండి.[73] అది వారు చేసిన దానికి ప్రతిఫలం. అల్లాహ్ తరఫున విధించ బడిన శిక్ష. అల్లాహ్ సర్వాధిక్యుడు, వివేచనాశీలి కూడా.

71. హదీసులో ఇలా అనబడింది : ఒక నరకవాసిని నరకంలో నుంచి తీసి అతన్ని దైవసమక్షంలో హాజరుపరచటం జరుగుతుంది. "నీ నివాస స్థలం ఎలా ఉంది?" అని అల్లాహ్ అతన్ని అడుగుతాడు. "అత్యంత దుర్భరంగా ఉంది" అని అతను బదులిస్తాడు. "భూమి నిండిపోయేంత బంగారం పరిహారంగా యిచ్చి ఈ దుర్భర నివాసస్థలం నుంచి బయటపడటం నీకిష్టమేనా?" అని అల్లాహ్ మళ్లీ ప్రశ్నిస్తాడు. "ఇష్టమే" అని అతనంటాడు. అప్పుడు అల్లాహ్ ఇలా సమాధానమిస్తాడు – "నేను ప్రపంచంలో దీనికన్నా చాలా స్వల్పమైన దానిని నీనుండి కోరాను. కాని నువ్వు దాన్ని లక్ష్యపెట్టలేదు." మళ్లీ అతను నరకంలో పడవేయబడతాడు. (సహీహ్ ముస్లిం – సిఫతుల్ ఖియామ; సహీహ్ బుఖారీ – కితాబుర్రిఖాఖ్, కితాబుల్ అంబియా).

72. ఈ ఆయతు అవిశ్వాసులకు వర్తిస్తుంది. ఎందుకంటే విశ్వాసులు ఏదో ఒకనాడు – శిక్ష అనుభవించిన తరువాత – నరకంలో నుంచి తీయబడతారని హదీసులు చెబుతున్నాయి.

73. బాహ్యార్థగ్రాహులైన కొందరు ధర్మవేత్తలు దొంగతనం చిన్నదైనా పెద్దదైనా, అలాగే

**39** పాపం చేసిన తరువాత పశ్చాత్తాపం చెంది, తన నడవడికను సరిదిద్దుకున్న వాని వైపుకు అల్లాహ్ కారుణ్యంతో మరలుతాడు.[74] నిస్సందేహంగా అల్లాహ్ క్షమాభిక్షపెట్టేవాడు, కరుణించేవాడూను.

فَمَنْ تَابَ مِنْ بَعْدِ ظُلْمِهِ وَأَصْلَحَ فَإِنَّ اللَّهَ يَتُوبُ
عَلَيْهِ ۗ إِنَّ اللَّهَ غَفُورٌ رَحِيمٌ ﴿٣٩﴾

**40** ఆకాశాల మరియు భూమి యొక్క రాజ్యాధికారం అల్లాహ్‌దేనన్న సంగతి నీకు తెలియదా? ఆయన తాను తలచిన వారిని శిక్షిస్తాడు, తాను తలచిన వారిని క్షమిస్తాడు. అల్లాహ్ అన్నింటిపై తిరుగు లేని అధికారం కలవాడు.

أَلَمْ تَعْلَمْ أَنَّ اللَّهَ لَهُ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ يُعَذِّبُ
مَنْ يَشَاءُ وَيَغْفِرُ لِمَنْ يَشَاءُ ۗ وَاللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٤٠﴾

**41** ఓ ప్రవక్తా! అవిశ్వాసంలో ముందుకు దూసుకుపోయే వారిని చూసి నువ్వు దుఃఖించకు. తాము ముస్లిములమేనని వారు నోటితో పలికినా సరే – వాస్తవానికి వారి హృదయాలు విశ్వాసపూరితం కావు[75] (వాటిలో కాపట్యం ఉంది).

يَا أَيُّهَا الرَّسُولُ لَا يَحْزُنْكَ الَّذِينَ يُسَارِعُونَ فِي الْكُفْرِ
مِنَ الَّذِينَ قَالُوا آمَنَّا بِأَفْوَاهِهِمْ وَلَمْ تُؤْمِنْ قُلُوبُهُمْ ۛ

భద్రపరచబడిన వస్తువులను దొంగిలించినా లేక అభద్రంగా ఉన్న వస్తువులను దొంగిలించినా – దేనికయినా శిక్ష తప్పదని అభిప్రాయపడ్డారు. అయితే ఇతర ధర్మవేత్తలు దొంగతనం యొక్క పరిస్థితినీ, పరిమాణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తున్నారు. ఇక ఎంత సొమ్మును దొంగిలిస్తే ఈ శిక్ష విధించాలి? అన్న విషయంలో కూడా భేదాభిప్రాయం ఉంది. పావు దీనారుగానీ, మూడు దిర్హముల విలువకు సమానమైన దాన్ని గానీ దొంగిలిస్తే దొంగవానిచేతిని నరకవచ్చునీ, అంతకన్నా తక్కువ సొమ్మును దొంగిలించినపుడు హస్తఖండన శిక్ష విధించరాదనీ హదీసువేత్తలు అంటున్నారు. అదీగాక కొంతమంది అభిప్రాయపడినట్లు చేతుల్ని మొదలునుంచిగానీ, మోచేతుల వద్ద నుంచిగానీ కాకుండా మణికట్టు వద్దనుంచి మాత్రమే ఖండించాలి. (వివరాల కోసం హదీసు, ఫికహ్ గ్రంథాలనూ, ఖుర్ఆన్ వ్యాఖ్యానాలను అధ్యయనం చేయగలరు).

74. ఇక్కడ పశ్చాత్తాపం (తౌబా) అంటే భావం దైవసన్నిధిలో అంగీకరించబడే పశ్చాత్తాపం అన్నమాట! అంతేగాని దొంగతనమో, మరో అత్యాచారమో చేసి తాను పశ్చాత్తాపం చెందానని ప్రభుత్వానికి చెబితే సరిపోదు. శిక్షలు పశ్చాత్తాపం ద్వారా మాఫీ చేయబడవు.

وَمِنَ الَّذِينَ هَادُوا ۛ سَمَّٰعُونَ لِلْكَذِبِ سَمَّٰعُونَ لِقَوْمٍ آخَرِينَ لَمْ يَأْتُوكَ ۖ يُحَرِّفُونَ الْكَلِمَ مِنْ بَعْدِ مَوَاضِعِهِ ۖ يَقُولُونَ إِنْ أُوتِيتُمْ هَٰذَا فَخُذُوهُ وَإِنْ لَمْ تُؤْتَوْهُ فَاحْذَرُوا ۚ وَمَنْ يُرِدِ اللَّهُ فِتْنَتَهُ فَلَنْ تَمْلِكَ لَهُ مِنَ اللَّهِ شَيْئًا ۚ أُولَٰئِكَ الَّذِينَ لَمْ يُرِدِ اللَّهُ أَنْ يُطَهِّرَ قُلُوبَهُمْ ۚ لَهُمْ فِي الدُّنْيَا خِزْيٌ ۖ وَلَهُمْ فِي الْآخِرَةِ عَذَابٌ عَظِيمٌ ﴿٤١﴾

కాగా; యూదుల్లోని కొందరు తప్పుడు మాటలను ఆసక్తితో చెవియొగ్గి వింటారు. ఇంకా ఇంతవరకూ నీ వద్దకు రాని వారి కోసం గూఢచారులుగా వ్యవహరిస్తున్నారు. వారు పదాల అసలు సందర్భాన్ని విడిచిపెట్టి, వాటిని తారుమారు చేస్తారు. "మీకు ఈ ఆదేశమే గనక ఇవ్వబడితే దాన్ని స్వీకరించండి. ఈ ఆదేశం గనక లభించకపోతే దూరంగా ఉండండి" అని (ప్రజలకు) చెబుతారు.[76] అల్లాహ్ ఎవరినయినా వినాశాని (ఫిత్నా)కి లోను చేయదలిస్తే అల్లాహ్‌కు ప్రతిగా నీకు వారిపై ఏ అధికారం ఉండదు. అల్లాహ్ పరిశుద్ధ పరచదలచుకోలేనిది ఇటువంటి వారి హృదయాలనే. వారికి ఇహలోకంలోనూ పరాభవం ఉంటుంది, పరలోకంలో కూడా వారికి ఘోర శిక్ష తప్పదు.

75. అవిశ్వాసులు, ముష్రిక్కులు విశ్వసించి సన్మార్గం వైపుకు రాకపోవటం చూసి మహాప్రవక్త (సఅసం) తీవ్ర మనస్తాపానికి గురయ్యేవారు. ఈ పరిస్థితిని గమనించిన అల్లాహ్, కృంగిపోవలసిన అవసరం లేదనీ, ఇలాంటి మొండివారు విశ్వసించకపోయినంత మాత్రాన నీకు కలిగే నష్టం ఏమీలేదనీ, నీవు నా దృష్టిలో ఏమాత్రం నిందార్హుడవు కావు అని తన సందేశహరుణ్ణి ఓదారుస్తున్నాడు.

76. 41వ ఆయతు నుంచి 44వ ఆయతు వరకు – ఈ నాల్గు ఆయతుల అవతరణ వెనుక రెండు సంఘటనలు వివరించబడ్డాయి. 1. వివాహితులైన ఇద్దరు యూదులు వ్యభిచారానికి పాల్పడిన సంఘటన. యూదులు ఎలాగూ తమ గ్రంథమైన తౌరాతులో మార్పులు చేర్పులు చేసేశారు. అంతేకాదు, తమ గ్రంథంలోని ఎన్నో ఆజ్ఞలను వారు పాటించేవారు కాదు. అలాంటి ఆజ్ఞలలో ఒకటి శిలాశిక్ష. వివాహితులై ఉండి అక్రమ సంబంధానికి ఒడిగట్టిన వారిపై రాళ్లు రువ్వాలని వారి గ్రంథంలో ఉంది. కాని వారు ఆ శిక్షనుంచి తప్పించుకోవటానికి, ఆ వాక్యాన్ని దాచిపెట్టే ప్రయత్నం చేసేవారు. వ్యభిచారం చేసిన ఇద్దరు స్త్రీ పురుషులను దైవప్రవక్త (స) సమక్షంలో హాజరు

**42** వీరు చెవియొగ్గి అబద్ధాలు వినేవారు,[77] నిషిద్ధమైన సొమ్ము (హరాం) చాలా ఎక్కువగా తినేవారు. ఒకవేళ వారు (తమ గొడవలను) నీ వద్దకు తీసుకువస్తే, నీకిష్టముంటే వారి మధ్య తీర్పు చెప్పు, లేదంటే విముఖతను తెలుపు.

سَمّٰعُوْنَ لِلْكَذِبِ اَكّٰلُوْنَ لِلسُّحْتِ ۭ فَاِنْ جَاۗءُوْكَ فَاحْكُمْ
بَيْنَهُمْ اَوْ اَعْرِضْ عَنْهُمْ ۚ وَاِنْ تُعْرِضْ عَنْهُمْ فَلَنْ يَّضُرُّوْكَ

పరచేముందు యూదులు పరస్పరం సంప్రతించుకున్నారు – "మనం ముహమ్మద్ (స) వద్దకు వెళదాం. అయితే మనం సృష్టించుకున్న కొత్తచట్టం ప్రకారం కొరడా దెబ్బలు కొట్టే, ముఖానికి మసిపూసే శిక్ష విధిస్తే ఒప్పుకుందాం. ఒకవేళ రాళ్లు రువ్వమని తీర్పు యిస్తే మాత్రం నిరాకరిద్దాం" అని పథకం వేసుకున్నారు.

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (రజి) ఇలా అంటున్నారు – యూదులు దైవప్రవక్త (సఅసం) సన్నిధికి వచ్చారు. శిలా శిక్ష గురించి తౌరాతు ఏమంటోంది? అని దైవప్రవక్త (స) వారిని అడిగారు. వ్యభిచారం చేసిన వారికి కొరడా దెబ్బలు కొట్టాలనీ, బహిరంగంగా అవమానపరచాలనీ మా గ్రంథంలో ఉంది అని వారు చెప్పారు. అప్పుడు వెంటనే హజ్రత్ అబ్దుల్లా బిన్ సలామ్ (రజి) జోక్యం చేసుకుని, "మీరు చెప్పేది అబద్ధం. తౌరాతు గ్రంథంలో రాళ్లు రువ్వమని ఆదేశించబడింది. వెళ్ళి తౌరాతు తీసుకురండి" అని అన్నారు. వారు తౌరాతు తెచ్చి చదవసాగారు. రాళ్లు రువ్వే వాక్యం దగ్గరకు రాగానే దానిపై చేయిపెట్టి, దానికి ముందు వెనక ఉన్న వాక్యాలను చదవసాగారు. "ముందు అక్కడి నుంచి చెయ్యి తియ్యండి" అని అబ్దుల్లాహ్ బిన్ సలామ్ (రజి) పురమాయించారు. చెయ్యి ఎత్తారు. అక్కడ రాళ్లు రువ్వే ఆదేశం లిఖించబడి ఉంది. ఎట్టకేలకు వారు మహాప్రవక్త (సఅసం) చెప్పేది నిజం అని ఒప్పుకోవాల్సి వచ్చింది. తౌరాతు గ్రంథంలోని ఈ ఆజ్ఞననుసరించి వ్యభిచారం చేసిన ఆ యూద జంటకు శిలా శిక్ష విధించటం జరిగింది. (వివరాలకై సహీహైన్ ఇతర – హదీసు గ్రంథాలను – చూడగలరు).

2. రెండవ సంఘటన : యూదుల్లోని ఒక తెగ వారు తమను ఇతర యూద తెగలకన్నా ఉత్తములుగా, కులీనులుగా భావించేవారు. అందుచేత తమ తెగకు చెందిన వ్యక్తిని ఎవరయినా చంపితే రక్తపరిహారంగా నూరు వసఖ్‌లు చెల్లించాలనీ, ఇతర తెగలకు చెందిన వ్యక్తిని హత్యచేస్తే 50 వసఖ్‌లు యిస్తే సరిపోతుందని వారు నిర్ధారించారు. మహాప్రవక్త (సఅసం) మదీనాకు వచ్చిన తరువాత రక్తపరిహారంగా సగభాగం పుచ్చుకుంటున్న యూద తెగలలో చైతన్యం వచ్చింది. తాము ఇక మీదట నూరు వసఖ్‌ల రక్తపరిహారం చెల్లించబోమని వారంతా తెగేసి చెప్పారు. యూద తెగల మధ్య ఈ వ్యవహారంపై రగడ మొదలయింది. పరస్పరం వారు కత్తులు దూసుకోవడానికి

شَيْـًٔا ۖ وَإِنْ حَكَمْتَ فَاحْكُم بَيْنَهُم بِالْقِسْطِ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُقْسِطِينَ ﴿٤٢﴾

ఒకవేళ నువ్వు వారినుంచి ముఖం త్రిప్పుకున్నా వారు నీకెలాంటి హానీ కలిగించలేరు. ఒకవేళ నువ్వు (వారి వ్యవహారాలపై), తీర్పు చెబితే వారిమధ్య న్యాయసమ్మతంగా తీర్పు చెప్పు. నిస్సందేహంగా అల్లాహ్ న్యాయశీలురను ప్రేమిస్తాడు.

وَكَيْفَ يُحَكِّمُونَكَ وَعِندَهُمُ التَّوْرَاةُ فِيهَا حُكْمُ اللَّهِ ثُمَّ يَتَوَلَّوْنَ مِن بَعْدِ ذَٰلِكَ ۚ وَمَا أُولَٰئِكَ بِالْمُؤْمِنِينَ ﴿٤٣﴾

**43** దైవాదేశాలు పొందుపరచబడి వున్న తౌరాతు గ్రంథం తమ వద్ద ఉన్నప్పటికీ వారు నిన్ను ఎట్లా న్యాయనిర్ణేతగా చేసుకుంటున్నారు? (ఇది ఆశ్చర్యకరం కదూ?!) ఆ తరువాత మళ్ళీ తిరిగిపోతున్నారు. యదార్థమేమిటంటే వారసలు విశ్వాసులే కారు.

إِنَّا أَنزَلْنَا التَّوْرَاةَ فِيهَا هُدًى وَنُورٌ ۚ يَحْكُمُ بِهَا

**44** మేము తౌరాతు గ్రంథాన్ని అవతరింపజేశాము. అందులో మార్గదర్శకత్వము, జ్యోతీ ఉన్నాయి. ఈ తౌరాతు ఆధారంగానే

సిద్ధమయ్యారు. అంతలోనే వారిలోని కొందరు విజ్ఞులు వారిని దైవప్రవక్త (సఅసం) వద్దకు తీసుకువచ్చారు. ఆ సందర్భంగానే ఈ ఆయతులు అవతరించాయి. వీటిలోని ఒక ఆయతులో ఖిసాస్ (రక్త పరిహారం) గురించి ఆదేశించబడింది. ఖిసాస్ అందరికీ సమానంగా వర్తిస్తుందని కూడా స్పష్టం చేయబడింది. (ఈ ఉల్లేఖనం ముస్నదె అహ్మద్‌లో ఉంది. దీని ప్రామాణికతను షేఖ్ అహ్మద్ షాకిర్ ధృవీకరించారు. ముస్నదె అహ్మద్ – సంపుటి :1, హదీసు నెంబరు: 2212). ఒకే సమయంలో ఈ రెండు సంఘటనలు జరిగి ఈ ఆయతుల అవతరణకు దోహదపడి ఉండవచ్చని ఇమామ్ ఇబ్నె కసీర్ భావిస్తున్నారు (ఇబ్నె కసీర్).

77. అరబీలో **'సమ్మాఊన్'** అని ఉంది. సమ్మాఊన్ అంటే అదేపనిగా వినేవారు అన్నమాట! దీనికి రెండు అర్థాలు కావచ్చు: గూఢచార కార్యకలాపాలు నిర్వహించటానికి ప్రతి చిన్న విషయంలోనూ తలదూర్చటం, నక్కి నక్కి వినటం లేదా ఇతరుల మాటల్ని వినటానికి, స్వీకరించటానికి చెవులు రిక్కించి మరీ వినటం. కొంతమంది వ్యాఖ్యాతలు మొదటి అర్థాన్ని తీసుకోగా, మరి కొందరు రెండవ అర్థాన్ని తీసుకున్నారు.

النَّبِيُّوْنَ الَّذِيْنَ اَسْلَمُوْا لِلَّذِيْنَ هَادُوْا وَالرَّبّٰنِيُّوْنَ
وَالْاَحْبَارُ بِمَا اسْتُحْفِظُوْا مِنْ كِتٰبِ اللّٰهِ وَكَانُوْا
عَلَيْهِ شُهَدَآءَ ۚ فَلَا تَخْشَوُا النَّاسَ وَاخْشَوْنِ وَلَا تَشْتَرُوْا
بِاٰيٰتِيْ ثَمَنًا قَلِيْلًا ۗ وَمَنْ لَّمْ يَحْكُمْ بِمَآ اَنْزَلَ اللّٰهُ
فَاُولٰٓئِكَ هُمُ الْكٰفِرُوْنَ ﴿٤٤﴾

ముస్లిములైన ప్రవక్తలు,[78] రబ్బానీలు, ధర్మవేత్తలు యూదుల[79] సమస్యలను పరిష్కరించేవారు. ఎందుకంటే దేవుని ఈ గ్రంథాన్ని రక్షించవలసిందిగా వారికి ఆజ్ఞాపించటం జరిగింది.[80] దీనికి వారు సాక్షులుగా ఉండేవారు.[81] కాబట్టి మీరు మనుషులకు భయపడకండి. నాకు మాత్రమే భయపడండి. నా వాక్యాలను కొద్దిపాటి వెలకు అమ్ముకోకండి.[82] ఎవరు

78. అరబీలో **అస్లమూ** అని అనబడింది. ఇది దైవప్రవక్తల ప్రధాన సుగుణం. వారు ఎల్లప్పుడూ దైవవిధేయులుగా – ముస్లిములుగా – ఉంటారు. అంతిమ దైవప్రవక్త అయిన ముహమ్మద్ (సఅసం) ఇస్తున్న సందేశం కూడా కొత్త సందేశం కాదు. అది కూడా మునుపటి ప్రవక్తలు అందజేసిన దైవవిధేయతా (ఇస్లాం) సందేశమే. అంటే దైవప్రవక్తలందరి మౌలిక సందేశం ఒక్కటే – "అంటే ఒక్కడైన దేవుణ్ణి ఆరాధించాలి, ఆరాధనలో, దాస్యంలో ఆయనకు భాగస్వాములుగా ఇతరులను కల్పించకూడదు." ఏ దైవప్రవక్త అయినా మౌలికంగా అన్నిటికన్నా ముందు చెప్పింది ఇదే. అదే ఏకదైవారాధనా సందేశం! "(ఓ ప్రవక్తా!) మేము నీకు పూర్వం ఏ ప్రవక్తను పంపినా, అతనికి వహీ ద్వారా 'నేను తప్ప మరో ఆరాధ్యదైవం లేదు. కనుక మీరు నా దాస్యమే చేయండి' అనే విషయాన్ని తెలియజేశాము". ఇదే దివ్య ఖుర్ఆన్‌లో 'అద్దీన్'గా కూడా వ్యవహరించబడింది. "(షర్అ లకుమ్ మినద్దీని .....) ఆయన నూహ్ ప్రవక్తకు ఆజ్ఞాపించిన ధర్మాన్నే నీకు కూడా నిర్ణయించాడు" (షూరా సూరాలోని 13వ వచనం).

79. అంటే యూదుల మధ్య తలెత్తే వివాదాలపై తీర్పులు అని భావం.

80. తరువాతి కాలంలో యూదపండితులు ప్రక్షిప్తాలకు పాల్పడినట్లుగా ప్రథమ శ్రేణి విద్వాంసులు, తొలికాలపు సజ్జనులు తౌరాతు గ్రంథంలో ఎలాంటి ప్రక్షిప్తాలకు పూనుకోలేదు. వారు దైవాజ్ఞకు కట్టుబడి మసలుకుంటూ, తౌరాతు గ్రంథాన్ని కాపాడేవారు.

81. అంటే ఈ గ్రంథం ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా ఉండేది. ఎందుకంటే ఇది దేవుని తరఫున పంపబడిన గ్రంథం.

82. అంటే ప్రజల ఒత్తిడికి లోనై, వారికి భయపడి తౌరాతు గ్రంథంలోని సిసలైన, నికార్సయిన ఆదేశాలను కనుమరుగు చేసే ప్రయత్నం చేయకండి. స్వల్ప లాభాల కోసం, స్వార్థంతో దైవసూక్తులను మార్చివేయకండి.

అల్లాహ్ అవతరింపజేసిన వహీ ప్రకారం తీర్పు చెయ్యరో వారే (కరడుగట్టిన) అవిశ్వాసులు.[83]

وَكَتَبْنَا عَلَيْهِمْ فِيهَا أَنَّ النَّفْسَ بِالنَّفْسِ وَالْعَيْنَ بِالْعَيْنِ وَالْأَنفَ بِالْأَنفِ وَالْأُذُنَ بِالْأُذُنِ وَالسِّنَّ بِالسِّنِّ وَالْجُرُوحَ قِصَاصٌ ۚ فَمَن تَصَدَّقَ بِهِ فَهُوَ كَفَّارَةٌ لَّهُ ۚ وَمَن لَّمْ يَحْكُم بِمَا أَنزَلَ اللَّهُ فَأُولَٰئِكَ هُمُ الظَّالِمُونَ ﴿٤٥﴾

**45** మేము తౌరాతు గ్రంథంలో యూదుల కోసం ఒక శాసనాన్ని లిఖించాము: (దీని ప్రకారం) ప్రాణానికి బదులు ప్రాణం, కన్నుకు బదులు కన్ను, ముక్కుకు బదులు ముక్కు, చెవికి బదులు చెవి, పంటికి బదులు పన్ను. అలాగే కొన్ని ప్రత్యేక గాయాల కోసం కూడా (సరిసమానంగా) ప్రతీకారం ఉంది.[84] కాని ఎవరయినా క్షమాభిక్ష పెడితే అది అతని పాలిట పరిహారం (కప్ఫారా) అవుతుంది. అల్లాహ్ అవతరింపజేసిన దానికనుగుణంగా తీర్పు ఇవ్వనివారే దుర్మార్గులు.[85]

83. దైవాజ్ఞలు, దైవ శాసనాలు మునుపటి నుంచే మీవద్ద ఉండగా అసలు మీరు మిథ్యా భావాలకు ఎలా లొంగిపోయారు? అవిశ్వాసుల పట్ల ఎలా రాజీపడిపోయారు?

84. తౌరాతు గ్రంథంలో ప్రాణానికి బదులు ప్రాణం, గాయానికి బదులు గాయం అని నిర్ధారించబడి ఉండగా యూదుల్లోని ఒక తెగవారు (బనూ నజీర్) మరో తెగవారి (బనూ ఖురైజ) పట్ల తద్భిన్నంగా వ్యవహరించటం, రక్త పరిహారం విషయంలో న్యాయాన్ని వీడటం వారి దివాలాకోరుతనానికి ప్రబల నిదర్శనం.

85. అంటే యూదుల్లోని ఏ తెగవారైతే ఈ రకమయిన తీర్పుచేశారో అది దైవాజ్ఞకు విరుద్ధమైంది. ఈ విధంగా వారు దైవవాక్యాలతో చెలగాటమాడి అన్యాయానికి ఒడిగట్టారు. కాబట్టి దైవాదేశాలను యధాతథంగా అవలంబించటం వినా మనిషికి మార్గాంతరం లేదు. వాటికనుగుణంగానే అతను నిర్ణయాలు గైకొనాలి. జీవితంలోని అన్ని వ్యవహారాలలోనూ అతను వాటి నుంచి మార్గదర్శకత్వం పొందాలి. ఒకవేళ అతను అలా చేయకపోతే దైవదర్బారులో అన్యాయపరుడుగా ఖరారవుతాడు. పాపాత్ముడుగా పరిగణించబడతాడు. అవిశ్వాసిగా భావించబడతాడు. ఇలాంటి వారికోసం అల్లాహ్ ఈ మూడు పదాలను ఉపయోగించి తన ఆగ్రహాన్ని, అసమ్మతిని వ్యక్తపరిచాడు. ఇంత స్పష్టంగా తెలిపిన మీదట కూడా మనిషి తన మనోవాంఛలను అనుసరిస్తే, స్వకల్పిత చట్టాలను అవలంబిస్తే అతనికన్నా దురదృష్టవంతుడు ఇంకెవడుంటాడు?

وَقَفَّيْنَا عَلَىٰٓ اٰثَارِهِمْ بِعِيْسَى ابْنِ مَرْيَمَ مُصَدِّقًا لِّمَا بَيْنَ
يَدَيْهِ مِنَ التَّوْرٰىةِ ۪ وَاٰتَيْنٰهُ الْاِنْجِيْلَ فِيْهِ هُدًى وَّنُوْرٌ ۙ وَّ
مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ التَّوْرٰىةِ وَهُدًى وَّمَوْعِظَةً
لِّلْمُتَّقِيْنَ ۭ﴿٤٦﴾

**46** ఆ ప్రవక్తల తరువాత మేము మర్యమ్ కుమారుడగు ఈసాను పంపాము. ఆయన తనకు పూర్వం వచ్చిన తౌరాతు గ్రంథాన్ని సత్యమని ధృవీకరించేవాడు. మేమతనికి ఇంజీలు గ్రంథాన్ని వొసగాము.[86] అందులో మార్గదర్శకత్వమూ, జ్యోతీ ఉండేవి. అది తనకు ముందున్న తౌరాతు గ్రంథాన్ని ధృవీకరించేది. అంతేకాదు, అది దైవభీతి కలవారికి ఆసాంతం మార్గదర్శిని మరియు హితబోధిని కూడా.[87]

**గమనార్హ విషయం :** ఈ ఆయతుల సందర్భంగా ఇస్లామీయ సైద్ధాంతిక పండితులు (ఉలమాయె ఉసూలియ్యీన్) ఇలా రాశారు : వెనుకటి షరీయతులోని ఆదేశాన్ని గనక దేవుడు యధాతథంగా (రద్దు చేయకుండా) ఉంచినట్లయితే, దాన్ని అమలుపరచవలసిన బాధ్యత మనపై కూడా ఉంటుంది. ఈ ఆయతులోని ఆజ్ఞ రద్దు కాలేదు. కాబట్టి ఇది కూడా ఇస్లామీయ షరీయతులో అంతర్భాగమే. హదీసుల ద్వారా కూడా ఈ విషయానికి సమర్థన లభిస్తోంది (ఈ అంశంపై మరిన్ని వివరాల్లోకి పోదలచుకున్నవారు ఫత్‌హుల్ బారీ, నైలుల్ ఔతార్ గ్రంథాలను చూడగలరు).

86. అంటే దైవప్రవక్త ఈసా (అలైహిస్సలాం) గారికి, ఆయనకు మునుపు వచ్చిన ప్రవక్తలకు మధ్య ఎక్కువ అంతరం లేదు. తనకు ముందు పంపబడిన తౌరాతు గ్రంథాన్ని ఈసా (ఏసుక్రీస్తు) ప్రవక్త ధృవీకరించారు, దాన్ని ఆయన అసత్యమని కొట్టిపారేయలేదు. దీనిద్వారా ఆయన సత్యవంతుడైన ప్రవక్త అనీ, మూసాను పంపిన దేవుడే ఆయన్ని కూడా పంపాడని రుజువవుతున్నది. అయినప్పటికీ యూదులు హజ్రత్ ఈసాను ధిక్కరించటమేగాక, ఆయన్ని అవమానపర్చారు. ధర్మభ్రష్టుడని కూడా గోలచేశారు.

87. అంటే ఒకప్పుడు తౌరాతు గ్రంథం ఏ విధంగా ప్రజలకు మార్గదర్శకత్వంగా ఉండేదో అదేవిధంగా ఇప్పుడు ఇంజీలు మానవాళికి మార్గదర్శిగా, హితోపదేశంగా ఉంటుంది అని భావం. మరి అలాగే దివ్య ఖుర్ఆన్ అవతరించిన తరువాత తౌరాతు, ఇంజీలుతో పాటు ఇతర ఆకాశ గ్రంథాల ఆదేశాలన్నీ రద్దయి పోయాయి. ఇప్పుడు సన్మార్గానికి, ముక్తికి ఏకైక సాధనం దివ్య ఖుర్ఆన్ మాత్రమే. ఈ గ్రంథంతో అల్లాహ్ తన ఆకాశ గ్రంథాల అవతరణను పరిసమాప్తం చేశాడు. ప్రళయదినం వరకూ జన్మించబోయే మానవులందరికీ ఈ గ్రంథమే మార్గదర్శకం మరియు మోక్షప్రదాయిని అన్న ప్రకటన కూడా ఈ మాటల్లో ఇమిడి ఉంది. దీనిపట్ల చికాకు చెందినవాడు,

**47** ఇంజీలు గ్రంథం గలవారు కూడా, అల్లాహ్ ఇంజీలులో అవతరింపజేసిన దానికనుగుణంగానే తీర్పు చెయ్యాలి.[88] అల్లాహ్ అవతరింపజేసిన దాని ప్రకారం తీర్పుచెయ్యని వారే పాపాత్ములు.

وَلْيَحْكُمْ أَهْلُ الْإِنجِيلِ بِمَا أَنزَلَ اللَّهُ فِيهِ ۚ وَمَن لَّمْ يَحْكُم بِمَا
أَنزَلَ اللَّهُ فَأُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ﴿٤٧﴾

**48** ఇంకా (ఓ ప్రవక్తా!) మేము నీ వైపుకు ఈ గ్రంథాన్ని సత్యసమేతంగా అవతరింపజేశాము. అది తనకన్నా ముందు వచ్చిన గ్రంథాలను సత్యమని ధృవీకరిస్తుంది, వాటిని పరిరక్షిస్తుంది.[89] కాబట్టి నువ్వు

وَأَنزَلْنَا إِلَيْكَ الْكِتَابَ بِالْحَقِّ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ
الْكِتَابِ وَمُهَيْمِنًا عَلَيْهِ ۖ فَاحْكُم بَيْنَهُم بِمَا أَنزَلَ اللَّهُ ۖ
وَلَا تَتَّبِعْ أَهْوَاءَهُمْ عَمَّا جَاءَكَ مِنَ الْحَقِّ ۚ لِكُلٍّ جَعَلْنَا

---

నుదురు చిట్లించినవాడు ఎల్లప్పుడూ అసంతృప్తికి లోనై ఉంటాడు. దీంతో సంబంధాన్ని త్రెంచుకున్నవాడు వైఫల్యాలను చవిచూస్తూ ఉంటాడు. దీన్నిబట్టి అర్థమయ్యేదేమిటంటే "అన్ని మతాలు ఒక్కటే" అన్న తత్వం సరైంది కాదు. సత్యం ఎప్పుడూ ఒక్కటే, అనేకం కాదు. సత్యం మినహా మిగతావన్నీ మిథ్యే. తౌరాతు తన కాలంలో సత్యగ్రంథంగా ఉండేది. ఆ తరువాత ఇంజీలు గ్రంథం తన కాలంలో సత్య గ్రంథంగా, జ్యోతిగా అలరారింది. ఇంజీలు అవతరించిన మీదట తౌరాతు ప్రకారం ఆచరించటం అధర్మం. అలాగే ఖుర్‌ఆన్ అవతరించిన తరువాత ఇంజీలు గ్రంథం రద్దయింది. కాబట్టి ఇప్పుడు ఇంజీలు ప్రకారం ఆచరించటం అధర్మం. ఇప్పుడు దివ్య ఖుర్‌ఆన్ ఒక్కటే ప్రపంచంలో దేవుని అంతిమ గ్రంథం. యావత్తు ప్రపంచానికీ, సమస్త మానవాళికీ మార్గదర్శక గ్రంథం! ఆచరణ యోగ్యమైన గ్రంథం!! కాబట్టి ఈ అంతిమ దైవగ్రంథాన్ని విశ్వసించనంతరకూ, అంతిమ దైవప్రవక్తగా ముహమ్మద్ (స) ను అంగీకరించనంతవరకూ మోక్షం లభించదు. మరింత వివరణ కోసం బఖరా సూరాలోని 62వ ఆయతుకు వ్యాఖ్యానం కూడా చూడండి.

88. ఇంజీలు గ్రంథానికి సంబంధించిన ఈ ఆజ్ఞ దైవప్రవక్త ఈసా (ఏసుక్రీస్తు) అలైహిస్సలాం దైవదౌత్యం కొనసాగినంత కాలం వరకూ ఉండింది. అంతిమ దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రభవనంతో ఈసా (అలైహిస్సలాం) దైవదౌత్యకాలం కూడా సమాప్తమయింది. ఇంజీలు గ్రంథానుసరణ కూడా రద్దయింది. ఆనాటి నుంచీ ముహమ్మద్ (సఅసం) ప్రవక్తను విశ్వసించి, దివ్యఖుర్‌ఆన్ గ్రంథాన్ని అనుసరించే వారే విశ్వాసులు (మోమిన్లు)గా వ్యవహరించబడతారు.

89. ప్రతి ఆకాశ గ్రంథం తనకన్నా ముందు అవతరించిన గ్రంథాన్ని సత్యమని ధృవీకరిస్తుంది. దివ్య ఖుర్‌ఆన్ సయితం తనకన్నా ముందు అవతరించిన ఆకాశ

مِنكُمْ شِرْعَةً وَمِنْهَاجًا وَلَوْ شَاءَ اللَّهُ لَجَعَلَكُمْ أُمَّةً
وَاحِدَةً وَلَٰكِن لِّيَبْلُوَكُمْ فِي مَا آتَاكُمْ فَاسْتَبِقُوا

వారి పరస్పర వ్యవహారాలపై అల్లాహ్ అవతరింపజేసిన ఈ గ్రంథానికను గుణంగానే తీర్పు చెయ్యి.[90] నీ వద్దకు వచ్చిన ఈ సత్యాన్ని వీడి, వారి మనో వాంఛలను అనుసరించకు.[91] మీలో ప్రతి ఒక్కరి కోసం మేము ఒక విధానాన్ని, మార్గాన్నీ నిర్ధారించాము.[92] అల్లాహ్‌యే

గ్రంథాలను ధృవపరచింది. దీన్నిబట్టి విదితమయ్యేదేమిటంటే ఆ గ్రంథాలు నిజంగా దైవగ్రంథాలే. అయితే దివ్య ఖుర్‌ఆన్ పూర్వపు గ్రంథాలను కేవలం ధృవీకరించటంతోనే ఆగక వాటిని పరిరక్షించేది (ముహైమిన్)గా, వాటికి సాక్షిగా, అమానతుదారుగా, అధికారిగా ఖరారు చేయబడింది. అంటే పూర్వపు గ్రంథాలు ప్రక్షిప్తాలకు, మార్పులు చేర్పులకు లోనవటం వల్ల ఇప్పుడు ఖుర్‌ఆన్ చేసే తీర్పు తుది తీర్పుగా ఉంటుంది. ఖుర్‌ఆన్ దేన్ని ప్రామాణికంగా ఖరారు చేస్తుందో అదే ప్రామాణికమైంది. ఖుర్‌ఆన్ దేన్ని మిథ్యగా ఖరారు చేస్తుందో అదే మిథ్య.

90. ఇంతకు ముందు 42వ ఆయతులో ముహమ్మద్ (సఅసం) నుద్దేశ్యించి, 'నీవు వారి వ్యవహారాలను నీకిష్టముంటే పరిష్కరించు, లేకుంటే లేదు' అని అనబడింది. అయితే ఇప్పుడు దాని స్థానంలో సరికొత్తగా ఆదేశించబడింది – 'వారి పరస్పర వ్యవహారాలను ఈ (ఖుర్‌ఆన్) గ్రంథానికనుగుణంగానే పరిష్కరించు' అని!

91. వాస్తవానికి ఇది 'ఉమ్మత్'కు చేయబడుతున్న ఉపదేశం. సత్యాసత్యాలను, ధర్మాధర్మాలను వేరుపరచే మార్గదర్శక గ్రంథం మీమధ్య ఉండగా, మీరు మీ మనోవాంఛల కనుగుణంగా మీ వ్యవహారాలను పరిష్కరించుకోవటం, స్వకల్పిత శాసనాలకు, అభిప్రాయాలకు తలొగ్గి తదనుగుణంగా తీర్పులు చెప్పటం అపమార్గమని చెప్పబడింది. ఒక ప్రవక్తకే ఇలాంటి నిర్ణయం గైకొనే అనుమతి లేనపుడు సామాన్య మానవులకు ఎలా ఉంటుంది?

92. అంటే వెనుకటి షరీఅతులు (ధర్మశాస్త్రాలు) అని భావం. వాటి మధ్య కొన్ని పాక్షిక విషయాలలో అభిప్రాయ భేదాలుండేవి. ఒక షరీయతులో హరామ్ (అధర్మం)గా ఉండే కొన్ని విషయాలు, మరొక షరీయతులో హలాల్ (ధర్మసమ్మతం)గా ఉండేవి. ఒక విషయం ఒక షరీయతులో దృఢం (Rigid)గా ఉండగా, అదే విషయం మరో షరీయతులో అదృఢం (Flexible)గా ఉండేది. అయితే మౌలికంగా అందరి ధర్మం మాత్రం ఒక్కటే – అదే దేవుని ఏకత్వంతో కూడుకున్న ధర్మం. ఈ రకంగా దైవప్రవక్తలందరి సందేశం ఒక్కటే! ఈ విషయమే ఒక హదీసులో ఇలా వివరించ

الْخَيْرٰتِ اِلَى اللّٰهِ مَرْجِعُكُمْ جَمِيْعًا فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ﴿٤٨﴾

గనక తలిస్తే మీ అందరినీ ఒకే సమాజంగా చేసి ఉండేవాడు. అయితే మీకు వొసగబడిన దానిలో మిమ్మల్ని పరీక్షించాలన్నది ఆయన అభిలాష.[93] కాబట్టి మీరు సత్కార్యాలు చేయటంలో త్వరపడండి. మీరంతా మరలిపోవలసింది అల్లాహ్ వైపుకే. ఆ తరువాత ఆయన, మీరు పరస్పరం విభేదించుకునే విషయాల గురించి మీకు (తనతీర్పు) తెలియజేస్తాడు.

وَاَنِ احْكُمْ بَيْنَهُمْ بِمَآ اَنْزَلَ اللّٰهُ وَلَا تَتَّبِعْ اَهْوَآءَهُمْ وَاحْذَرْهُمْ اَنْ يَّفْتِنُوْكَ عَنْ بَعْضِ مَآ اَنْزَلَ اللّٰهُ اِلَيْكَ فَاِنْ تَوَلَّوْا فَاعْلَمْ اَنَّمَا يُرِيْدُ اللّٰهُ اَنْ يُّصِيْبَهُمْ بِبَعْضِ ذُنُوْبِهِمْ وَاِنَّ كَثِيْرًا مِّنَ النَّاسِ لَفٰسِقُوْنَ ﴿٤٩﴾

**49** (ఓ ప్రవక్తా!) అల్లాహ్ అవతరింపజేసిన దానికనుగుణంగానే నీవు వారి మధ్య తీర్పు చేయి. వాళ్ళ కోరికలను ఎంతమాత్రం అనుసరించకు. అల్లాహ్ నీ వైపుకు అవతరింపజేసిన ఏదేని ఆజ్ఞ విషయంలో వారు నిన్ను ప్రక్కదారి పట్టించకుండా నీవు చాలా అప్రమత్తంగా ఉండు. ఒకవేళ వారు విముఖత చూపితే, వారు ఒడిగట్టిన కొన్ని పాపాలకుగాను వారికి శిక్ష విధించాలన్నదే అల్లాహ్ సంకల్పం అని తెలుసుకో. ప్రజల్లో చాలామంది అవిధేయులే ఉంటారు.

---

బడింది – "దైవప్రవక్తల సమూహానికి చెందిన మేము అల్లాతీ (సవతి) సోదరులం. మా అందరి ధర్మం ఒక్కటే" అని మహాప్రవక్త (సఅసం) వారు సెలవిచ్చారు (సహీహ్ బుఖారీ). అల్లాతీ సోదరులంటే ఒకే తండ్రికి పుట్టిన బిడ్డలు. కాని వారి తల్లులు మాత్రం వేరు. దీనర్థం ఏమిటంటే వారందరూ తెచ్చిన ధర్మం మాత్రం ఒక్కటే గాని, వారికి ఇవ్వబడిన షరీయతులు మాత్రం వేర్వేరు. అయితే ముహమ్మద్ (సఅసం) వారు ప్రవేశపెట్టిన షరీయతు తరువాత మునుపటి షరీయతులన్నీ రద్దయినాయి. ఇప్పుడు దీన్ (ధర్మం)తో పాటు షరీయతు కూడా ఒక్కటే.

93. అంటే దివ్య ఖుర్ఆన్ అవతరించిన తరువాత మానవ సాఫల్యం దీనితోనే ముడిపడి ఉన్నప్పటికీ, మోక్షమార్గాన్ని అవలంబించే విషయంలో దేవుడు మనుషులపై ఎలాంటి నిర్బంధం, బలవంతం పెట్టలేదు. ఆయనే గనక తలిస్తే బలవంతంగా అందరూ

**50** ఏమిటీ, వారు మళ్ళీ అజ్ఞాన (కాల)పు తీర్పు కోరుతున్నారా?[94] నమ్మకం గల వారికోసం అల్లాహ్ కన్నా ఉత్తమ తీర్పు ఇవ్వగల వాడెవడుంటాడు?[95]

أَفَحُكْمَ الْجَاهِلِيَّةِ يَبْغُونَ ۚ وَمَنْ أَحْسَنُ مِنَ اللَّهِ حُكْمًا لِّقَوْمٍ يُوقِنُونَ ﴿٥٠﴾

**51** ఓ విశ్వసించిన వారలారా! యూదులను, నసారాను (అంటే క్రైస్తవులను) స్నేహితులుగా చేసుకోకండి.[96] వారు ఒండొకరికి స్నేహితులు.[97] మీలో

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّخِذُوا الْيَهُودَ وَالنَّصَارَىٰ أَوْلِيَاءَ

తనముందు తలవంచేలా చేసుకునేవాడే. కాని ఆయన గనక అలాచేస్తే 'మిమ్మల్ని పరీక్షించాలి' అన్న ఉద్దేశం నెరవేరదు. సత్యాసత్యాలను, ధర్మాధర్మాలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉండి కూడా, ఎవరు సన్మార్గాన్ని ఎన్నుకుంటారో పరీక్షించాలనే ఆయన ఈ స్వేచ్ఛను వొసగాడు.

94. ఇప్పుడు ఖుర్ఆన్ మరియు ఇస్లాంలు మినహా మిగిలినదంతా అజ్ఞానమే కదా! అయినాసరే వీళ్లు జ్యోతినీ, సన్మార్గాన్ని (ఇస్లాంను) కాదని అజ్ఞానాంధకారం వైపుకే పోవాలనుకుంటున్నారా? అజ్ఞాన కాలం నాటి వ్యవస్థ ఎంత దారుణమైనదో చెప్పి, దానిపట్ల ఏవగింపును కలిగించటానికి ఈ విధంగా చెప్పబడింది. "అల్లాహ్ నీపై అవతరింపజేసిన దానికనుగుణంగా నువ్వు యిచ్చే తీర్పులపై వీరు విముఖత చూపుతున్నారు, వీపు తిప్పుకుంటున్నారు. అజ్ఞానకాలం నాటి పద్ధతులను అన్వేషిస్తున్నారు" (ఫత్‌హుల్ ఖదీర్).

95. హదీసులో ఇలా ఉంది : "ఇస్లాంలోకి వచ్చి అజ్ఞాన కాలపు పద్ధతులను అన్వేషించే వారినీ, అన్యాయంగా ఒకరిని చంపాలనుకునే వారిని అల్లాహ్ అందరికన్నా ఎక్కువగా అసహ్యించుకుంటాడు" అని మహాప్రవక్త (స) ప్రవచించారు (సహీహ్ బుఖారీ: కితాబుద్దియాత్).

96. యూదులను, క్రైస్తవులను స్నేహితులుగా చేసుకోవటంగానీ, కీలక వ్యవహారాలలో వారిని ఆంతరంగికులుగా చేసుకోవటంగానీ తగదు. ఎందుకంటే వారు ఇస్లాంకు, ముస్లిములకు శత్రువులు. వారితో స్నేహం చేయటం ఎంత తీవ్రమయిన విషయం అంటే ఎవరయినా ముస్లింలలో ఆ పనికి ఒడిగడితే అతను కూడా వారికి చెందినవాడు గానే జమకట్టబడతాడు (మరిన్ని వివరాల కోసం ఆలి ఇమ్రాన్ సూరాలోని 28వ ఆయతు, 118వ ఆయతుకు వివరణ చూడండి).

97. దివ్య ఖుర్ఆన్ నిర్ద్వంద్వంగా, సూటిగా చెప్పిన ఈ యదార్థాన్ని నేడు ఎవరయినా ప్రపంచంలో గమనించవచ్చు. యూదులు – క్రైస్తవులు సైద్ధాంతికంగా, విశ్వాసపరంగా

بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ ۚ وَمَن يَتَوَلَّهُم مِّنكُمْ فَإِنَّهُ مِنْهُمْ ۗ
إِنَّ اللَّهَ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ﴿٥١﴾

ఎవరయినాసరే వారితో చెలిమిచేస్తే అతడు కూడా వారిలో ఒకడుగానే భావించ బడతాడు. నిశ్చయంగా దుర్మార్గులకు అల్లాహ్ సన్మార్గం చూపడు.[98]

فَتَرَى الَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ يُسَارِعُونَ فِيهِمْ
يَقُولُونَ نَخْشَىٰ أَن تُصِيبَنَا دَائِرَةٌ ۚ فَعَسَى اللَّهُ أَن يَأْتِيَ
بِالْفَتْحِ أَوْ أَمْرٍ مِّنْ عِندِهِ فَيُصْبِحُوا عَلَىٰ مَا أَسَرُّوا
فِي أَنفُسِهِمْ نَادِمِينَ ﴿٥٢﴾

**52** మరి హృదయాలలో (కాపట్య) రోగం[99] ఉన్నవారు పదేపదే వారి వైపుకు పరుగెత్తటం నీవు చూస్తావు. అంతేకాదు, "మాపై ఏ ఆపద వచ్చిపడుతుందోనని మేము భయపడుతున్నాము"[100] అని వారంటారు. అయితే త్వరలోనే అల్లాహ్ విజయాన్ని చేకూర్చవచ్చు[101] లేక తన వద్ద నుంచి దేన్నయినా అనుగ్రహించవచ్చు[102] అప్పుడు వారు తమ ఆంతర్యాల్లో దాచి పెట్టిన విషయాలపై పశ్చాత్తాప పడతారు.

పరస్పరం ఎంతగానో విభేదించుకున్నప్పటికీ, ఒండొకరిని చూసి అసూయచెందిన ప్పటికీ ఇస్లాం మరియు ముస్లిముల దగ్గరకొచ్చేసరికి వారంతా ఏకమైపోతారు. ముస్లిములకు వ్యతిరేకంగా ఒకరింకొకరికి సహకరించుకుంటారు.

98. ఈ ఆయతుల పూర్వరంగం గురించి ఇలా చెప్పబడుతుంది : హజ్రత్ ఉబాదా బిన్ సామిత్ (రజి), కపటుల నాయకుడైన అబ్దుల్లా బిన్ ఉబై – ఇరువురూ అజ్ఞానకాలం నుంచే యూదులకు మిత్రులుగా, సహాయకులుగా ఉంటూ వచ్చేవారు. బద్ర్ యుద్ధంలో ముస్లింలకు విజయం వరించటంతో అబ్దుల్లా బిన్ ఉబై కూడా ఇస్లాంను స్వీకరిస్తున్నట్టు ప్రకటించాడు. ఆ తర్వాత కొంతకాలానికే యూదుల్లోని బనూ ఖైనుఖా తెగవారు అరాచకానికి, అలజడులకు పూనుకుని చిక్కుల్లో పడ్డారు. అప్పుడు హజ్రత్ ఉబాదా బిన్ సామిత్ (రజి) తన యూద మిత్రులతో స్నేహసంబంధాన్ని త్రెంచుకోగా, అబ్దుల్లా బిన్ ఉబై మాత్రం దీనికి భిన్నంగా వ్యవహరిస్తూ, యూదుల్ని రక్షించడానికి శాయశక్తులా కృషి చేశాడు. ఈ నేపథ్యంలోనే ఈ ఆయతు అవతరించింది.

99. రోగం అంటే కాపట్యం, వంచన (మునాఫఖత్) అని అర్థం. అంటే ఆంతర్యంలో కాపట్యం తిష్ఠవేసినవారు కొందరు, యూదులతో చెలిమి కోసం అర్రులు చాస్తున్నా రన్నమాట!

100. అంటే ముస్లిములే గనక యుద్ధంలో పరాజయం పొందితే తమకు కూడా నష్టం

**53** విశ్వాసులు (వారి ఈ పరిస్థితిని చూసి), "మేము మీతోనే ఉన్నామని అదేపనిగా అల్లాహ్ పేర కఠోర ప్రమాణాలు చేసి చెప్పింది వీళ్ళేనా?!" అని అంటారు. వీళ్ళ సత్కార్యాలన్నీ వృథా అయ్యాయి. ఆ విధంగా వీరు (ఘోరంగా) నష్టపోయారు.

وَيَقُولُ الَّذِينَ آمَنُوا أَهَٰؤُلَاءِ الَّذِينَ أَقْسَمُوا بِاللَّهِ
جَهْدَ أَيْمَانِهِمْ ۙ إِنَّهُمْ لَمَعَكُمْ ۚ حَبِطَتْ أَعْمَالُهُمْ
فَأَصْبَحُوا خَاسِرِينَ ﴿٥٣﴾

**54** ఓ విశ్వాసులారా! మీలో ఎవరయినా సరే తమ ధర్మంనుంచి తిరిగిపోతే (పోవచ్చు),[103] అల్లాహ్ త్వరలోనే మరో జాతివారిని తీసుకువస్తాడు. అల్లాహ్ వారిని ప్రేమిస్తాడు, వారు అల్లాహ్‌ను ప్రేమిస్తారు.[104] వారు విశ్వాసుల పట్ల

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا مَنْ يَرْتَدَّ مِنْكُمْ عَنْ دِينِهِ فَسَوْفَ يَأْتِي
اللَّهُ بِقَوْمٍ يُحِبُّهُمْ وَيُحِبُّونَهُ أَذِلَّةٍ عَلَى الْمُؤْمِنِينَ أَعِزَّةٍ

వాటిల్లుతుందేమో! అందుకే ముందు నుంచీ యూదులతో స్నేహసంబంధాలు పెట్టుకుని ఉంటే కష్టకాలంలో వారు తమను ఆదుకుంటారని కపటులు ఎత్తు వేశారు.

101. అంటే యుద్ధంలో ముస్లింలు విజయ పతాకం ఎగురవేస్తే.......

102. అంటే ముస్లిములకు విజయం వరించి, యూదులు క్రైస్తవులు జిజ్‌యా చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడితే కపటులు తమ హ్రస్వదృష్టిపై సిగ్గుపడి మళ్లీ ముస్లిములకు దగ్గరవటానికి ప్రయత్నిస్తారు. భవిష్యత్తులో సంభవించబోయే పరిణామాలను ఈ ఆయతు సూచిస్తోంది. యూదుల్లోని బనూ ఖురైజ వారు హతమార్చబడ్డారు. వారి పిల్లలు బందీ అయ్యారు. బనూ నజీర్ తెగ నగరం నుంచి బహిష్కరించబడింది.

103. అల్లాహ్ చెప్పింది అక్షరాలా నిజం అయింది. దైవప్రవక్త (సఅసం) చనిపోయిన మరునాటి నుంచే ఇస్లాం ధర్మం నుంచి మరలిపోయేవారు – ధర్మభ్రష్టులు – తల ఎత్తారు. ఈ ధర్మభ్రష్ట ఉపద్రవాన్ని అణచివేసే ఘనత హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) గార్కి, ఆయన సహచరులకు దక్కింది.

104. ధర్మభ్రష్టత (ఇర్తెదాద్)కు పాల్పడిన వారికి వ్యతిరేకంగా అల్లాహ్ నిలబెట్టే జాతిలో నాలుగు సుగుణాలుంటాయి: 1. వారిని అల్లాహ్ అమితంగా ప్రేమిస్తాడు, వారు అల్లాహ్‌ను ప్రేమించే వారై ఉంటారు. 2. వారు సాటి ముస్లిం సోదరుల యెడల దయార్ద్ర హృదయులుగా ఉంటారు, అవిశ్వాసుల పట్ల మాత్రం కఠినంగా వ్యవహరించే వారై ఉంటారు. 3. వారు దైవమార్గంలో మొక్కవోని వీరులుగా నిలిచిపోరాడుతారు. 4. తాము అవలంబించే ధర్మమార్గంలో ఎవరెంతగా తూలనాడినా, ఎవరెన్ని నీలాపనిందలు మోపినా ఏమాత్రం తొణక్కుండా, జంకులేకుండా ముందుకు

عَلَى الْكَافِرِينَ يُجَاهِدُونَ فِي سَبِيلِ اللَّهِ وَلَا يَخَافُونَ
لَوْمَةَ لَائِمٍ ۚ ذَٰلِكَ فَضْلُ اللَّهِ يُؤْتِيهِ مَن يَشَاءُ ۚ وَاللَّهُ
وَاسِعٌ عَلِيمٌ ﴿٥٤﴾

మృదు స్వభావులుగానూ, అవిశ్వాసులపట్ల కఠినులుగానూ ఉంటారు. వారు అల్లాహ్ మార్గంలో పోరాడుతారు. నిందించేవారి నిందలను వారు ఏమాత్రం పట్టించుకోరు.[105] ఇది అల్లాహ్ అనుగ్రహం. ఆయన తాను కోరిన వారికి దీన్ని ప్రసాదిస్తాడు. అల్లాహ్ విస్తృతి కలవాడు, జ్ఞాన సంపన్నుడు.

إِنَّمَا وَلِيُّكُمُ اللَّهُ وَرَسُولُهُ وَالَّذِينَ آمَنُوا الَّذِينَ يُقِيمُونَ
الصَّلَاةَ وَيُؤْتُونَ الزَّكَاةَ وَهُمْ رَاكِعُونَ ﴿٥٥﴾

**55** (ముస్లిములారా!) వాస్తవానికి మీ స్నేహితులు అల్లాహ్, ఆయన ప్రవక్త, ఇంకా నమాజును నెలకొల్పే, జకాతును చెల్లించే, రుకూ చేసే (ఆరాధనలో అణకువను కలిగి ఉండే) విశ్వాసులు మాత్రమే.[106]

సాగిపోతారు. మహాప్రవక్త (స) గారి ప్రియసహచరులలో ఈ సుగుణాలు పుష్కలంగా ఉండేవి. అందుకే అల్లాహ్ వారికి ఇహపరాల భాగ్యాలను ప్రసాదించాడు. వారు ప్రపంచంలోనే దేవుని ప్రియతమ దాసులుగా శ్లాఘించబడ్డారు.

105. "నిందించే వారి నిందలను ఏమాత్రం లక్ష్యపెట్టరు" అన్న విశ్వాసుల ఆఖరి సద్గుణం చాలా ముఖ్యమైనది. దైవవిధేయత మరియు దైవప్రవక్త విధేయతా మార్గంలో ఎన్ని అడ్డంకులు కల్పించబడినా, ఎన్ని నిందలు నిష్ఠూరాలు ఎదురైనా వారు పట్టించుకోకుండా, లక్ష్యం వైపుకు దూసుకుపోతుంటారు. సమాజంలో చెడుగులు, ఉపద్రవాలు సర్వసామాన్యమై పోయినపుడు వాటిని ధైర్యంగా ఎదిరించి, ప్రతికూల పవనాలకు ఎదురీదాలంటే ఈ సుగుణం మనిషిలో ఉండటం ఎంతో అవసరం. సమాజంలోని ఎంతోమంది ఈ చెడుల నుండి, నీతిబాహ్యత నుండి, సామాజిక రుగ్మతల నుండి తమను రక్షించుకోవాలని తపన పడుతుంటారు. కాని వారు లోకానికి జడుసుకుని ముందుకు రారు. ఈ మార్గంలో ఎదురయ్యే కష్టాలను సహించటానికి, మీదపడే అభాండాలను మోయడానికి, దుర్విమర్శలను, అపనిందలను భరించటానికి సాహసించరు. ఫలితంగా వారు చెడులను మనసారా అసహ్యించుకున్నప్పటికీ, ఆ చెడుల రొంపి నుంచి బయటకు రాలేకపోతారు. అందుకే ఈ నాల్గు సద్గుణాలు పుణికిపుచ్చుకున్నవారు ధన్యజీవులనీ, దైవానుగ్రహానికి పాత్రులైన వారనీ అల్లాహ్ సెలవిచ్చాడు.

106. యూదులతో, క్రైస్తవులతో స్నేహం చేయరాదని అంటే, మరి స్నేహం చేయాల్సింది

**56** అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను, విశ్వాసులను మిత్రులుగా చేసుకున్న వారు, అల్లాహ్ పక్షంవారే[107] విజయం పొందుతారన్న విషయాన్ని తెలుసుకోవాలి.

وَمَن يَتَوَلَّ اللَّهَ وَرَسُولَهُ وَالَّذِينَ آمَنُوا فَإِنَّ حِزْبَ اللَّهِ هُمُ الْغَالِبُونَ ﴿٥٦﴾

**57** ఓ విశ్వాసులారా! మీకు పూర్వం గ్రంథం వొసగబడిన వారిలో మీ ధర్మాన్ని నవ్వులాటగా, వినోదంగా చేసుకున్న వారినిగానీ, అవిశ్వాసులనుగానీ[108] మీ స్నేహితులుగా చేసుకోకండి. మీరే గనక నిజమయిన విశ్వాసులైతే అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّخِذُوا الَّذِينَ اتَّخَذُوا دِينَكُمْ هُزُوًا وَلَعِبًا مِّنَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ مِن قَبْلِكُمْ وَالْكُفَّارَ أَوْلِيَاءَ ۚ وَاتَّقُوا اللَّهَ إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿٥٧﴾

ఎవరితోనన్న ప్రశ్న ఉదయిస్తుంది. దానికి సమాధానం ఈ ఆయతులో ఉంది. విశ్వాసులకు అందరికన్నా ఎక్కువగా నమ్మదగ్గవారు దైవం మరియు దైవప్రవక్తయే. ఆ తరువాత వారిద్దరినీ విశ్వసించే సాటి ముస్లిములు. వారు నమాజును నెలకొల్పేవారై ఉంటారు. దేవుడు తమకు ప్రసాదించిన దానిలోనుంచి జకాతును (అనగా విధిగా చెల్లించవలసిన దానాన్ని) ఇస్తారు. ఎల్లప్పుడూ వినయశీలురుగా ఉంటారు.

107. ఆయతులో 'హిజ్బుల్లాహ్' (అల్లాహ్ పక్షం, అల్లాహ్ కూటమి) అని అనబడింది. దైవాన్ని, దైవప్రవక్తను నమ్ముకుని, సాటిసోదరులతో కలసిమెలసి ఉండేవారే 'హిజ్బుల్లాహ్' అనబడతారు. వారు అవిశ్వాసులు, ముష్రిక్కులతో – వారు తమ బంధుమిత్రులైనాసరే – సన్నిహితంగా మెలగరు. వారిని తమ ఆంతరంగికులుగా చేసుకోరు. ముజాదలా సూరాలోని ఆఖరి ఆయతులో కూడా ఈ విషయమే చెప్పబడింది – "అల్లాహ్‌నూ, పరలోకాన్నీ విశ్వసించేవారు అల్లాహ్ మరియు, ఆయన ప్రవక్తను శత్రువులుగా వ్యవహరించేవారిని అభిమానిస్తున్నట్టు నీవు చూడవు – వారు తమ తండ్రులైనాసరే, తమ కుమారులైనాసరే, తమ అన్నదమ్ములైనాసరే, తమ బంధువులైనా సరే. (ఎందుకంటే) వారి హృదయాలలో విశ్వాసం (ఈమాన్) గట్టిగా నాటుకుంది. వారికి అల్లాహ్ ప్రత్యేకంగా సహాయం చేస్తాడు. క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాల్లో అల్లాహ్ వారికి ప్రవేశం కల్పిస్తాడు. వాటిలో వారు కలకాలం ఉంటారు. అల్లాహ్ వారిపట్ల ప్రసన్నుడయ్యాడు. వారు అల్లాహ్ పట్ల ప్రసన్నులయ్యారు. వారు అల్లాహ్ పక్షానికి చెందినవారు. అల్లాహ్ పక్షమే ఎన్నటికైనా విజయం సాధిస్తుందని తెలుసుకోండి" (అల్ ముజాదలహ్ చివరి ఆయతు).

108. గ్రంథం వొసగబడిన వారంటే యూదులు, క్రైస్తవులని భావం. అవిశ్వాసులంటే బహుదైవోపాసకులన్నమాట! దైవధర్మాన్ని ఆషామాషీగా, వేళాకోళంగా భావించేవారు

وَإِذَا نَادَيْتُمْ إِلَى الصَّلَوٰةِ اتَّخَذُوهَا هُزُوًا وَلَعِبًا
ذَٰلِكَ بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَعْقِلُونَ ﴿٥٨﴾

**58** మీరు నమాజు కోసం పిలిచినప్పుడు వారు దాన్ని నవ్వులాటగా, తమాషాగా చేసుకుంటారు.[109] ఎందుకంటే వారు బొత్తిగా బుద్ధిలేనివారు.

– పైకి వారు ఎంత మంచివారుగా కనిపించినప్పటికీ – దైవవిరోధులేననీ, అందువల్ల విశ్వసించినవారు వాళ్లతో దోస్తీ చేయటం భావ్యం కాదని మరోసారి ఈ ఆయతు నొక్కి చెబుతోంది.

109. హదీసులో ఇలా అనబడింది : "అజాన్ పిలుపు వినగానే షైతాన్ అపానవాయువు వెలువరుచుకుంటూ పారిపోతాడు. అజాన్ పిలుపు పూర్తయిన తరువాత మళ్లీ తిరిగివస్తాడు. తక్బీర్ (అల్లాహు అక్బర్) పలుకుతున్నప్పుడు మళ్లీ వెన్నుచూపి పారిపోతాడు. ఆ తరువాత మళ్లీ తిరిగివచ్చి నమాజీలలో దుష్ప్రేరణల్ని రేకెత్తిస్తాడు........" (సహీహ్ బుఖారీ – కితాబుల్ అజాన్; సహీహ్ ముస్లిం – కితాబుస్సలాత్). షైతాను మాదిరిగానే షైతాను అనుంగు అనుచరులకు కూడా అజాన్ పిలుపు కర్ణకఠోరంగా ఉంటుంది. అందుకే వారు దాన్ని ఎగతాళి చేయడానికి ప్రయత్నిస్తారు.

ఈ ఆయతు ద్వారా తెలిసే మరో ముఖ్యాంశం ఏమిటంటే దివ్య ఖుర్ఆన్ మాదిరిగానే ప్రవక్త (సఅసం) వారి హదీసు కూడా ఇస్లాం ధర్మానికి మూలం. ఎందుకంటే ఖుర్ఆన్ నమాజు కోసం యివ్వబడే 'పిలుపు' గురించి మాత్రమే ప్రస్తావించిందిగానీ ఆ 'పిలుపు' ఏమిటీ? అదెలా ఉంటుంది? లాంటి విషయాలను ఎక్కడా విడమరచి చెప్పలేదు. ఈ విషయం హదీసు ద్వారా మాత్రమే విదితం అయింది. హదీసు, 'దీన్' (ధర్మం) యొక్క ప్రామాణికతకు నిదర్శనం అనడానికి ఇదొక ప్రబల తార్కాణం. అంటే దీనిభావం ఏమిటంటే ఖుర్ఆన్ మూలంగా నిరూపణ అయ్యే ఆదేశాలను, విద్యుక్త ధర్మాలను పాటించటం ఏ విధంగా అవశ్యమో, పాటించకుండా తిరస్కరించటం ఏ విధంగా కుఫ్ర్ క్రిందికి వస్తుందో అదేవిధంగా ప్రామాణిక హదీసు ద్వారా రూఢీ అయిన విషయాన్ని పాటించటం కూడా విధియే. దాన్ని తప్పకుండా పాటించాలి. దాన్ని తిరస్కరించిన పక్షంలో అది కుఫ్ర్ అవుతుంది. అయితే ఆ హదీసు ప్రామాణికమైనదయి ఉండాలి. నిజంగా దైవప్రవక్త (స) చెప్పినట్టు లేక ఆయన ద్వారా అంగీకారం పొందినట్టు తగిన సాక్ష్యాధారాలు కావాలి. హదీసును అందజేసిన ఉల్లేఖకుల పరంపర మధ్యలో ఎక్కడా 'లింకు' తెగి ఉండకూడదు. ఆ విధంగా ప్రామాణికమైనదిగా రుజువయిన హదీసు – అది ఎంతోమంది ఉల్లేఖకుల చేత ఉల్లేఖించబడిన (ముతవాతిర్) హదీసు అయినా, ఒకే ఒక ఉల్లేఖకుడు అందించిన (ఖబ్రె వాహిద్) అయినా, ఇంకా ఆ హదీసు దైవప్రవక్త ప్రవచనమయినా, ఆయన ఆచరించిన పని అయినా లేక ఆయన అంగీకారం పొందిన విషయమయినా –

**59** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : "ఓ గ్రంథవహులారా!(అంటే ఓ యూదులారా, క్రైస్తవులారా!) మేము అల్లాహ్‌ను, మావైపుకు అవతరింపజేయబడిన దానినీ, దానికి పూర్వం అవతరింప జేయబడిన దానిని విశ్వసిస్తున్నామన్న కారణంతో, ఇంకా మీలో అత్యధికులు అపమార్గాన ఉన్న కారణంతోనే కదా మీరు మాతో వైరవైఖరిని అవలంబిస్తున్నది?."

قُلْ يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ هَلْ تَنقِمُونَ مِنَّآ إِلَّآ أَنْ ءَامَنَّا بِٱللَّهِ وَمَآ أُنزِلَ إِلَيْنَا وَمَآ أُنزِلَ مِن قَبْلُ وَأَنَّ أَكْثَرَكُمْ فَٰسِقُونَ ﴿٥٩﴾

**60** వారికి చెప్పు : "అల్లాహ్ వద్ద దీని కన్నా చెడు ప్రతిఫలం పొందేవారు ఎవరో నేను మీకు తెలుపనా? అల్లాహ్ శాపానికి గురైనవారు, ఆయన ఆగ్రహానికి పాత్రులైన వారు–వారిలో కొందరిని ఆయన కోతులుగా, పందులుగా చేశాడు–ఇంకా మిథ్యా దైవాలను పూజించినవారు. అత్యంత అథమశ్రేణికి చెందినవారు వీరే. రుజుమార్గం నుంచి బహుదూరం వెళ్ళిపోయిన వారు కూడా వీరే. [110]

قُلْ هَلْ أُنَبِّئُكُم بِشَرٍّ مِّن ذَٰلِكَ مَثُوبَةً عِندَ ٱللَّهِ مَن لَّعَنَهُ ٱللَّهُ وَغَضِبَ عَلَيْهِ وَجَعَلَ مِنْهُمُ ٱلْقِرَدَةَ وَٱلْخَنَازِيرَ وَعَبَدَ ٱلطَّٰغُوتَ أُو۟لَٰٓئِكَ شَرٌّ مَّكَانًا وَأَضَلُّ عَن سَوَآءِ ٱلسَّبِيلِ ﴿٦٠﴾

ప్రామాణికంగా అందిన హదీసు ఏదయినా అనుసరణీయమే! ఆ హదీసును అందజేసిన వారు ఒక్కరే అన్న కారణంగానో లేక అది ఇమాముల ఇజ్తెహాద్‌తో సమన్వయం చెందేదిగా లేదనో లేదా ఫలానా ఉల్లేఖకుని ధర్మావగాహన ఎన్నదగ్గది కాదన్న సాకుతోనో లేదా హేతువు ప్రాతిపదికపైనో లేదా ఇటువంటివే అనేక కారణాల ఆధారంగానో – హదీసును త్రోసిపుచ్చటం, రద్దుపరచటం సరైంది కాదు. ఇవన్నీ హదీసుల పట్ల వైముఖ్య ధోరణి యొక్క వివిధ రూపాలుగానే పరిగణించబడతాయి.

110. అంటే (ఓ గ్రంథవహులారా!) మీరు మా పట్ల కినుక వహించటానికి కారణం ఏమిటి? మేము చేసిన పాపం ఏమిటి? మేము దైవాన్ని, దైవప్రవక్తను, ఖుర్ఆన్‌ను, ఖుర్ఆన్‌కు ముందు వచ్చిన ఆకాశ గ్రంథాలను నమ్మటమే పాపమా? ఇవి పాపకార్యాలు కావే?! వాస్తవానికి ఈ భావాలు కలిగి ఉన్నవారు పాపాత్ములు కానేకారు. దేవుని దృష్టిలో సిసలయిన పాపాత్ములు ఎవరో చెబుతాము వినండి! తమ అవిధేయతా కార్యకలాపాల మూలంగా దేవుని శాపానికి గురయినవారు, దేవుని ఆగ్రహానికి కారకులయినవారు

**61** వారు మీ వద్దకు వచ్చినప్పుడు, “మేము విశ్వసించాము” అని అంటారు. నిజానికి వారు అవిశ్వాసంతోనే వచ్చారు. మరి ఆ అవిశ్వాసంతోనే తిరిగి వెళ్ళిపోయారు. వారు దాచిపెట్టే దాన్ని అల్లాహ్ బాగా ఎరుగు.[111]

وَإِذَا جَاءُوكُمْ قَالُوا آمَنَّا وَقَد دَّخَلُوا بِالْكُفْرِ وَهُمْ
قَدْ خَرَجُوا بِهِ ۚ وَاللَّهُ أَعْلَمُ بِمَا كَانُوا يَكْتُمُونَ ﴿٦١﴾

**62** వారిలో చాలామందిని నీవు చూస్తావు, వారు పాపకార్యాల వైపుకు, దౌర్జన్యం వైపుకు, అధర్మమయిన సొమ్మును స్వాహా చేయటం వైపుకు ఎగబడుతూ ఉంటారు. వారు చేసే ఈ చేష్టలన్నీ పరమ చెడ్డవి.

وَتَرَىٰ كَثِيرًا مِّنْهُمْ يُسَارِعُونَ فِي الْإِثْمِ وَالْعُدْوَانِ
وَأَكْلِهِمُ السُّحْتَ ۚ لَبِئْسَ مَا كَانُوا يَعْمَلُونَ ﴿٦٢﴾

**63** వారు ఇలాంటి పాపిష్టిమాటలు చెప్ప కుండా, అధర్మమైన సొమ్మును తినకుండా వారి మతాచార్యులు, పండితులు వారిని ఎందుకు ఆపరు? వారు చేస్తున్నది చాలా చెడ్డ పని.[112]

لَوْلَا يَنْهَاهُمُ الرَّبَّانِيُّونَ وَالْأَحْبَارُ عَن قَوْلِهِمُ
الْإِثْمَ وَأَكْلِهِمُ السُّحْتَ ۚ لَبِئْسَ مَا كَانُوا يَصْنَعُونَ ﴿٦٣﴾

---

దేవుని దృష్టిలో పరమదుర్మార్గులు. వారు అసహ్యించుకోదగినవారు. వారిలో కొందరిని దేవుడు కోతులుగా, పందులుగా మార్చేశాడు. ఎందుకంటే వారు ‘తాగూత్’ను ఆరాధించారు. ఈ విషయాలు మీకు కనువిప్పు కావాలి. మీరేమిటో, మీ కార్యకలాపాలేమిటో ఓసారి మీ అంతరంగంలోకి తొంగిచూసుకోండి. మీ ప్రవర్తన ఎలా ఉందో అద్దంలో ఓసారి చూసుకోండి. మీరు దేవుని హద్దులను మీరిపోవటం లేదా ఏమి?

111. ఇది కపటుల ప్రస్తావన. వారు దైవప్రవక్త (స) వద్దకు వచ్చినప్పుడు గుండెల్లో కాపట్యపు కుల్లును పెట్టుకుని వస్తారు. కాపట్యాన్నే మోసుకుపోతారు. వారి మనసులు నిర్మలమైనవి కావు. మీ సహచర్య సత్ప్రభావం వారిపై పడదు. మీరు చేసే ఉపదేశాలు వారి మనోక్షేత్రంలో నాటుకోవు. ఎందుకంటే వారి భూమి సారవంతమైనది, మెత్తది కాదు. అది బంజరు భూమి! చవుడు నేల! దాన్ని బాగుపరచుకోవాలన్న ధ్యాస కూడా వారికి లేదు. ఉపదేశం పొందే ఉద్దేశంతో వాళ్లు మీవద్దకు రావటం లేదు. తమ్ము తాము వంచించుకోవటంతో పాటు, ఎదుటివారిని కూడా మోసగించే దురుద్దేశంతోనే వస్తున్నారు. అటువంటప్పుడు సత్యోపదేశం కోసం వారి హృదయ కవాటాలు ఎలా తెరచుకుంటాయి?

112. ధర్మ పండితులకు, మతగురువులకు ఈ ఆయతు ఒక మందలింపు లాంటిది – మీ

64 "అల్లాహ్ చేతులు కట్టివేయబడి ఉన్నాయి"[113] అని యూదులు అన్నారు. నిజానికి వారి చేతులే కట్టివేయబడ్డాయి. వారు అన్న ఈ మాట మూలంగా వారిని శపించటం జరిగింది. నిజానికి అల్లాహ్ చేతులు రెండూ విశాలంగా ఉన్నాయి.

وَقَالَتِ الْيَهُودُ يَدُ اللَّهِ مَغْلُولَةٌ غُلَّتْ أَيْدِيهِمْ وَلُعِنُوا بِمَا قَالُوا بَلْ يَدَاهُ مَبْسُوطَتَانِ يُنفِقُ كَيْفَ يَشَاءُ وَلَيَزِيدَنَّ كَثِيرًا

పరిసరాల్లోని చాలామంది దేవుని హద్దులను అతిక్రమిస్తూ, అవినీతికి పాల్పడుతూ, అక్రమ సంపాదనను ఆర్జిస్తూ ఉంటే మీరు నిర్లిప్తంగా ఎలా ఉంటున్నారు? మీ ఈ అనాసక్తత, నిర్లిప్తత క్షంతవ్యం కాని అలసత్వం కాదా? దీన్నిబట్టి సమాజంలోని మేధావులు, సంస్కర్తలు మంచిని పెంపొందించటంలో, చెడులను అరికట్టడంలో నిర్వర్తించవలసిన పాత్ర ఏమిటో అర్థమవుతోంది. హదీసులలో కూడా ఈ విషయం నొక్కి వక్కాణించబడింది.

113. ఆలి ఇమ్రాన్ సూరా 181వ ఆయతులో చెప్పబడిన మాటలాంటిదే ఇది కూడా. అల్లాహ్ తన దాసులను తనమార్గంలో ఖర్చుపెట్టేందుకు ప్రోత్సహిస్తూ, అది అల్లాహ్‌కు ఇచ్చే ఉత్తమ రుణం అని అభివర్ణించినపుడు "అల్లాహ్ దరిద్రుడు" అని యూదులు వ్యాఖ్యానించారు. మరి చూడబోతే మనుషుల దగ్గర ఉన్నదంతా అల్లాహ్ ప్రసాదించినదే. అల్లాహ్ ప్రసాదించిన దానిలో నుంచి కొంతభాగం అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టడం రుణం క్రిందికి రానేరాదు. అయినాసరే అల్లాహ్ దాన్ని 'రుణం'గా అభివర్ణించి, దాని ప్రతిఫలం కూడా తన దాసునికి తిరిగి ఇస్తానని ప్రకటించాడు. ఇది దేవుని మహోన్నత కరుణాకటాక్షాలకు నిదర్శనం. ఎందుకంటే తన సొమ్మును తన దాసునికి ఇచ్చిందికాక, అతను ఖర్చుపెట్టేదానికి రుణం అని పేరుపెట్టి, మళ్లీ దాన్ని తిరిగి ఇస్తాననటం – అదీ అనేక రెట్లు పెంచి ఇస్తాననటం – దైవానికే చెల్లింది. 'చేతులు కట్టివేయబడి ఉన్నాయి' అంటే అర్థం నిజంగానే చేతులు బంధించబడ్డాయి అన్నది యూదుల ఉద్దేశం కాదు. ఖర్చుపెట్టకుండా, ఇవ్వకుండా చేతుల్ని కట్టిపడేసుకున్నాడు అని వారు చెప్పదలిచారు (ఇబ్నె కసీర్). నిజానికి చేతుల్ని కట్టిపడేసుకున్నది దేవుడు కాదు, యూదులే. వారు పిసినారితనంలో అగ్రగణ్యులు. అల్లాహ్ చేతులు ఎల్లప్పుడూ వదలుగానే ఉంటాయి. ఆయన యథేచ్ఛగా ఖర్చు పెడతాడు. తాను కోరినవారికి అపారంగా వొసగుతాడు. ఆయన అనుగ్రహానికి అవధుల్లేవు. భూమ్యాకాశాల ఖజానాలన్నీ ఆయన అధీనంలో ఉన్నాయి. తన సృష్టితాల అవసరాలు, అక్కరలన్నింటినీ ఆయనే తీరుస్తాడు. పగలయినా, రేయయినా, ఇంట్లో ఉన్నా, ప్రయాణంలో ఉన్నా – సర్వకాల సర్వావస్థల్లో – మనకు అవసరమయ్యే వస్తు సామగ్రినంతటినీ సమకూర్చేవాడు ఆయనే. "మీరు ఏది అడిగినా ఆయన

مِّنْهُم مَّا أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ طُغْيَانًا وَكُفْرًا ۚ وَأَلْقَيْنَا بَيْنَهُمُ
الْعَدَاوَةَ وَالْبَغْضَاءَ إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ ۚ كُلَّمَا أَوْقَدُوا نَارًا
لِّلْحَرْبِ أَطْفَأَهَا اللَّهُ ۚ وَيَسْعَوْنَ فِي الْأَرْضِ فَسَادًا ۚ وَاللَّهُ لَا
يُحِبُّ الْمُفْسِدِينَ ﴿٦٤﴾

తాను తలచుకున్న విధంగా ఆయన ఖర్చుపెడుతున్నాడు. నీపైన నీ ప్రభువు తరఫునుంచి అవతరించిన సందేశం వారిలోని చాలా మందిలో తలబిరుసు తనాన్ని, తిరస్కారభావాన్నే వృద్ధి చేస్తుంది. ఇంకా, మేము వారిమధ్య ప్రళయదినం వరకూ విరోధం, విద్వేషం ఉండేలా చేశాము. వారు యుద్ధాగ్నిని రాజేసినప్పుడల్లా, అల్లాహ్ దాన్ని ఆర్పి వేస్తాడు.[114] వారు భూమిలో కల్లోలాన్ని రేకెత్తిస్తూ తిరుగుతుంటారు.[115] కాగా; అల్లాహ్ కల్లోల జనకులను ఎంతమాత్రం ప్రేమించడు.

وَلَوْ أَنَّ أَهْلَ الْكِتَابِ آمَنُوا وَاتَّقَوْا لَكَفَّرْنَا عَنْهُمْ سَيِّئَاتِهِمْ
وَلَأَدْخَلْنَاهُمْ جَنَّاتِ النَّعِيمِ ﴿٦٥﴾

**65** ఒకవేళ ఈ గ్రంథవహులే గనక విశ్వసించి, భయభక్తులతో కూడుకున్న (తఖ్వా) విధానాన్ని[116] అవలంబించి

మీకు ప్రసాదించాడు. మీరు గనక అల్లాహ్ అనుగ్రహాలను లెక్కించదలిస్తే లెక్కించలేరు. నిజంగా మానవుడు అవివేకి, కృతఘ్నుడు" (ఇబ్రాహీమ్–34).

హదీసులో మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా ప్రవచించారు : "అల్లాహ్ కుడిచెయ్యి నిండి ఉంది. రేయింబవళ్లు ఆయన ఖర్చుపెడుతూ ఉన్నా అందులో తరుగుదల ఉండదు. భూమ్యాకాశాలను నిర్మించినప్పటి నుంచీ ఆయన ఖర్చుపెడుతూనే ఉన్నాడు. కాని ఆయన చేతి ఖజానాలో ఎలాంటి లోటూ ఏర్పడలేదు........" (బుఖారీ – ముస్లిం).

114. అంటే వారు ఎప్పుడు మీపై కయ్యానికి కాలుదువ్వినా అల్లాహ్ దాన్ని వమ్ముచేస్తున్నాడు. వారి కుట్రను వారిపైనే రుద్దుతున్నాడు.

115. రాజ్యంలో అరాచకాన్ని, అవ్యవస్థను సృష్టించటం అనేది వారి మరో దురలవాటు. దేవుడు కల్లోల జనకులను ఇష్టపడడన్న సంగతి వారికి తెలియక కాదు, తెలుసు. కాని వారి గుణం మారదు.

116. అంటే అల్లాహ్ కోరుకునే విధంగా వారు పరిపూర్ణ విశ్వాసులుగా నిరూపించుకుని, అంతిమ దైవప్రవక్త (సఅసం) దైవదౌత్యాన్ని వారు అంగీకరించి, పాపకార్యాలకు దూరంగా మసలుకుని ఉంటే – అంటే ముఖ్యంగా షిర్కు అనే మహాపరాధానికి

నట్లయితే, మేము వారి పాపాలన్నింటినీ వారి నుంచి దూరంచేసి, సుఖసౌఖ్యాలతో కూడుకున్న స్వర్గ వనాలలో వారికి తప్పకుండా ప్రవేశం కల్పించేవారము.

وَلَوْ أَنَّهُمْ أَقَامُوا التَّوْرَاةَ وَالْإِنجِيلَ وَمَا أُنزِلَ إِلَيْهِم مِّن رَّبِّهِمْ لَأَكَلُوا مِن فَوْقِهِمْ وَمِن تَحْتِ أَرْجُلِهِم ۚ مِّنْهُمْ أُمَّةٌ مُّقْتَصِدَةٌ ۖ وَكَثِيرٌ مِّنْهُمْ سَاءَ مَا يَعْمَلُونَ ﴿٦٦﴾

**66** వారు గనక తౌరాతుకూ, ఇంజీలుకూ, తమ ప్రభువు తరఫున తమ వద్దకు పంప బడిన దానికి కట్టుబడి ఉంటే[117] వారు తమపైనుంచీ, క్రింది నుంచీ పుష్కలంగా ఉపాధిని పొందుతూ, హాయిగా తినే వారు.[118] వారిలో ఒక వర్గం మాత్రం మధ్యేమార్గం అవలంబిస్తుంది. కాని వారిలోని అత్యధికులు చేసే పనులు చాలా చెడ్డవి.[119]

ఒడిగట్టకుండా ఉన్నట్లయితే – అల్లాహ్ వారిని మన్నించి, స్వర్గ ప్రవేశానికి అర్హులుగా ఖరారుచేసేవాడు.

117. తౌరాతు, ఇంజీలు గ్రంథాలను అనుసరించటమంటే అర్థం ఆ గ్రంథాలలో ఇవ్వబడిన ఆదేశాలను, ఉపదేశాలను పాటించటం, వాటిలో అంతిమ దైవప్రవక్త (స)ను విశ్వసించాలన్న అంశం కూడా ఉంది. **'వమా ఉంజిల'** అంటే ఆకాశ గ్రంథాలన్నింటినీ విశ్వసించటమన్నమాట. వాటిలో దివ్య ఖుర్ఆన్ కూడా ఒకటి. మొత్తానికి వారు ఇస్లాం స్వీకరించాలన్నమాట!

118. పైనుంచి, క్రింది నుంచి ఉపాధిని పొందటమనే పదం అతిశయోక్తిగా ప్రయోగించ బడింది. అంటే ఆకాశం నుంచి వర్షం కురవటం, భూముల్లో నుంచి పంటలు పుష్కలంగా పండటం అన్న భావంలో ఇలా అనబడింది. దివ్య ఖుర్ఆన్‌లోనే మరోచోట ఈ విషయం మరో విధంగా చెప్పబడింది–"పురముల్లోని ప్రజలు విశ్వసించి, దైవభక్తి పరాయణులుగా మసలుకుని ఉన్నట్లయితే మేము వారికోసం భూమ్యాకాశాల శుభాల ద్వారాలను తెరచివేసేవారం"(అల్ ఆరాఫ్–96).

119. వారిలోని మెజారిటీ జనులు విశ్వాస మార్గాన్ని అవలంబించలేదు. వారు తమ తిరస్కార వైఖరిపై పాతుకుపోయారు. మహాప్రవక్త (సఅసం) దైవదౌత్యంపై వారు ఏమాత్రం సత్యబద్ధమైన వైఖరిని అవలంబించలేదు. తమ ఈ మంకుతనం, పెడసరి ధోరణినే ఇక్కడ చెడ్డపనులుగా పేర్కొనటం జరిగింది. ఇక మధ్యేమార్గాన్ని అవలంబించే వర్గం అంటే అబ్దుల్లా బిన్ సలాం (రజి) తదితరులు అన్నమాట. అయితే వారి సంఖ్య 8,

يَا أَيُّهَا الرَّسُولُ بَلِّغْ مَا أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ ۖ وَإِن لَّمْ تَفْعَلْ
فَمَا بَلَّغْتَ رِسَالَتَهُ ۚ وَاللَّهُ يَعْصِمُكَ مِنَ النَّاسِ ۗ إِنَّ اللَّهَ
لَا يَهْدِي الْقَوْمَ الْكَافِرِينَ ﴿٦٧﴾

**67** ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరఫు నుంచి నీపై అవతరింపజేయబడిన దానిని (ప్రజలకు) అందజెయ్యి. ఒకవేళ నువ్వు గనక ఈ పని చెయ్యకపోతే, దైవప్రవక్తగా నీవు నీ ధర్మాన్ని నిర్వర్తించని వాడవవు తావు.[120] అల్లాహ్ నిన్ను ప్రజల (కీడు) నుంచి కాపాడుతాడు.[121] నిశ్చయంగా అల్లాహ్ తిరస్కారులకు సన్మార్గం చూపడు.

9కి మించి లేదు. పూర్వం వారు యూదులుగా ఉండేవారు. తరువాత ఇస్లాం స్వీకరించారు.

120. అంటే (ఓ ప్రవక్తా!) మీపై అవతరింపజెయ్యబడే విషయాలన్నింటినీ నిర్భయంగా, హెచ్చుతగ్గులు లేకుండా మీరు జనులకు అందజెయ్యండి అని దేవుడు ఉపదేశిస్తున్నాడు. ఆయన (సఅసం) అలాగే చేశారు. అందుకే హజ్రత్ ఆయిషా (ర.అన్హా) ఇలా అంటున్నారు: "దైవప్రవక్త (సఅసం) కొన్ని విషయాలను తెలుపకుండా దాచిపెట్టారు అని అనుమానించినవాడు అబద్ధం పలికాడు" (సహీహ్ బుఖారీ : 4855). అలాగే, "మీ దగ్గర ఖుర్ఆన్ గాకుండా 'వహీ' ద్వారా అందిన మరేదన్నా విషయం ఉందా?" అని హజ్రత్ అలీ (రజి)ని అడిగినప్పుడు ఆయన "లేద"ని ప్రమాణం చేసి మరీ చెప్పారు. ఆయన (రజి) ఇలా అన్నారు : "కాకపోతే నా దగ్గర ఖుర్ఆన్ అవగాహన ఉంది. ఈ అవగాహనా శక్తిని అల్లాహ్ తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు" (సహీహ్ బుఖారీ : 3 - 69). అంతిమ హజ్ యాత్ర సందర్భంగా దైవప్రవక్త (స) తన లక్షమంది లేదా లక్షా 40 వేలమంది సహచరుల సమూహాన్ని ఉద్దేశ్యించి ప్రసంగిస్తూ ఇలా అన్నారు : "మీ అభిప్రాయం ఏమిటీ? నేను నా కర్తవ్యాన్ని నిర్వర్తించానా లేదా?" దీనికి సహచరులు "తమరు దైవసందేశాన్ని అందజేశారనీ, కర్తవ్యాన్ని నిర్వర్తించారనీ, శ్రేయోభిలాషిగా మెలిగారనీ మేము సాక్ష్యమిస్తున్నాము" అని ముక్త కంఠంతో బదులిచ్చారు. ఆయన (స) ఆకాశం వైపు వ్రేలితో సంజ్ఞ చేస్తూ "ఓ అల్లాహ్! దీనికి నువ్వే సాక్షివి" అని మూడుసార్లు పలికారు. (సహీహ్ బుఖారీ : కితాబుల్ హజ్ – బాబు హజ్జతున్నబీ సల్లల్లాహు అలైహి వ సల్లం).

121. అల్లాహ్ తన అద్భుత శక్తి ద్వారానూ, ప్రాపంచిక కారకాల ద్వారానూ తన సందేశ హరుణ్ణి ఎల్లప్పుడూ దుష్టశక్తుల బారినుంచి కాపాడుతూ ఉండేవాడు. ప్రాపంచికంగా చూస్తే – ఆయన (స) పినతండ్రి అయిన అబూ తాలిబ్ హృదయంలో ఆయన (స) పట్ల అమితమైన అవ్యాజానురాగాలను పొందుపరచాడు. అబూ తాలిబ్ ఒక వైపు

قُلْ يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ لَسْتُمْ عَلَىٰ شَىْءٍ حَتَّىٰ تُقِيمُوا۟ ٱلتَّوْرَىٰةَ وَٱلْإِنجِيلَ وَمَآ أُنزِلَ إِلَيْكُم مِّن رَّبِّكُمْ ۗ وَلَيَزِيدَنَّ كَثِيرًا مِّنْهُم مَّآ أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ طُغْيَٰنًا وَكُفْرًا ۖ فَلَا تَأْسَ عَلَى ٱلْقَوْمِ ٱلْكَٰفِرِينَ ﴿٦٨﴾

**68** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : "ఓ గ్రంథవహులారా! మీరు తౌరాతునూ, ఇంజీలునూ, మీ ప్రభువు తరఫున మీ వద్దకు పంపబడిన దానినీ (మీ జీవితాలలో) నెలకొల్పనంతవరకూ మీరు ఏ ధర్మంపైనా లేనట్లే." నీ ప్రభువు తరఫున నీపై అవతరింపజేయబడినది వారిలోని అనేకుల తలబిరుసుతనాన్ని, తిరస్కార వైఖరిని మరింత అధికం చేస్తుంది.[122] కనుక నీవు ఈ తిరస్కారులపై దిగులు చెందకు.

సత్యతిరస్కారిగా ఉంటూనే, మరోవైపు దైవప్రవక్త (స)కు అండగా నిలబడ్డారు. ఇది కూడా బహుశా దైవలీల అయి ఉండవచ్చు. బహుశా ఆయన గనక ఇస్లాం స్వీకరించి ఉంటే ఖురైష్ సర్దారులు ఆయన్ని కూడా వెలివేసేవారేమో! అబూ తాలిబ్ చనిపోయిన తరువాత కొంతమంది ఖురైషు నాయకుల ద్వారా, మదీనా అన్సార్ల ద్వారా అల్లాహ్ ఆయన (స)కు తోడ్పాటునందజేశాడు. ఎట్టకేలకు ఈ 67వ ఆయతు అవతరించింది. ఆ రోజునుంచీ ఆయన (స) తనకు రక్షణగా, పహరాగా ఎవరూ ఉండనవసరం లేదని చెప్పేశారు. ఆ తరువాత కూడా ఎన్నో సంక్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి. కానీ దేవుడు తన ప్రవక్తను దుర్మార్గుల నుంచి కాపాడాడు. యూదులు తమ కుట్రలు, కుతంత్రాల ద్వారా ఆయన (స)కు అపకారం తలపెట్టబోయినప్పుడల్లా దేవుడు 'వహీ' ద్వారా కుట్రలను బయటపెట్టాడు. హోరాహోరీ పోరాటాలలో సయితం అవిశ్వాసుల దాడినుంచి ఆయన్ని రక్షించాడు.

122. ఇది దైవ సంప్రదాయం. సన్మార్గం ప్రాప్తించటమైనా, అపమార్గం లభించటమైనా – అది మనిషి చేసే కొన్ని పనులపై కూడా ఆధారపడి ఉంటుంది. కొన్ని మంచి పనుల మూలంగా మనిషి విశ్వాసంలో, సద్వర్తనలో, సద్బుద్ధిలో, శ్రేయోదాయకమైన పరిజ్ఞానంలో వృద్ధి జరుగుతుంది. అలాగే మరికొన్ని దుష్కార్యాల మూలంగా అవిశ్వాసంలో, తలబిరుసుతనంలో వృద్ధి కనిపిస్తుంది. ఈ అంశాన్ని అల్లాహ్ దివ్య ఖుర్ఆన్‌లో ఎన్నోచోట్ల ప్రస్తావించాడు. ఉదాహరణకు : 1. "ఈ ఖుర్ఆన్ విశ్వాసులకు మార్గదర్శకం మరియు స్వస్థత చేకూర్చేది. కాని విశ్వసించని వారి చెవులకు చెవుడు ఉంది. వారి కళ్ళకు ఇది గంత" (హామీమ్ అస్సజ్దహ్ – 44). 2. "విశ్వాసులకు స్వస్థతను, కారుణ్యాన్ని చేకూర్చే విషయాలను మేము ఈ ఖుర్ఆనులో అవతరింప

**69** ముస్లిములైనా, యూదులైనా, సాబియీలైనా, నసారా (క్రైస్తవులు) అయినా – ఎవరయినా సరే–వారు గనక అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించి, సదాచరణ చేసినట్లయితే వారికెలాంటి భయంగానీ, చింతగానీ ఉండబోదు.[123]

إِنَّ الَّذِينَ آمَنُوا وَالَّذِينَ هَادُوا وَالصَّابِئُونَ وَالنَّصَارَىٰ
مَنْ آمَنَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَعَمِلَ صَالِحًا فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ
يَحْزَنُونَ ﴿٦٩﴾

**70** మేము ఇస్రాయీలు సంతతి వారి నుండి గట్టి వాగ్దానం తీసుకున్నాము. వారి వద్దకు ప్రవక్తలను పంపాము. కాని వారి మనోభీష్టానికి విరుద్ధమైన ఆదేశాలను ప్రవక్తలు వారి వద్దకు తీసుకువచ్చినప్పుడల్లా వారు ప్రవక్తలలో కొందరిని ధిక్కరించారు, మరికొందరిని హత్య చేస్తూ ఉన్నారు.

لَقَدْ أَخَذْنَا مِيثَاقَ بَنِي إِسْرَائِيلَ وَأَرْسَلْنَا إِلَيْهِمْ رُسُلًا ۖ كُلَّمَا
جَاءَهُمْ رَسُولٌ بِمَا لَا تَهْوَىٰ أَنْفُسُهُمْ فَرِيقًا كَذَّبُوا
وَفَرِيقًا يَقْتُلُونَ ﴿٧٠﴾

**71** తమకు ఏ ఉపద్రవమూ సంభవించదని వారు తలపోశారు. ఈ కారణంగా వారు గుడ్డివారుగా, చెవిటి వారుగా ప్రవర్తించారు. అయితే ఆ తరువాత అల్లాహ్ వారి పశ్చాత్తాపాన్ని అంగీకరించాడు. కాని ఆ తరువాత కూడా వారిలో చాలామంది అంధులు, బధిరులు అయిపోయారు.[124] అల్లాహ్ వారి చేష్టలన్నింటినీ చూస్తూనే ఉన్నాడు.

وَحَسِبُوا أَلَّا تَكُونَ فِتْنَةٌ فَعَمُوا وَصَمُّوا ثُمَّ تَابَ اللَّهُ عَلَيْهِمْ
ثُمَّ عَمُوا وَصَمُّوا كَثِيرٌ مِنْهُمْ ۚ وَاللَّهُ بَصِيرٌ بِمَا يَعْمَلُونَ ﴿٧١﴾

---

జేస్తున్నాము. అయితే పాపాత్ములకు వాటి ద్వారా నష్టం తప్ప మరొకటి వృద్ధి అవదు" (బనీ ఇస్రాయీల్ – 82).

123. ఈ విషయం అల్ బఖరా సూరాలోని 62వ ఆయతులో కూడా వచ్చింది. గమనించగలరు.

124. తమకెలాంటి శిక్ష పడదని వారనుకున్నారు. కాని దైవ సంప్రదాయం ప్రకారం వారిపై ఒక ఆపద వచ్చిపడింది. అదేమిటంటే, సత్యాన్ని పరికించే విషయంలో వారు మరింత అంధులైపోయారు. సత్య సందేశం వారి కర్ణపుటాలకు సోకలేదు. అప్పుడు

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوٓا۟ إِنَّ اللَّهَ هُوَ الْمَسِيحُ ابْنُ مَرْيَمَ ۖ وَقَالَ
الْمَسِيحُ يَـٰبَنِىٓ إِسْرَٰٓءِيلَ اعْبُدُوا۟ اللَّهَ رَبِّى وَرَبَّكُمْ ۖ إِنَّهُ
مَن يُشْرِكْ بِاللَّهِ فَقَدْ حَرَّمَ اللَّهُ عَلَيْهِ الْجَنَّةَ
وَمَأْوَىٰهُ النَّارُ ۖ وَمَا لِلظَّـٰلِمِينَ مِنْ أَنصَارٍ ﴿٧٢﴾

**72** "అల్లాహ్ (అంటే) మర్యమ్ కుమారుడగు మసీహ్‌యే"[125] అని చెప్పినవారు నిస్సందేహంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే. యదార్థానికి మసీహ్ ఖుద్దుగా వారితో ఇలా పలికాడు : "ఓ ఇస్రాయీలు వంశస్థులారా! నాకూ, మీకూ ప్రభువైన అల్లాహ్‌ను మాత్రమే పూజించండి."[126] ఎవడు అల్లాహ్‌కు సహవర్తులుగా ఇతరులను కల్పించాడో అలాంటివానికోసం అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడని తెలుసుకోండి. అతని నివాసం నరకాగ్ని. దుర్మార్గులకు సహాయపడే వాడెవడూ ఉండడు.[127]

వారు అల్లాహ్ వైపుకు మరలి, పశ్చాత్తాపం చెందగా అల్లాహ్ వారి పశ్చాత్తాపాన్ని ఆమోదించాడు. వారికి ఒక అవకాశం ఇచ్చాడు. కాని ఆ అవకాశాన్ని కూడా వారిలోని చాలామంది సద్వినియోగం చేసుకోలేదు. ఫలితంగా మళ్ళీ వారిపై దైవశిక్ష విరుచుకుపడింది.

125. 17వ ఆయతులో కూడా ఈ విషయం చెప్పబడింది. గ్రంథవహుల మార్గవిహీనత ప్రస్తావనకు రావటం వల్ల మరోసారి ఈ విషయం పునరావృతమయింది. ఏసును దేవుడుగా తలపోస్తున్న క్రైస్తవ వర్గం వారి అతివాదం ఇక్కడ ఖండించబడింది.

126. మర్యమ్ కుమారుడగు మసీహ్ (ఏసుక్రీస్తు) పాలు తాగుతున్న పసితనంలోనే మాట్లాడటం మొదలుపెట్టి, అన్నిటికన్నా ముందు తాను 'దేవుని దాసుణ్ణి' అని ప్రకటించాడు (సాధారణంగా రెండేళ్ళకన్నా తక్కువ వయసులో ఉన్న పసిపిల్లలు మాట్లాడలేరు). ఆయన (ఏసు) ఇలా అన్నారు : "నేను అల్లాహ్ దాసుడను, ఆయన ప్రవక్తను. ఆయన నాకు గ్రంథాన్ని కూడా వొసగాడు" (మర్యమ్ – 30). అంటే తాను దేవుని దాసుణ్ణి అని ఆయన నొక్కి వక్కాణించారు. పెద్దవారయిన తర్వాత కూడా ఆయన తన జాతి వారికి ఈ సందేశమే యిచ్చారు. ఆయన (ఏసు) ఇలా అన్నారు: "నిశ్చయంగా అల్లాహ్ నాకూ ప్రభువే, మీకూ ప్రభువే. కాబట్టి మీరంతా ఆయన దాస్యమే చేయండి. ఇదే రుజుమార్గం" (ఆలి ఇమ్రాన్ : 51). తల్లి ఒడిలో

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ ثَالِثُ ثَلَاثَةٍ ۘ وَمَا مِنْ إِلَٰهٍ إِلَّا
إِلَٰهٌ وَاحِدٌ ۚ وَإِن لَّمْ يَنتَهُوا عَمَّا يَقُولُونَ لَيَمَسَّنَّ الَّذِينَ كَفَرُوا
مِنْهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٧٣﴾

**73** “అల్లాహ్ ముగ్గురిలో మూడవవాడు” అని అన్నవారు కూడా ముమ్మాటికీ తిరస్కారానికి (కుఫ్ర్‌కు) పాల్పడినట్లే.[128] వాస్తవానికి ఒక్కడైన అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేనేలేడు. ఒకవేళ వారు గనక తమ ఈ మాటలను మానుకోకపోతే, వారిలో తిరస్కారవైఖరిపై ఉండే వారికి బాధాకరమైన శిక్ష తప్పకుండా అంటుకుంటుంది.

ఉన్నప్పుడు ఆయన చెప్పింది కూడా యిదే (చూడండి : మర్యమ్ సూరా 36వ వచనం). ప్రళయదినానికి ముందు ఆయన దివి నుంచి భువికి దిగివచ్చినప్పుడు కూడా ప్రపంచ మానవాళిని దేవుని ఏకత్వం మరియు దైవారాధన వైపుకే పిలుస్తారు గాని తనను పూజించమని చెప్పరు. ఈ విషయం సహీహ్ హదీసుల ద్వారా రూఢీ అవుతోంది. ముస్లిం విద్వాంసులందరి మధ్యా ఈ విషయంపై ఏకాభిప్రాయం ఉంది.

127. ఏసుక్రీస్తు (ఈసా అలైహిస్సలాం) పాలు త్రాగే వయసులోనే తాను దేవుని దాసుణ్ణి, దేవుని ప్రవక్తను అని చెప్పటమేగాక, పెద్దయిన తర్వాత కూడా ఇదే ప్రకటన చేశారు. దాంతో పాటు షిర్క్ (బహుదైవారాధన)ను ఖండించారు. షిర్క్ యొక్క భయంకరమైన పర్యవసానాన్ని కూడా స్పష్టపరిచారు. షిర్క్ మూలంగా నరకంలోకి నెట్టివేయబడినవాణ్ణి బయటికి తీసేవాడెవడూ ఉండడని హెచ్చరించారు.

128. క్రైస్తవుల్లోని ఇంకొక వర్గం వారి గురించి ఇక్కడ ప్రస్తావించటం జరిగింది. వారు “త్రిత్వం” పై విశ్వాసం కలిగి ఉండేవారు. దీనికోసం వారు యిచ్చిన నిర్వచనంపై స్వయంగా వారిలోనే విభేదాలున్నాయి. మొత్తానికి వీరు అల్లాహ్‌తోపాటు మరో యిద్దరికి – అంటే ఈసా (అలైహిస్సలాం)ను, ఆయన తల్లి మర్యమ్ (అలైహిస్సలాం)ను కూడా దైవాలుగా కొలిచారు. కాని ఈ మేరకు ఈసా (అలైహిస్సలాం) ఎన్నడూ చెప్పలేదు. ఆ విషయమే ఖుర్ఆన్ ఈ విధంగా వివరించింది. తీర్పుదినాన సర్వలోక ప్రభువగు అల్లాహ్ హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు) నుద్దేశించి ఇలా అడుగుతాడు : “మర్యమ్ కుమారుడవైన ఓ ఈసా! అల్లాహ్‌ను వదలి నన్నూ, నా తల్లిని దైవాలుగా చేసుకోండి అని నువ్వు జనులతో చెప్పావా?” (అల్ మాయిద – 116). ప్రశ్నించే ఈ తీరునుబట్టి బోధపడేదేమిటంటే ఏసుక్రీస్తును, ఆయన తల్లిని కూడా క్రైస్తవులు దైవాలుగా తలపోశారు. వారి దృష్టిలో అల్లాహ్ మూడవవాడు. ఏసును దేవుడుగా నమ్మినవారు

**74** వారు అల్లాహ్ వైపునకు మరలరా? క్షమాపణ కోసం ఆయన్ని వేడుకోరా? అల్లాహ్ అపారంగా క్షమించేవాడు, అమితంగా కరుణించేవాడు కూడా.

أَفَلَا يَتُوبُونَ إِلَى اللَّهِ وَيَسْتَغْفِرُونَهُ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٧٤﴾

**75** మర్యమ్ కుమారుడైన మసీహ్ ఒక ప్రవక్త తప్ప మరేమీ కాదు. ఆయనకు మునుపు కూడా ఎంతోమంది ప్రవక్తలు గతించారు. ఆయన తల్లి సద్వర్తనురాలు.[129] ఆ తల్లీ కొడుకులిరువురూ అన్నం తినేవారే.[130] చూడు, మేము వారి ముందు ఏ విధంగా నిదర్శనాలను విశదీకరిస్తున్నామో! అయినా వారు ఎలా తిరిగిపోతున్నారో చూడు!

مَا الْمَسِيحُ ابْنُ مَرْيَمَ إِلَّا رَسُولٌ قَدْ خَلَتْ مِن قَبْلِهِ الرُّسُلُ وَأُمُّهُ
صِدِّيقَةٌ كَانَا يَأْكُلَانِ الطَّعَامَ انظُرْ كَيْفَ نُبَيِّنُ لَهُمُ الْآيَاتِ
ثُمَّ انظُرْ أَنَّىٰ يُؤْفَكُونَ ﴿٧٥﴾

అవిశ్వాసానికి పాల్పడినట్లే, ముగ్గురిలో మూడవవాడు అల్లాహ్ అనే 'త్రిత్వం' భావనను కలిగి ఉన్నవారు కూడా అవిశ్వాసానికి ఒడిగట్టారు.

129. అరబీలో మర్యమ్ నుద్దేశించి **'సిద్దీఖతున్'** అని అనటం జరిగింది. సిద్దీఖతున్ అంటే విశ్వాసురాలు, భక్తురాలు అన్న అర్థాలు వస్తాయి. ఆమెగారు సయితం ఈసాను దైవప్రవక్తగా విశ్వసించటమే గాక, ఆయన ఇచ్చే సందేశాన్ని సత్యమని ధృవీకరించారు. దీన్నిబట్టి అర్థమయ్యేదేమిటంటే ఆమెగారు దైవప్రవక్తల కోవకు చెందిన వారు కారు. కొంతమంది హజ్రత్ మర్యమ్‌తో పాటు ఇస్హాఖ్ (అలైహిస్సలాం) తల్లి అయిన హజ్రత్ సారాను, హజ్రత్ మూసా (అలైహిస్సలాం) తల్లిని కూడా దైవప్రవక్తలుగా తలపోశారు. వారి ఈ తలంపు సరైందికాదు. వారు తమ తలంపుకు ఆధారాలు కూడా పేర్కొన్నారు. హజ్రత్ మర్యమ్‌తోనూ, హజ్రత్ సారాతోనూ దైవదూతలు మాట్లాడారనీ, హజ్రత్ మూసా తల్లిగారి వద్దకు దేవుడు స్వయంగా వహీ పంపాడని, అందువల్ల ఈ ముగ్గురినీ దైవప్రవక్తలుగా భావించవచ్చన్నది వీరి వాదన. అయితే అత్యధిక మంది విద్వాంసుల దృష్టిలో ఈ వాదన అత్యంత బలహీనమైనది. పైగా ఇది, "మేము పంపిన ప్రవక్తలంతా పురుషులే" (యూసుఫ్ – 109) అన్న దైవవాక్కుకు విరుద్ధంగా ఉంది. అందువల్ల ఈ వాదన పరిగణనలోకి తీసుకోదగ్గది కాదు.

130. ఏసుక్రీస్తుగానీ, మర్యమ్‌గానీ దేవుళ్లు కారనడానికి, వారు మానవులు మాత్రమేనని చెప్పటానికి ఇది ప్రబల తార్కాణం. ఎందుకంటే అన్నపానీయాలు మానవ అవసరాలు. దేవుడైన వాడు ఇలాంటి అక్కరలకు అతీతుడై ఉంటాడు.

قُلْ أَتَعْبُدُونَ مِنْ دُونِ اللَّهِ مَا لَا يَمْلِكُ لَكُمْ ضَرًّا وَلَا نَفْعًا
وَاللَّهُ هُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٧٦﴾

**76** వారితో ఇలా చెప్పు : ఏమిటీ, మీరు అల్లాహ్‌ను కాదని మీకు నష్టంగానీ, లాభంగానీ చేకూర్చే అధికారం లేని వారిని ఆరాధిస్తున్నారా? అల్లాహ్ మాత్రమే అన్నీ వినేవాడు, సర్వమూ తెలిసినవాడు.[131]

قُلْ يَا أَهْلَ الْكِتَابِ لَا تَغْلُوا فِي دِينِكُمْ غَيْرَ الْحَقِّ
وَلَا تَتَّبِعُوا أَهْوَاءَ قَوْمٍ قَدْ ضَلُّوا مِنْ قَبْلُ
وَأَضَلُّوا كَثِيرًا وَضَلُّوا عَنْ سَوَاءِ السَّبِيلِ ﴿٧٧﴾

**77** ఇలా చెప్పేయి : "ఓ గ్రంథవహులారా! మీరు మీ ధర్మంలో అన్యాయంగా హద్దులు మీరకండి.[132] పూర్వం తాము మార్గం నుంచి తప్పడమేగాక, ఎంతో మందిని మార్గం నుంచి తప్పించి రుజు మార్గభ్రష్టులైన వారి మనోవాంఛలను అనుసరించకండి."[133]

131. బహు దైవారాధకుల అవివేకాన్ని, అమాయకత్వాన్ని యిక్కడ ఎత్తి చూపటం జరిగింది. ఎందుకంటే వారు తమకు ఏమాత్రం లాభనష్టాలు చేకూర్చలేని వస్తువులను, వ్యక్తులను ఆరాధ్య దైవాలుగా చేసుకున్నారు. లాభనష్టాల సంగతి అలా ఉంచండి, కనీసం తమను మొరపెట్టుకునే వారి మొరలను ఆలకించే, వారి మనోరథాన్ని తెలుసుకునే శక్తి కూడా వాటికి (వారికి) లేదు. ఈ శక్తి ఒక్క అల్లాహ్‌కే స్వంతం. అందుకే కష్టాల నుంచి గట్టెక్కించేవాడు, అక్కరలను తీర్చేవాడు అల్లాహ్ మాత్రమే.

132. అంటే సత్యాన్ని నమ్మి నడుచుకునే విషయంలో హద్దుమీరి ప్రవర్తించరాదని భావం. దేన్ని ఏ మేరకు ఆచరించమని అనబడిందో ఆ మేరకే ఆచరించాలి. ధర్మంలో ఏ వస్తువుకు ఏ స్థాయి ఉందో దాన్ని ఆ స్థానంలోనే ఉంచాలి. భక్తీ విశ్వాసాలలో అవధులు మీరి దైవదౌత్యాన్ని, దైవప్రవక్తను దైవత్వపు స్థానంలో ప్రతిష్ఠించటం ఎంతమాత్రం తగదు. కాని గ్రంథవహులైన మీరు (క్రైస్తవులు) దైవప్రవక్త ఈసా (ఏసుక్రీస్తు – అలైహిస్సలాం)ను ఏకంగా దైవత్వపు స్థానంలో కూర్చోబెట్టి ధర్మంలో అతిశయిల్లారు. హద్దుమీరి ప్రవర్తించారు. ఈ 'అతివాదం' అన్ని కాలాలూ, అన్ని యుగాల్లోనూ షిర్కుకు, అపమార్గానికి ద్వారం తెరిచింది. సాధారణంగా మనిషి తాను నమ్మే వారిని గాఢంగా ప్రేమిస్తాడు. ఈ ప్రేమ ఒక్కోసారి శృతి మించి రాగాన పడుతుంది. తమ మధ్యన ఉన్న ఇమామును, నాయకుణ్ణి, గురువును కూడా పైగంబరుల మాదిరిగా పరమ పునీతులుగా తలపోస్తాడు. అందుకే వారిని విమర్శకు అతీతులుగా భావిస్తాడు. దురదృష్టవశాత్తూ ఈ 'అతివాదం' ముస్లిం సమాజంలోనూ జొరబడింది. వారు కొంతమంది ఇమాముల పట్ల గల అభిమానంలో అతిశయిల్లి వారి అభిప్రాయాలను,

78 ఇస్రాయీలు సంతతిలోని అవిశ్వాసులు దావూదు నోట, మర్యమ్ పుత్రుడైన ఈసా నోట శపించబడ్డారు.[134] ఎందుకంటే వారు అవిధేయతకు పాల్పడేవారు. హద్దుమీరి ప్రవర్తించేవారు.[135]

لُعِنَ الَّذِينَ كَفَرُوا مِن بَنِي إِسْرَائِيلَ عَلَىٰ لِسَانِ دَاوُودَ وَعِيسَى ابْنِ مَرْيَمَ ۚ ذَٰلِكَ بِمَا عَصَوا وَّكَانُوا يَعْتَدُونَ ﴿٧٨﴾

79 వారు, తాము చేసే చెడు పనుల నుండి ఒండొకరిని నిరోధించేవారు కారు.[136] వారు చేస్తూ ఉండినది బహుచెడ్డది.

كَانُوا لَا يَتَنَاهَوْنَ عَن مُّنكَرٍ فَعَلُوهُ ۚ لَبِئْسَ مَا كَانُوا يَفْعَلُونَ ﴿٧٩﴾

తీర్పులను, ఇజ్తెహాద్‌ను శిరోధార్యంగా తీసుకోవటమేగాక వాటికి దైవప్రవక్త (సఅసం) ప్రవచనాలకన్నా ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఆపాదించారు. మితిమీరి ప్రవర్తించటంలో ఇది కూడా ఒక భాగమే.

133. అంటే ధర్మావలంబన విషయంలో మీరు మీ పూర్వీకుల అడుగులకు మడుగులొత్తకండి. ఒక దైవప్రవక్తను సరాసరి దేవునిగా చేసేసి, తాము దారి తప్పింది గాక, ఇతరులను సయితం పెడత్రోవ పట్టించే వారు మీకు మార్గదర్శకులెలా అవుతారు?

134. అంటే జబూర్ గ్రంథం హజ్రత్ దావూదు (అలైహిస్సలాం)పై, బైబిలు గ్రంథం హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) పై అవతరింపజెయ్యబడినపుడు ఈ విధంగా శపించటం జరిగింది. ఇప్పుడు అంతిమ దైవప్రవక్త (స)పై అవతరింప జెయ్యబడిన దివ్య ఖుర్‌ఆన్‌లో కూడా అవిశ్వాసులు ఇదేవిధంగా శపించబడ్డారు. శాపం అంటే దైవ కారుణ్యానికి, శ్రేయోసాఫల్యాలకు దూరంగా ఉంచటం అని భావం.

135. ఈ శాపానికి కారణాలు రెండు. ఒకటి : అల్లాహ్ విధించిన వాటిని నెరవేర్చకుండా ఉండటం. హరామ్ (నిషిద్ధ) విషయాల వెనుకపడటం. రెండు: ధర్మం విషయంలో అతిశయిల్లటం. లేనిపోని వాటిని ధర్మంలో జొప్పించి, దాని రూపురేఖలను మార్చి వేయటం.

136. అంతేకాదు, వారికి సమాజంలో ప్రబలుతున్న చెడుల పట్ల ఏ మాత్రం బాధ ఉండేది కాదు. ఎందుకంటే వారు స్వయంగా చెడుల ఊబిలో కూరుకుని ఉండేవారు. చెడుల నుంచి ఆపే పనిచేయకపోవటం వారి పాలిట శాపంగా పరిణమించిందని పండితులు వ్యాఖ్యానించారు. చెడు తమ కళ్ల ముందరే జరుగుతున్నా, దాన్ని అడ్డుకోకుండా చూసీ చూడనట్లుగా ప్రవర్తించటం చాలా పెద్దనేరం. ఇది దైవాగ్రహానికి కారణభూత మవుతుంది. హదీసులో కూడా ఈ అపరాధానికి ఒడిగట్టిన వారిని గట్టిగా హెచ్చరించటం జరిగింది. ఒక హదీసులో మహనీయ ముహమ్మద్ (సఅసం) ఇలా

تَرٰى كَثِيْرًا مِّنْهُمْ يَتَوَلَّوْنَ الَّذِيْنَ كَفَرُوْا لَبِئْسَ مَا قَدَّمَتْ لَهُمْ اَنْفُسُهُمْ اَنْ سَخِطَ اللّٰهُ عَلَيْهِمْ وَفِي الْعَذَابِ هُمْ خٰلِدُوْنَ ﴿٨٠﴾

**80** వారిలో చాలామందిని నీవు చూస్తావు, వారు అవిశ్వాసులతో స్నేహసంబంధాలు పెట్టుకుంటారు. వారు తమ స్వయం కోసం ఏదయితే ముందుకు పంపు కున్నారో అది చాలా చెడ్డది. అందుకే అల్లాహ్ వారిపట్ల అప్రసన్నుడయ్యాడు. వారు కలకాలం శిక్షలో పడి ఉంటారు.[137]

وَلَوْ كَانُوْا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالنَّبِيِّ وَمَاۤ اُنْزِلَ اِلَيْهِ مَا اتَّخَذُوْهُمْ اَوْلِيَآءَ وَلٰكِنَّ كَثِيْرًا مِّنْهُمْ فٰسِقُوْنَ ﴿٨١﴾

**81** వారికి అల్లాహ్ పట్ల, ప్రవక్త పట్ల, ప్రవక్తపై అవతరింపజేయబడిన దాని పట్ల విశ్వాసమే గనక ఉంటే వారు అవిశ్వాసులను స్నేహితులుగా చేసుకునే వారే కాదు. కాని వారిలో చాలా మంది దైవవిధేయతకు దూరమై పోయారు.[138]

ప్రవచించారు: ఇస్రాయీల్ సంతతివారిలో ప్రవేశించిన ప్రప్రథమ చెడుగు ఏమిటంటే ఒకవ్యక్తి చెడుకు పాల్పడుతుండగా మరో వ్యక్తి చూసి, "దైవానికి భయపడు. ఈ చెడు పనిని మానెయ్యి" అని చెబుతాడు. కాని ఆ మరునాడే చెడుకు పాల్పడిన ఆ వ్యక్తితో కలసి కూర్చోవటానికి, అతనితో కలసి తినడానికి, త్రాగడానికి ఏమాత్రం సిగ్గుపడడు. మరి వాస్తవానికి అతను దాన్ని అసహ్యించుకోవాల్సింది, అతనికి దూరంగా ఉండాల్సింది. ఈమాన్ (విశ్వాసం) కోరేది కూడా ఇదే. వారి ఈ ద్వంద్వ స్వభావం మూలంగా అల్లాహ్ వారి మధ్య వైమనస్యాన్ని సృష్టించాడు. కడకు వారు దైవాగ్రహానికి పాత్రులయ్యారు." తరువాత ఆయన (స) ఇలా అన్నారు : "దైవసాక్షి! మీరు తప్పకుండా ప్రజలకు మంచిని గురించి ఆదేశించండి. చెడుల నుంచి వారించండి. దుర్మార్గుని చేయిపట్టుకోండి (లేకపోతే మీకూ అదే గతి పడుతుంది)" (అబూ దావూద్ : కితాబుల్ మలాహిమ్–4336). ఈ విద్యుక్త ధర్మాన్ని గనక పరిత్యజిస్తే దైవ శిక్షకు గురికావలసి వస్తుందని, ఆ తరువాత దైవాన్ని వేడుకున్నా వేడుకోళ్లు స్వీకారయోగ్యం కాజాలవని వేరొక ఉల్లేఖనంలో చెప్పబడింది (ముస్నదె అహ్మద్ – సంపుటి : 5; పేజీ – 388).

137. ఇది అవిశ్వాసులతో చేసిన స్వార్థపూరిత చెలిమికి లభించిన పర్యవసానం. వారి ఈ వైఖరికి దేవుడు ఆగ్రహించాడు. ఈ ఆగ్రహం వారి నరక శిక్షకు ప్రధాన కారణ మయింది.

138. దీని భావమేమిటంటే మనోక్షేత్రంలో విశ్వాస (ఈమాన్) విత్తనం నాటుకున్నవారు అవిశ్వాసులతో ఎన్నడూ చెలిమి చెయ్యరు.

لَتَجِدَنَّ أَشَدَّ النَّاسِ عَدَاوَةً لِّلَّذِينَ آمَنُوا الْيَهُودَ وَالَّذِينَ أَشْرَكُوا ۖ وَلَتَجِدَنَّ أَقْرَبَهُم مَّوَدَّةً لِّلَّذِينَ آمَنُوا الَّذِينَ قَالُوا إِنَّا نَصَارَىٰ ۚ ذَٰلِكَ بِأَنَّ مِنْهُمْ قِسِّيسِينَ وَرُهْبَانًا وَأَنَّهُمْ لَا يَسْتَكْبِرُونَ ﴿٨٢﴾

**82** విశ్వాసుల పట్ల శత్రుత్వంలో అందరి కన్నా ఎక్కువగా కరడుగట్టినవారు యూదులు మరియు ముష్రిక్కులని నీవు తెలుసు కుంటావు.[139] ఇక విశ్వాసులతో స్నేహం విషయానికి వస్తే "మేము సహాయ కులం (నసారా లేక క్రైస్తవులం)" అని చెప్పుకునే వారిని నీవు ఎక్కువ సన్నిహితులుగా చూస్తావు. ఎందుకంటే వారిలో పండితులు, భవబంధాలకు దూరంగా ఉండే మతాచార్యులు[140] ఉన్నారు. ఇంకో విషయం ఏమిటంటే వారు అహంకారం చూపరు.

139. ఎందుకంటే యూదులలో అసూయాద్వేషాలు అధికం. వారు నిత్యం సత్యంపట్ల వైముఖ్య ధోరణిని ప్రదర్శిస్తారు. అహంకారంతో మత ప్రబోధకులను, విద్వాంసులను అగౌరవపరుస్తారు. అందుకే దైవప్రవక్తల్ని సయితం ధిక్కరించే, హతమార్చే ప్రవృత్తి వారిలో ప్రబలింది. ఆఖరికి వారు అంతిమ దైవప్రవక్త (సఅసం)ను సయితం హత్య చేసేందుకు అనేకసార్లు కుట్రపన్నారు. ఆయన (స)పై చేతబడి చేశారు. రకరకాలుగా ఆయన (స) లక్ష్యానికి అవరోధం కల్పించే నీచ ప్రయత్నాలు చేశారు. ఈ విషయంలో ముష్రిక్కులు కూడా దాదాపు ఇదేవిధంగా వ్యవహరించారు.

140. అరబీలో **'రుహ్బాన్'** అనబడింది. రుహ్బాన్ అంటే ఆరాధనాపరులు. ఏకాంత కుహరాల్లో దైవధ్యానం చేసుకునే వారని భావం. **'ఖిస్సీసీన్'** అంటే పండితులు, ప్రబోధకులు అని అర్థం. క్రైస్తవుల్లోని ఈ మతాచార్యులలో ధర్మజ్ఞానంతో పాటు వినయ వినమ్రతలు తొణికిసలాడుతాయి. ఎవరయినా మీ కుడి చెంపపై కొడితే వారికి ఎడమ చెంపను అప్పజెప్పండి అని వారి గ్రంథాలలో లిఖించబడి ఉంది. అంటే జగడాలకు, తగవులకు దూరంగా ఉండమని భావం. ఈ కారణంగా క్రైస్తవులు ముస్లింల పాలిట యూదులకన్నా చాలా దగ్గరివారు. అయితే ఇస్లాం పట్ల శత్రుత్వం విషయంలో క్రైస్తవులు ఇతరుల కన్నా కొంచెం మెతకవైఖరిని అవలంబించినప్పటికీ, 'వైరభావం' అనేది క్రైస్తవుల్లో కూడా ఉంది. శిలువ యుద్ధాలతో మొదలైన ఈ వైరవైఖరిని ఇప్పటిదాకా ఏదో ఒక విధంగా వారు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ మధ్యకాలంలో నయితే ఇస్లాంకు వ్యతిరేకంగా యూదులు – క్రైస్తవులు ఏకమై సంఘటితంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. అందుకే దివ్య ఖుర్ఆన్ ఉభయులతోనూ స్నేహబంధం కుదుర్చుకోరాదని తాకీదు చేసింది.

**83** ప్రవక్తపై అవతరించిన దానిని వారు విన్నప్పుడు, సత్యాన్ని గ్రహించిన కారణంగా వారి కళ్ళ నుంచి కన్నీరు ప్రవహించటం నీవు గమనిస్తావు. వారిలా అంటారు : “మా ప్రభూ! మేము విశ్వసించాము. కాబట్టి మా పేర్లను కూడా ధృవీకరించేవారితో పాటు వ్రాసుకో.

وَإِذَا سَمِعُوا مَا أُنزِلَ إِلَى الرَّسُولِ تَرَىٰ أَعْيُنَهُمْ تَفِيضُ مِنَ الدَّمْعِ مِمَّا عَرَفُوا مِنَ الْحَقِّ ۖ يَقُولُونَ رَبَّنَا آمَنَّا فَاكْتُبْنَا مَعَ الشَّاهِدِينَ ﴿٨٣﴾

**84** “మేము అల్లాహ్‌ను, మా వద్దకు వచ్చిన సత్యాన్ని విశ్వసించకుండా ఉండటానికి ఇక మా వద్ద మిగిలిన సాకు ఏముంది? మా ప్రభువు మమ్మల్ని సజ్జనుల సహచర్యంలో చేరుస్తాడన్న ఆశ మాకుంది.”[141]

وَمَا لَنَا لَا نُؤْمِنُ بِاللَّهِ وَمَا جَاءَنَا مِنَ الْحَقِّ وَنَطْمَعُ أَن يُدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ الصَّالِحِينَ ﴿٨٤﴾

141. అబిసీనియా (ఇథియోపియా) దేశంలో నివసించే క్రైస్తవుల నేపథ్యంలో ఈ ఆయతులు అవతరించాయి. అబిసీనియాలో అస్‌హమా నజాషీ అనే చక్రవర్తి ఉండేవాడు. అది క్రైస్తవ రాజ్యం. కొన్ని ఉల్లేఖనాల ప్రకారం దైవప్రవక్త (సఅసం) ఆ రోజుల్లో హజ్రత్ అమ్ర్ బిన్ ఉమయ్య జమ్రీ (రజి) ద్వారా నజాషీ చక్రవర్తికి ఒక లేఖను పంపించారు. ఆయన ఆ లేఖను నజాషీకి చదివి వినిపించారు. ఆ ఉత్తరంలోని సంగతిని గ్రహించిన నజాషీ, అప్పటికే మక్కా నుంచి తమ దేశానికి వలస వచ్చిన ముస్లిములను, జాఫర్ బిన్ అబీ తాలిబ్ (రజి)ను తన దర్బారుకు పిలిపించాడు. క్రైస్తవ మతాచార్యులను, పండితులను కూడా సమావేశపరిచాడు. ఖుర్‌ఆన్‌ను పారాయణం చేసి వినిపించమని హజ్రత్ జాఫర్ (రజి)ను పురమాయించాడు. నజాషీ చక్రవర్తి ఆజ్ఞానుసారం హజ్రత్ జాఫర్ (రజి) మర్యమ్ సూరాను చదివి వినిపించారు. ఈ సూరాలో ఏసుక్రీస్తు గొప్పదనాన్ని గురించి చెబుతూనే, ఆయన ఒక దైవప్రవక్త అనీ, దేవుని దాసుడనీ స్పష్టంగా చెప్పబడింది. ఈ సత్యాన్ని తెలుసుకుని వారంతా అమితంగా ప్రభావితులయ్యారు. వారి కళ్లు చెమ్మగిల్లాయి. వారంతా ఈ సత్యాన్ని విశ్వసించారు. మరికొంతమంది పండితుల అభిప్రాయం ప్రకారం స్వయంగా నజాషీ చక్రవర్తియే కొంతమంది క్రైస్తవ పండితులను ముహమ్మద్ (సల్లం) వద్దకు పంపాడు. వారి ముందు ముహమ్మద్ (సల్లం) ఖుర్‌ఆన్ చదివి వినిపించగానే వారు అప్రయత్నంగా కంటతడిపెట్టారు. ఇస్లాంను స్వీకరించారు. (ఫత్‌హుల్ ఖదీర్).

దివ్య ఖుర్‌ఆన్ ఆయతులను విన్నప్పుడు వారు ప్రభావితులైన తీరు ఇందులో అభివర్ణించబడింది. దివ్య ఖుర్‌ఆన్‌లో మరికొన్ని చోట్ల కూడా ఇటువంటి క్రైస్తవుల

**85** వారు ఈ విధంగా పలికినందుకు గాను అల్లాహ్ వారికి క్రింద కాలువలు ప్రవహించే స్వర్గ వనాలను ప్రసాదిస్తాడు. వారందులో కలకాలం ఉంటారు. సజ్జనులకు ఇలాంటి ప్రతిఫలమే లభిస్తుంది.

فَأَثَابَهُمُ اللَّهُ بِمَا قَالُوا جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ
فِيهَا ۚ وَذَٰلِكَ جَزَاءُ الْمُحْسِنِينَ ﴿٨٥﴾

**86** ఇకపోతే తిరస్కార వైఖరికి పాల్పడి, మా ఆయతులను ధిక్కరించేవారు – వారే నరకవాసులు.

وَالَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا أُولَٰئِكَ أَصْحَابُ الْجَحِيمِ ﴿٨٦﴾

**87** విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్ మీ కోసం ధర్మసమ్మతం (హలాల్) చేసిన పవిత్రమైన వస్తువులను మీ అంతటమీరుగా నిషేధించుకోకండి.[142] మితిమీరి పోకండి. నిశ్చయంగా అల్లాహ్ మితిమీరి పోయే వారిని ఇష్టపడడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تُحَرِّمُوا طَيِّبَاتِ مَا أَحَلَّ اللَّهُ لَكُمْ
وَلَا تَعْتَدُوا ۚ إِنَّ اللَّهَ لَا يُحِبُّ الْمُعْتَدِينَ ﴿٨٧﴾

---

ప్రస్తావన వచ్చింది. ఉదాహరణకు: ఆలి ఇమ్రాన్ సూరాలో ఇలా అనబడింది : "గ్రంథవహులలో కూడా కొందరు అల్లాహ్‌ను విశ్వసిస్తారు. నీ వైపుకు పంపబడిన ఈ గ్రంథాన్ని విశ్వసిస్తారు. స్వయంగా వారి వైపుకు ఇదివరకు పంపబడిన గ్రంథాన్ని కూడా విశ్వసిస్తారు. అల్లాహ్ సమక్షంలో వినమ్రులై ఉంటారు" (199).

హదీసు ద్వారా తెలిసే ఇంకొక విషయమేమిటంటే నజాషీ చక్రవర్తి చనిపోయాడన్న కబురు దైవప్రవక్త (సఅసం) కు అందినపుడు, ఆయన తన సహచరులను పిలిచి, "అబిసీనియాలో మీ సోదరుడు చనిపోయాడు. అతని అంత్యక్రియల నమాజు (జనాజా నమాజు) చేయండి" అని ఆజ్ఞాపించారు. తరువాత ఆయన ఎడారి మైదానంలో నజాషీ చక్రవర్తి నమాజె జనాజా (గాయిబానా) చేయించారు (సహీహ్ బుఖారీ : కితాబుల్ జనాయిజ్; సహీహ్ ముస్లిం : కితాబుల్ జనాయిజ్). ముహమ్మద్ (స) దైవదౌత్యంపై విశ్వాస ప్రకటన చేసిన గ్రంథవహులకు రెట్టింపు పుణ్యఫలం లభిస్తుందని వేరొక హదీసు ద్వారా తెలుస్తోంది (బుఖారీ – కితాబుల్ ఇల్మ్, కితాబున్నికాహ్.)

142. హదీసులో వచ్చింది : ఒక వ్యక్తి దైవప్రవక్త (సఅసం) సన్నిధిలోకి వచ్చి ఇలా విన్నవించుకున్నాడు – "దైవప్రవక్తా! నేను మాంసం తిన్నప్పుడల్లా నా మనోవాంఛలు నాపై ప్రాబల్యం వహిస్తున్నాయి. కాబట్టి నేను నా కోసం మాంసాన్ని నిషేధించు

وَكُلُوا مِمَّا رَزَقَكُمُ اللَّهُ حَلَالًا طَيِّبًا ۚ وَاتَّقُوا اللَّهَ الَّذِي أَنتُم بِهِ مُؤْمِنُونَ ﴿٨٨﴾

**88** అల్లాహ్ మీకు ప్రసాదించిన వాటిలో నుంచి ధర్మసమ్మతమైన, పరిశుద్ధమైన పదార్థాలను భుజించండి. మీరు విశ్వసించే అల్లాహ్‌కు భయపడండి.

لَا يُؤَاخِذُكُمُ اللَّهُ بِاللَّغْوِ فِي أَيْمَانِكُمْ وَلَٰكِن يُؤَاخِذُكُم بِمَا عَقَّدتُّمُ الْأَيْمَانَ ۖ فَكَفَّارَتُهُ إِطْعَامُ عَشَرَةِ مَسَاكِينَ

**89** మీరు చేసే అర్థంలేని ప్రమాణాలను గురించి అల్లాహ్ మిమ్మల్ని నిలదీయడు. అయితే మీరు పటిష్టపరచిన ప్రమాణాలను గురించి ఆయన మిమ్మల్ని తప్పకుండా నిలదీస్తాడు.[143] (అటువంటి

కున్నాను" అని అన్నాడు. అప్పుడు ఈ ఆయతు అవతరించింది (సహీహ్ తిర్మిజీ : లిల్ అల్ బానీ – సంపుటి 3 : పేజీ – 46). మరికొంతమంది సహాబీలు వైరాగ్యానికి, దైవభక్తికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడానికి కొన్ని హలాల్ విషయాలకు దూరంగా ఉండసాగారు. ఉదాహరణకు : పెళ్లి చేసుకోవటం, రాత్రిపూట నిద్రించటం, పగటిపూట అన్నం తినటం వంటివి మానుకున్నారు. ఈ విషయం దైవప్రవక్త (స)కు తెలియగా, అలా చేయవద్దని ఆయన వారించారు. హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) అనే సహాబి తన భార్యకు దూరంగా ఉండసాగారు. ఆయన భార్య చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని దైవప్రవక్త (స) ఆయన్ని కూడా మందలించారు (హదీసు గ్రంథాల ఆధారంగా). మొత్తానికి ఈ ఆయతు ద్వారానూ, హదీసుల ద్వారానూ బోధపడేదేమిటంటే దేవుడు ధర్మసమ్మతంగా ఖరారు చేసిన ఏ వస్తువునయినా మనుషులు తమంతట తాముగా నిషేధించుకోవటం లేక వాటికి దూరంగా ఉండటం భావ్యం కాదు. ఈ ధర్మాధర్మాలు అన్నపానీయాలకు సంబంధించినవైనా, వస్త్రధారణకు సంబంధించినవైనా, లైంగిక వాంఛలకు సంబంధించినవైనా – వాటిని అవలంబించటంలోనే అందం ఉంది. మానవ సభ్యతా సంస్కృతులకు, మనుగడకు ఇవి ప్రాణం వంటివి.

**గమనిక :** ఒక్క స్త్రీ విషయంలో తప్ప, మిగతా విషయాల్లో ఎవరయినా ఒక వస్తువును తన కోసం హరాం చేసుకున్నంత మాత్రాన అది హరామ్ అయిపోదు. ఈ సందర్భంగా కొంతమంది పండితుల అభిప్రాయమేమంటే, అతడు హరామ్ అని చెప్పినందుకుగాను పరిహారం చెల్లించవలసి ఉంటుంది. కొంతమంది విద్వాంసులు పరిహారం చెల్లించనవసరం లేదని అంటున్నారు. ఇలాంటి వారిలో ఇమామ్ షౌకానీ కూడా ఉన్నారు. కాని ఇమామ్ ఇబ్నె కసీర్ ఇలా వ్యాఖ్యానించారు: "ఈ ఆయతు తర్వాత అల్లాహ్ ప్రమాణానికి పరిహారం నిర్ధారించాడు. దీన్నిబట్టి ధర్మమైన దానిని

مِنْ اَوْسَطِ مَا تُطْعِمُوْنَ اَهْلِيْكُمْ اَوْ كِسْوَتُهُمْ اَوْ تَحْرِيْرُ رَقَبَةٍ ۗ
فَمَنْ لَّمْ يَجِدْ فَصِيَامُ ثَلٰثَةِ اَيَّامٍ ۗ ذٰلِكَ كَفَّارَةُ اَيْمَانِكُمْ

(ప్రమాణభంగానికి మీరు చెల్లించవలసిన) పరిహారం ఏమిటంటే, మీరు మీ ఇంటి వారికి పెట్టే[144] మధ్యరకపు అన్నం పది మంది పేదలకు తినిపించాలి లేదా వారికి బట్టలుపెట్టాలి[145] లేదా ఒక బానిసకో,

అధర్మంగా చేసుకోవటం అంటే అది ప్రతినబూనటంతో సమానమే. అది పరిహారాన్ని కోరుతుంది" – అయితే ఈ వ్యాఖ్య ప్రామాణిక హదీసుల ముందు నిలదొక్కుకోజాలదు. కనుక షౌకానీ గారి అభిప్రాయమే సరైనదని తెలుస్తోంది.

143. ప్రమాణాన్ని అరబీలో **హల్ఫ్** లేక **యమీన్** అని పిలుస్తారు. ఈ ప్రమాణం మూడు రకాలుగా ఉంటుంది. 1. లఘ్వున్ 2. గమూస్ 3. ముఅఖ్ఖదతున్.

**1. లఘ్వున్ :** అంటే మనిషి అర్థంపర్థం లేకుండా చీటికీ మాటికీ ఒట్టేసి మరీ చెప్పటం. దీన్ని తన ఊతపదంగా చేసుకోవటం. ఇటువంటి ప్రమాణాల గురించి పట్టింపు ఉండదు.

**2. గమూస్ :** అంటే మనిషి ఎదుటివారిని మోసగించటానికి ఉద్దేశ్యపూర్వకంగా చేసే అబద్ధపు ప్రమాణం. ఇది మహాపరాధం. ఘోరాతిఘోర పాపం. ఇటువంటి ప్రమాణానికి పరిహారం ఉండదు.

**3. ముఅఖ్ఖదతున్ :** అంటే మనిషి తన మాటను దృఢం చేయడానికి ఉద్దేశ్యపూర్వకంగా ప్రమాణం చేయటం. ఇటువంటి బాసను గనక అతను తప్పితే పై ఆయతులో పేర్కొనబడిన పరిహారం (కఫ్ఫారా) చెల్లించవలసి ఉంటుంది.

144. ఈ అన్నం ఏ పరిమాణంలో ఉండాలి అన్న విషయమై ప్రామాణిక ఉల్లేఖనం ఏదీ లేదు. అయితే ఇమామ్ షాఫయిగారు ఒక్కో పేదవానికి ఒక 'ముద్' ఆహారం పెట్టాలని అభిప్రాయపడ్డారు. దీనికోసం ఆయన, రమజాన్ మాసంలో ఉపవాసస్థితిలో భార్యతో సంభోగించిన పాపానికి పరిహారంగా పేదలకు అన్నం పెట్టమని చెబుతున్న హదీసును ఆధారంగా తీసుకుని ఈ నిర్ధారణకు వచ్చారు. ఎందుకంటే సదరు వ్యక్తికి దైవప్రవక్త (స) 15 'సా'ల ఖర్జూరాలు ఇచ్చి, వాటిని 60 మంది పేదవారికి పంచిపెట్టమన్నారు. ఒక 'సా' 4 'ముద్'లకు సమానం. దీని ప్రకారం ప్రమాణ భంగానికి పరిహారం క్రింద పదిమంది నిరుపేదలకు ఒక్కొక్కరికి ఒక్కో ముద్ ఆహారం సమకూరిస్తే సరిపోతుంది (పది 'ముద్'లు కలిపితే మొత్తం దాదాపు ఆరు కిలోలు అవుతాయి) (ఇబ్నె కసీర్).

145. బట్టలు పెట్టే విషయంలోనూ భిన్నాభిప్రాయం ఉంది. సాధారణంగా ఒక మనిషి నమాజ్ చేసుకునేందుకు వీలుగా సరిపోయే ఒక జత బట్టలన్న అర్థం వస్తుంది. మరి

إِذَا حَلَفْتُمْ ۚ وَاحْفَظُوا أَيْمَانَكُمْ ۚ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمْ آيَاتِهِ لَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿٨٩﴾

బానిసరాలికో స్వేచ్ఛ నొసగాలి.[146] ఇవేవీ చేయలేనివారు మూడు రోజుల పాటు ఉపవాసం పాటించాలి[147] – మీరు ప్రమాణాలు చేసినప్పుడు (వాటిని భంగ పరచినందుకుగాను ఇచ్చే) ప్రమాణాల పరిహారం ఇది. అందుకే మీరు ప్రమాణాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండండి. ఈ విధంగా మీరు కృతజ్ఞతా పూర్వకంగా మసలుకునేందుకుగాను అల్లాహ్ మీకోసం తన ఆదేశాలను తేటతెల్లం చేస్తున్నాడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنَّمَا الْخَمْرُ وَالْمَيْسِرُ وَالْأَنْصَابُ وَالْأَزْلَامُ رِجْسٌ مِنْ عَمَلِ الشَّيْطَانِ فَاجْتَنِبُوهُ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٩٠﴾

**90** ఓ విశ్వసించిన వారలారా! సారాయి, జూదం, బలిపీఠాలు, జోస్యం కోసం వాడే బాణాలు– ఇవన్నీ పరమ జుగుప్సాకరమైన విషయాలు, షైతాన్ చేష్టలు. కాబట్టి వాటికి దూరంగా ఉండండి. మీరలా చేస్తే సాఫల్యం పొందవచ్చు.[148]

కొంతమంది ఇంతకు ముందు అంశంలో పేర్కొనబడిన ఆహార పరిమాణాన్ని, అలాగే ఇందులోని వస్త్ర నిర్ణయాన్ని ప్రాంతీయ ప్రజల పరిస్థితులను బట్టి నిర్ణయించాలని అభిప్రాయపడ్డారు. అంటే వీటిని కాలాన్నిబట్టి, ప్రాంతాన్నిబట్టి, ప్రజల స్థితిగతులను బట్టి నిర్ణయించవచ్చన్నమాట. వివరాలకు ఈ ఆయతుకు వ్యాఖ్యానంగా ఇబ్నె కసీర్ వెల్లడించిన అభిప్రాయాన్ని అధ్యయనం చెయ్యవచ్చు.

146. పొరబాటున జరిగిన హత్యకు చెల్లించవలసిన 'దియత్'ను పోలుస్తూ ఇక్కడ కూడా ముస్లిం బానిసను లేక బానిసరాలిని మాత్రమే విడుదల చేయాలని కొంతమంది పండితులు భావిస్తున్నారు. అయితే ఈ ఆయతులో అలాంటి ఆంక్షలేవీ లేవనీ, స్వేచ్ఛవొసగబడే బానిస ముస్లిం అయినా, అవిశ్వాసి అయినా ఫరవాలేదని ఇమామ్ షౌకానీ అంటున్నారు.

147. పైన పేర్కొనబడిన మూడింటిలో ఏ ఒక్కటీ నెరవేర్చగలిగే శక్తిలేని వారు మూడురోజుల పాటు ఉపవాసం పాటిస్తే సరిపోతుంది. ఈ ఉపవాసాలు నిరంతరం (మధ్యలో నాగాలేకుండా) పాటించాలని కొంతమంది విద్వాంసులు అభిప్రాయపడుతుండగా, వీలునుబట్టి పాటించినా సరిపోతుందని మరి కొంతమంది అంటున్నారు.

148. సారాయి గురించి ఇవ్వబడిన మూడవ ఆదేశం యిది. మొదటి రెండు ఆదేశాలలో

إِنَّمَا يُرِيدُ الشَّيْطٰنُ أَن يُوقِعَ بَيْنَكُمُ الْعَدَاوَةَ وَالْبَغْضَاءَ
فِي الْخَمْرِ وَالْمَيْسِرِ وَيَصُدَّكُمْ عَن ذِكْرِ اللّٰهِ وَعَنِ الصَّلٰوةِ فَهَلْ
أَنتُم مُّنتَهُونَ ﴿٩١﴾

**91** సారాయి, జూదాల ద్వారా మీ మధ్య విరోధాన్ని, ద్వేషాన్ని సృజించాలనీ, అల్లాహ్ స్మరణ నుంచీ, నమాజు నుంచీ మిమ్మల్ని దూరంగా ఉంచాలని[149] షైతాను కోరుకుంటున్నాడు. కనుక ఇకనయినా వాటిని మానుకోండి.

స్పష్టంగా దీన్ని గురించి వారించటం జరగలేదు. కాని ఇక్కడ దీనిని, దీంతోపాటు జూదం, బహుదైవోపాసనా స్థలాలు, పాచికల ద్వారా జోస్యం తెలుసుకోవటం – వీటన్నిటినీ పరమ జుగుప్సాకరమైనవి (రిజ్స్)గా పేర్కొని అత్యంత స్పష్టమైన మాటల్లో వాటన్నిటినీ నిషేధించటం జరిగింది. అంతేకాదు, వీటివల్ల కలిగే దుష్పరిణామాన్ని గురించి కూడా యిక్కడ హెచ్చరించటం గమనార్హం. ఆఖరికి మీరు వీటిని ఇకనయినా మానుకుంటారా? లేదా? అని చెప్పి విశ్వాసులకు పరీక్ష పెట్టడం జరిగింది. నికార్సయిన విశ్వాసులంతా ఈ ఆయతు అవతరించగానే దేవుని అభిమతాన్ని పసిగట్టి మద్యసేవనాన్ని పరిత్యజించారు. "ఓ ప్రభూ! మేము వీటిని మానుకున్నాము" అని క్రియాత్మకంగా సమాధానమిచ్చారు (ముస్నదె అహ్మద్–సంపుటి : 2, పేజీ – 351). కాని నేటి ఆధునిక "మేధావులు" కొందరు దీనిపై తలతిక్క ప్రశ్నలు వేస్తున్నారు. సారాయిని హరామ్‌గా ప్రకటించిన ఆయతు ఖుర్ఆన్‌లో ఎక్కడా లేదే?! అని అంటున్నారు.

సారాయిని ఒక పైశాచిక చేష్టగా అభివర్ణించి, దానికి దూరంగా ఉండమని చెప్పటం హరామ్ కాకపోతే ఏమిటి? ఆధునిక సోకాల్డ్ పండితులు దాన్ని నిషేధాజ్ఞల జాబితాలో చేర్చకపోతే అది వారి ఖర్మ. దాని ద్వారా వారు చెప్పదలచిందేమిటీ? ఒక నీచమయిన పని, షైతాన్ చేష్ట కూడా ధర్మసమ్మతం కాగలదని వారు రుజువు చెయ్యదలుస్తున్నారా? సాఫల్యానికి దోహదపడే వస్తువులు – పతనానికి కారణభూతమయ్యే వస్తువులు రెండునూ ధర్మసమ్మతమైనవేనని వారు చెప్పదలుస్తున్నారా? ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

149. సారాయి, జూదం వల్ల పొడసూపే మరిన్ని చెడుగులు యిక్కడ పేర్కొనబడ్డాయి. ఆ చెడుగులు సామాజికమైనవీ, ధార్మికమైనవీ కావచ్చు. అందుకే మద్యపానాన్ని "అపరాధాల అమ్మ"గా అభివర్ణించటం జరిగింది. అలాగే జూదం కూడా పరమ దరిద్రమైన వ్యసనం. ఈ వ్యసనానికి దాసోహమన్న వ్యక్తి ఎందుకూ పనికిరానివాడుగా మారిపోతాడు. గొప్ప గొప్ప జమీందారులు, శ్రీమంతులే దీని వాతన పడి బిచ్చగాళ్లుగా మారిపోయారు.

**92** అల్లాహ్‌కు విధేయత చూపండి. ఆయన ప్రవక్తకు విధేయత చూపండి. (చెడుల పట్ల) కడు జాగ్రత్తగా ఉండండి. ఒకవేళ మీరు గనక విముఖత చూపితే, మా ప్రవక్తపై ఉన్న బాధ్యతల్లా స్పష్టంగా విషయాన్ని అందజేయటం వరకేనని తెలుసుకోండి.

وَأَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ وَاحْذَرُوا ۚ فَإِن تَوَلَّيْتُمْ فَاعْلَمُوا أَنَّمَا عَلَىٰ رَسُولِنَا الْبَلَاغُ الْمُبِينُ ﴿٩٢﴾

**93** విశ్వసించి, సత్కార్యాలు చేసే వారు (ఇంతకు మునుపు) తిన్నదానికి, తాగిన దానికి వారిపై ఎటువంటి పాపం ఉండదు. కాకపోతే వారు ఇక మీదట భయభక్తులతో మెలగాలి, విశ్వసించి మంచిపనులు చెయ్యాలి. మళ్లీ భయభక్తుల వైఖరిని అవలంబించాలి, విశ్వసించాలి. మళ్ళీ అల్లాహ్‌కు భయపడుతూ సద్వర్తనులుగా మసలుకోవాలి. ఇటువంటి సద్వర్తనులనే అల్లాహ్ ప్రేమిస్తాడు.[150]

لَيْسَ عَلَى الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ جُنَاحٌ فِيمَا طَعِمُوا إِذَا مَا اتَّقَوا وَّآمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ ثُمَّ اتَّقَوا وَّآمَنُوا ثُمَّ اتَّقَوا وَّأَحْسَنُوا ۗ وَاللَّهُ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿٩٣﴾

**94** విశ్వాసులారా! మీ చేతులకూ, మీ ఈటెలకూ అందుబాటులో ఉన్న[151] కొన్ని వేట జంతువుల ద్వారా అల్లాహ్ మిమ్మల్ని పరీక్షిస్తాడు.[152] తనను చూడకుండానే

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَيَبْلُوَنَّكُمُ اللَّهُ بِشَيْءٍ مِّنَ الصَّيْدِ تَنَالُهُ أَيْدِيكُمْ وَرِمَاحُكُمْ لِيَعْلَمَ اللَّهُ مَن يَخَافُهُ بِالْغَيْبِ ۚ فَمَنِ اعْتَدَىٰ بَعْدَ

150. మద్యపానాన్ని నిషేధించిన తరువాత కొంతమంది ప్రవక్త సహచరులు (రజి) ఆలోచనలో పడిపోయారు. అంతకు ముందు చాలా మంది భక్తిపరులైన సహచరులు మద్యం సేవించేవారు. మరి చూడబోతే వారంతా విశ్వసించి మంచిపనులు చేసినవారే. వారిలో చాలామంది దైవమార్గంలో పోరాడి అమరగతి నొందారు. మరి వారి సంగతేమిటి? అన్నది వారి సందేహం. ఈ ఆయతు ద్వారా వారి సందేహనివృత్తి చేయబడింది. వారంతా ఈమాన్ (విశ్వాసం) మరియు తఖ్వా (దైవభక్తి) ప్రాతిపదికపైనే మరణించారని, ఎందుకంటే అప్పటికింకా మద్యపాన నిషేధాజ్ఞలు రాలేదని దీని భావం.

151. దగ్గరలో ఉన్న వేట జంతువులను, చిన్నపాటి జంతువులను సాధారణంగా చేత్తోటే పట్టుకోవటం జరుగుతుంది. దూరంలో ఉన్న వేట జంతువుల కోసం ఈటెలు, బాణాలు

ذٰلِكَ فَلَهٗ عَذَابٌ اَلِيْمٌ ﴿٩٤﴾

తనకు భయపడేవారెవరో తెలుసుకోవాలని. దీని తరువాత కూడా హద్దు మీరి ప్రవర్తించేవారికి వ్యధాభరితమైన శిక్ష ఉంటుంది.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَقْتُلُوا الصَّيْدَ وَاَنْتُمْ حُرُمٌ ۭ وَمَنْ قَتَلَهٗ مِنْكُمْ
مُّتَعَمِّدًا فَجَزَاۗءٌ مِّثْلُ مَا قَتَلَ مِنَ النَّعَمِ يَحْكُمُ بِهٖ ذَوَا عَدْلٍ

**95** ఓ విశ్వాసులారా! మీరు ఇహ్రాము స్థితిలో ఉన్నప్పుడు[153] వేట జంతువులను చంపకండి. మీలో ఎవరయినా ఉద్దేశ్య పూర్వకంగా[154] దానిని చంపినట్లయితే

ఉపయోగించబడేవి. అందువల్ల ఆనాటి స్థితిగతుల దృష్ట్యా ఈ విధంగా విషయం ప్రస్తావించబడింది. అయితే 'ఇహ్రామ్' స్థితిలో ఏ విధంగా వేటాడినా, ఏ ఆయుధాలతో పరికరాలతో వేటాడినా నిషిద్ధమే అవుతుంది.

152. వేట అరబ్బుల ఉపాధి అన్వేషణలో అంతర్భాగం. అందుకే దేవుడు ఇహ్రామ్ స్థితిలో వేటాడటాన్ని నిషేధించి వారికి పరీక్ష పెట్టాడు. ముఖ్యంగా దైవప్రవక్త సహచరులు హుదైబియా వద్ద బస చేసినప్పుడు ఎన్నో వేట జంతువులు వారికి దాపులో కనిపించేవి. అయితే ఆ రోజుల్లోనే ఈ నాలుగు ఆయతులు అవతరించాయి. వీటిలో సంబంధిత ఆజ్ఞలు ఇవ్వబడ్డాయి.

153. వేటాడే జంతువులంటే కేవలం తినటానికి పనికివచ్చే జంతువులు మాత్రమేనని ఇమామ్ షాఫయి అభిప్రాయపడ్డారు. అవి తప్ప ఇతరత్రా భూచర జంతువులను ఇహ్రామ్ స్థితిలో చంపినా ఫరవాలేదని చెప్పారు. కాని అత్యధికమంది పండితుల దృష్టిలో ఈ విచక్షణకు తావులేదు. తినడానికి ఉపయోగపడే జంతువులైనా – ఇతరత్రా జంతువులైనా వేటినీ చంపకూడదు. కాని హదీసులలో పేర్కొనబడిన 5 రకాల జంతువులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనయినా చంపవచ్చు. అవేమంటే ; 1. కాకి 2. డేగ 3. తేలు 4. ఎలుక 5. పిచ్చికుక్క (సహీహ్ ముస్లిం – కితాబుల్ హజ్). 'మరి పాము సంగతేమిటీ?' అని హజ్రత్ నాఫే గారిని అడగ్గా, 'దాన్ని చంపే విషయంలో భేదాభిప్రాయానికి తావేలేదు' అని ఆయన బదులిచ్చారు (ఇబ్నె కసీర్). ఇమామ్ మాలిక్, ఇమామ్ అహ్మద్ తదితర పండితులు తోడేలు, క్రూరమృగాలు, చిరుతపులి, పెద్దపులి, సింహం లాంటి జంతువులను కరిచే కుక్కల కోవలోకి తీసుకున్నారు. అందుచేత ఇహ్రామ్ స్థితిలో ఈ క్రూర జంతువులను చంపటం ధర్మసమ్మతమేనని భావించారు (ఇబ్నె కసీర్).

154. "ఉద్దేశ్యపూర్వకంగా" అన్న పదాన్నిబట్టి కొంతమంది విద్వాంసులేమంటారంటే, పొరపాటు వల్లగానీ, మరుపువల్లగానీ చంపిన జంతువుకుగాను పరిహారం (ఫిదియా) చెల్లించనవసరం లేదు. కాని మెజారిటీ ఉలమాలు మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ

مِّنكُمْ هَدْيًا بَٰلِغَ ٱلْكَعْبَةِ أَوْ كَفَّٰرَةٌ طَعَامُ مَسَٰكِينَ أَوْ عَدْلُ
ذَٰلِكَ صِيَامًا لِّيَذُوقَ وَبَالَ أَمْرِهِۦ ۗ عَفَا ٱللَّهُ عَمَّا سَلَفَ ۚ وَمَنْ عَادَ

అతడు తాను చంపిన జంతువుకు సమానమైన జంతువును పరిహారంగా చెల్లించటం అవశ్యం.[155] దానిని మీలోని ఇరువురు న్యాయశీలురు నిర్ణయించాలి.[156] పరిహారంగా యివ్వబడే జంతువును ఖుర్బానీ నిమిత్తం కాబా వద్దకు చేర్చాలి.[157] లేదా ఆ పాపానికి పరిహారంగా కొంత మంది పేదలకు అన్నం పెట్టాలి. లేదా దానికి సమానంగా ఉపవాసం పాటిం చాలి.[158] తాను పాల్పడిన చేష్టకు

పరిహారం చెల్లించాల్సిందేనని అంటున్నారు. ఎందుకంటే ఈ ఆయతులో 'ఉద్దేశ్య పూర్వకంగా' అన్న పదం సాధారణ పరిస్థితుల దృష్ట్యా చెప్పబడిందే కాని అది నియమం కాదు. ఖుర్‌ఆన్‌లో ఇటువంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి.

155. సమానమైన జంతువు (లేక అలాంటి జంతువు) అంటే సృష్టిరీత్యా, పరిమాణం రీత్యా దాంతో సరితూగే జంతువు అన్నమాట! హనఫీ విద్వాంసులు తలపోస్తున్నట్లుగా వెల రీత్యా సమానమైన జంతువు కాదు. ఉదాహరణకు జింకను చంపినట్లయితే దానిలాంటి (దానికి సమానమైన) మేకను పరిహారంగా ఇవ్వాలి. దుప్పిని చంపినట్లయితే అందుకు ఒక ఆవును పరిహారంగా ఇచ్చుకోవాలి. అయితే ఒకవేళ చంపిన జంతువుకు సమానమైన జంతువు ఏదీ లభ్యం కాని పక్షంలో దాని ఖరీదు కూడా పరిహారంగా ఇవ్వవచ్చు. ఆ పరిహార మొత్తాన్ని మక్కాకు పంపించాలి.

156. ఒకవేళ చంపబడిన జంతువుకు సమానమైన, అదే కోవకు చెందిన జంతువు దొరక్కపోతే, అట్టి పరిస్థితిలో న్యాయసమ్మతంగా ఆ జంతువు వెలను నిర్ధారించి, ఆ మొత్తంతో ఆహారపదార్థాలను కొని మక్కా నగరంలోని పేదప్రజల మధ్య ఒక్కొక్కరికి ఒక్కో 'ముద్' చొప్పున పంపిణీ చేయటం జరుగుతుంది. హనఫీ పండితుల ప్రకారం ఒక్కో పేదవాడికి రెండేసి 'ముద్'ల చొప్పున ఇవ్వాల్సి ఉంటుంది.

157. ఈ పరిహారం జంతువు రూపేణాగానీ, వెల రూపేణాగానీ కాబాకు చేరాలి. ఇక్కడ కాబా అంటే మొత్తం హరమ్ ప్రాంతం (ఫత్‌హుల్ ఖదీర్). అంటే ఆ పరిహారం మక్కా హరమ్ ప్రాంత పరిధిలో నివసించే నిరుపేదలకు పంచాలి.

158. పరిహారంగా పేదలకు అన్నం తినిపించటంగాని లేక అందుకు సమానంగా ఉపవాసాలు పాటించటంగాని – రెండిట్లో ఏదయినా చేయవచ్చు. చంపబడిన జంతువు మూల్యాన్నిబట్టి పేదలకు పెట్టబడే అన్నంలో హెచ్చుతగ్గులు ఉన్నట్లే

فَيَنْتَقِمُ اللّٰهُ مِنْهُ وَاللّٰهُ عَزِيْزٌ ذُو انْتِقَامٍ ﴿٩٥﴾

ఫలితాన్ని చవిచూసేందుకు (ఈ విధంగా నిర్ధారించబడింది). గతంలో జరిగిన దాన్ని అల్లాహ్ మన్నించాడు. ఇకమీదట కూడా ఎవరయినా అలా చేస్తే అల్లాహ్ ప్రతీకారం చేస్తాడు. అల్లాహ్ సర్వాధిక్యుడు, ప్రతీకారం చేసేవాడూను.

أُحِلَّ لَكُمْ صَيْدُ الْبَحْرِ وَطَعَامُهٗ مَتَاعًا لَّكُمْ وَلِلسَّيَّارَةِ وَحُرِّمَ عَلَيْكُمْ صَيْدُ الْبَرِّ مَا دُمْتُمْ حُرُمًا وَاتَّقُوا اللّٰهَ الَّذِيْٓ اِلَيْهِ تُحْشَرُوْنَ ﴿٩٦﴾

**96** సముద్రపు జంతువులను వేటాడటం, దాని ఆహారం మీకొరకు ధర్మసమ్మతం గావించబడింది.[159] మీ ప్రయోజనం కోసం, ప్రయాణీకుల కోసం కూడా. అయితే మీరు ఇహ్రాము స్థితిలో ఉన్నంతవరకూ భూమిపై వేటాడటం నిషేధించబడింది. అల్లాహ్‌కు భయ పడండి. ఆయన వద్దకే మీరంతా సమీకరించబడతారు.

ఉపవాసాలలో కూడా హెచ్చుతగ్గులు ఉంటాయి. ఉదాహరణకు : ఇహ్రామ్ దీక్షలో ఉన్న వ్యక్తిగనక ఒక జింకను చంపితే దానికి సమానమైన జంతువుగా మేకను పరిగణనలోకి తీసుకుని, జిబహ్ కొరకు దానిని కాబాకు తరలించాలి. ఒకవేళ మేక గనక లభ్యం కాకపోతే హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) అభిప్రాయం ప్రకారం ఆరుగురు అగత్యపరులకు అన్నం పెట్టాలి. లేదా మూడురోజుల పాటు ఉపవాసం ఉండాలి. ఒకవేళ 12 కొమ్ములు గల పెద్ద జింకనో, ఆ స్థాయికి చెందిన మరేదైనా జంతువునో చంపితే దానికి సమానంగా ఆవును పరిహారంగా ఇవ్వాల్సి ఉంటుంది. మరి ఆ సమయంలో ఆవుగనక లభ్యం కాకపోతే 20 మంది అభాగ్యులకు అన్నం పెట్టాలి. లేదా 20 రోజులపాటు ఉపవాసం పాటించాలి. చంపబడిన జంతువు దీనికన్నా పెద్ద తరహాకు చెందినదైతే అప్పుడు పరిహారంగా ఒంటెను సమర్పించు కోవాలి. మరి ఒంటెగనక లభ్యం కాకపోతే 30 మంది పేదలకు అన్నం పెట్టాలి లేదా 30 రోజులపాటు ఉపవాసం ఉండాలి (ఇబ్నె కసీర్).

159. **'సైద్'** అంటే ఇక్కడ భావం సజీవంగా ఉన్న నీటి జంతువులు. **'తఆముహు'** అంటే చనిపోవటం మూలంగా ఒడ్డుకు వచ్చిపడ్డ లేక నీటి ఉపరితలంపైకి తేలివచ్చిన చేపలు, తదితర జంతువులు. అవి సముద్రంలోనివైనా, నదులు, చెరువుల్లోనివైనా కావచ్చు. సముద్రంలోని జంతువులు ప్రాణం విడిచినా అవి హలాల్ (ధర్మ సమ్మతం)గానే

**97** గౌరవప్రద గృహమైన 'కాబా'ను అల్లాహ్ మానవ మనుగడ సాధనంగా చేశాడు. ఇంకా నిషిద్ధ మాసాన్నీ, హదీ పశువును (హరమ్ క్షేత్రంలో ఖుర్బానీ ఇవ్వబడే జంతువులను), మెడలలో పట్టాలు[160] వేసిన జంతువులను కూడా. ఆకాశాలలో, భూమిలో ఉన్న సమస్త వస్తువుల గురించి అల్లాహ్‌కు తెలుసనీ, ఆయన ప్రతిదీ క్షుణ్ణంగా ఎరిగినవాడన్న సంగతి మీకు తెలియడానికిగాను ఆయన ఇలా చేశాడు.

جَعَلَ اللّٰهُ الْكَعْبَةَ الْبَيْتَ الْحَرَامَ قِيٰمًا لِّلنَّاسِ وَالشَّهْرَ
الْحَرَامَ وَالْهَدْيَ وَالْقَلَآئِدَ ؕ ذٰلِكَ لِتَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ
يَعْلَمُ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ وَاَنَّ اللّٰهَ
بِكُلِّ شَیْءٍ عَلِيْمٌ ﴿٩٧﴾

**98** తెలుసుకోండి! అల్లాహ్ శిక్షించటంలో కఠినుడు. దాంతోపాటు అల్లాహ్ అపారంగా క్షమించేవాడు, కనికరించేవాడు కూడా.

اِعْلَمُوْٓا اَنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ وَاَنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٩٨﴾

**99** సందేశాన్ని అందజేయటం వరకే ప్రవక్త బాధ్యత. మీరు వెల్లడించేదీ, దాచి పెట్టేదీ – అంతా అల్లాహ్‌కు తెలుసు.

مَا عَلَى الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ ؕ وَاللّٰهُ يَعْلَمُ مَا تُبْدُوْنَ
وَمَا تَكْتُمُوْنَ ﴿٩٩﴾

పరిగణించబడతాయని హదీసుల ద్వారా రూఢీ అవుతోంది. వివరాలకు తఫ్సీర్ ఇబ్నె కసీర్, నైలుల్ అవ్‌తార్ గ్రంథాలను చూడగలరు.

160. కాబా గృహాన్ని 'బైతుల్ హరామ్' (నిషిద్ధ గృహం, పవిత్ర గృహం, గౌరవమర్యాదల గృహం) అని అనడానికి ప్రధాన కారణం దాని పరిధిలోకి వచ్చే ప్రాంతంలో వేటాడటం, చెట్లు నరకటం ఇత్యాదివి నిషేధించబడ్డాయి. ఆఖరికి కన్న తండ్రిని చంపిన దుర్మార్గుడు తారసపడినా ఆ పరిధిలో ప్రతీకారం తీర్చుకునేందుకు అనుమతించబడేది కాదు. అంతేగాక ఈ ప్రాంతం జనుల నివాసానికి, మనుగడకు యోగ్యమైన ప్రాంతంగా ఖరారు చేయబడింది. దీని భావం ఏమిటంటే ఈ పవిత్ర గృహం మూలంగా మక్కావాసుల జీవనం సుఖప్రదమవటమే గాకుండా, ఆర్థికంగా అది వారికి బలం చేకూరుస్తుంది. అలాగే పవిత్ర నెలలలో కాబా గృహానికి తరలించబడే జంతువులు కూడా మనుగడ సాధనాలే. ఎందుకంటే వీటిద్వారా కూడా మక్కావారికి పైన పేర్కొనబడిన ప్రయోజనాలు చేకూరేవి.

قُلْ لَّا يَسْتَوِي الْخَبِيْثُ وَالطَّيِّبُ وَلَوْ اَعْجَبَكَ كَثْرَةُ
الْخَبِيْثِ ۚ فَاتَّقُوا اللّٰهَ يٰۤاُولِي الْاَلْبَابِ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿١٠٠﴾

**100** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: అపవిత్రత యొక్క ఆధిక్యత నీకు ఎంత బాగా తోచినప్పటికీ అపవిత్రము–పవిత్రము ఎన్నటికీ సమానం కాలేవు.[161] కనుక ఓ వివేకవంతులారా! అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి, తద్వారా మీరు సాఫల్యం పొందవచ్చు.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَسْـَٔلُوْا عَنْ اَشْيَآءَ اِنْ تُبْدَ لَكُمْ
تَسُؤْكُمْ ۚ وَاِنْ تَسْـَٔلُوْا عَنْهَا حِيْنَ يُنَزَّلُ الْقُرْاٰنُ تُبْدَ
لَكُمْ ۚ عَفَا اللّٰهُ عَنْهَا ۗ وَاللّٰهُ غَفُوْرٌ حَلِيْمٌ ﴿١٠١﴾

**101** ఓ విశ్వాసులారా! మీకు గనక విడమరచి చెబితే మీకు బాధ కలిగించే టటువంటి విషయాలను గురించి అడగకండి. అయితే ఖుర్ఆన్ అవతరించే సమయంలో మీరు వాటిని గురించి ప్రశ్నిస్తే అవి మీకు విడమరచి చెప్పబడ తాయి.[162] ఇంతవరకు వేసిన ప్రశ్నలను అల్లాహ్ మన్నించాడు. అల్లాహ్ అమితంగా క్షమించేవాడు, సహనశీలుడు కూడా.

161. అపవిత్రం అంటే అధర్మం లేదా అవిశ్వాసి లేదా అపరాధి లేదా పనికిరానిది కావచ్చు. అలాగే పవిత్రం అంటే ధర్మసమ్మతం లేదా విశ్వాసి లేదా విధేయుడు లేదా మేలైన వస్తువు అన్న అర్థం కావచ్చు. లేక ఈ అర్థాలన్నీ దీని పరిధిలోకి రావచ్చు. అంటే ‘అశుద్ధత’ ఉన్న వస్తువు ఏదయినా – అది అవిశ్వాసమైనా, పాపకార్యమైనా, అపసవ్యమైన పనులైనా, నీతిమాలిన మాటలైనా – అది ఎంత హెచ్చుగా ఉన్నప్పటికీ ‘పరిశుద్ధత’తో పోటీపడజాలదు. ఇవి రెండూ ఎట్టి పరిస్థితిలోనూ సమానం కాలేవు. ఎందుకంటే అపరిశుభ్రత, అశుద్ధతల మూలంగా ఆ వస్తువులోని శుభం నశించిపోతుంది. కాగా; పరిశుద్ధతను సంతరించుకున్న వస్తువు పరిమాణంలో తక్కువగా ఉన్నప్పటికీ దానివల్ల శుభశ్రేయాలు ప్రాప్తిస్తూ ఉంటాయి.

162. ఈ ఆంక్ష ఖుర్ఆన్ అవతరించే కాలంలో ఉండేది. అధికప్రశ్నలు వేయవద్దని దైవప్రవక్త (సఅసం) స్వయంగా తన సహచరులకు చెప్పేవారు. ఒక హదీసు ప్రకారం ఆయన (స) ఇలా ప్రవచించారు : “ఎవరయినా, తాను వేసిన ప్రశ్న మూలంగా అప్పటివరకూ ధర్మసమ్మతం (హలాల్) గా ఉన్న వస్తువు నిషిద్ధం (హరామ్)గా ఖరారు చేయబడితే

**102** మీ పూర్వీకుల్లో కూడా కొందరు ఇలాంటి విషయాలను అడిగారు. మరి ఆ విషయాలను తిరస్కరించింది కూడా వారే.[163]

قَدْ سَأَلَهَا قَوْمٌ مِّن قَبْلِكُمْ ثُمَّ أَصْبَحُوا بِهَا كَافِرِينَ ﴿١٠٢﴾

**103** అల్లాహ్ 'బహీరా'నుగానీ, 'సాయిబా'నుగానీ, 'వసీలా'నుగానీ, 'హామ్'నుగానీ ఏర్పరచలేదు.[164] అయినప్పటికీ అవిశ్వాసులు అల్లాహ్‌కు అబద్ధాన్ని అంటగడుతున్నారు. వారిలో చాలామంది అవివేకులు.

مَا جَعَلَ اللَّهُ مِن بَحِيرَةٍ وَلَا سَائِبَةٍ وَلَا وَصِيلَةٍ وَلَا حَامٍ ۙ
وَلَٰكِنَّ الَّذِينَ كَفَرُوا يَفْتَرُونَ عَلَى اللَّهِ الْكَذِبَ ۖ
وَأَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ ﴿١٠٣﴾

అతను ముస్లింలలో అందరికన్నా పెద్ద నేరస్థుడవుతాడు" (సహీహ్ బుఖారీ : హదీసు నెంబరు – 7289; సహీహ్ ముస్లిం : కితాబుల్ ఫజాయెల్).

163. మీ పూర్వీకులు ఒడిగట్టిన పాపానికి మీరు కూడా పాల్పడతారేమో జాగ్రత్త! ఉదాహరణకు: "దేవుడు మీపై హజ్ యాత్రను విధిగా నిర్ణయించాడు" అని దైవప్రవక్త (స) పలికారు. "ఏటేటా విధిగా హజ్ చేయాల్సిందేనా?" అని ఒక వ్యక్తి ఆయన్ని ప్రశ్నించాడు. దానికాయన (స) మౌనం వహించారు. కాని ఆ వ్యక్తి మూడుసార్లు అదేమాటను అడిగేసరికి, "ఒకవేళ నేను 'అవున'ని అంటే ఏటేటా అది 'విధి'గా ఖరారైపోతుంది. అదే గనక జరిగితే ఏటేటా హజ్ చేయటం మీకు సాధ్యం కాదు" అని బదులిచ్చారాయన (సహీహ్ ముస్లిం : కితాబుల్ హజ్ – హదీసు నెంబరు – 412; ముస్నదె అహ్మద్, సుననె అబూ దావూద్, నసాయి, ఇబ్నె మాజ). ఈ ఆయతు నేపథ్యంలో కొంతమంది వ్యాఖ్యాతలు ఇలా అభిప్రాయపడ్డారు : అల్లాహ్ తన గ్రంథంలో ఏ విషయాన్నయినా ప్రస్తావించకపోతే, ఆ విషయమై ఆయన మన్నింపుల వైఖరిని అవలంబించాడని తలపోయాలి. కాబట్టి ఆ విషయమై మీరు కూడా ఆయనలాగే మౌనంగా ఉండిపోండి (ఇబ్నె కసీర్). వేరొక హదీసులో మహాప్రవక్త (స) స్పష్టంగా ఇలా వక్కాణించారు : "మీకు తెలుపబడని విషయాల గురించి మీరు నన్ను ప్రశ్నించకండి. ఎందుకంటే మీకు పూర్వం గతించిన సమాజాల వారు పదే పదే ప్రశ్నల వర్షం కురిపించి, ప్రవక్తలతో విభేదించి వినాశానికి గురయ్యారు" (సహీహ్ ముస్లిం : కితాబుల్ హజ్).

164. అరబ్బులు పూర్వం తమ దేవతల పేర మొక్కుబడిగా సమర్పించుకునే వివిధ రకాల జంతువులివి. వీటి గురించి రకరకాల వ్యాఖ్యానాలు చేయబడ్డాయి. సహీహ్ బుఖారీలో హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యబ్ (రజి) కథనం ప్రకారం దీని వ్యాఖ్యానం ఇలా ఉంది :

**104** “అల్లాహ్ అవతరింపజేసిన ఆదేశాల వైపుకు, ప్రవక్త వైపుకు రండి” అని వారితో అన్నప్పుడు, “మా తాత ముత్తాతలు అవలంబిస్తూ ఉండగా మేము చూసిన విధానమే మాకు చాలు” అని వారంటారు. ఏమిటీ? వారి తాత ముత్తాతలకు ఏమీ తెలీకపోయినప్పటికీ, వారు సన్మార్గంలో నడవనప్పటికీ వీరు వాళ్లనే అనుసరిస్తారా?

وَإِذَا قِيلَ لَهُمْ تَعَالَوْا إِلَىٰ مَا أَنزَلَ اللَّهُ وَإِلَى الرَّسُولِ قَالُوا
حَسْبُنَا مَا وَجَدْنَا عَلَيْهِ آبَاءَنَا ۚ أَوَلَوْ كَانَ آبَاؤُهُمْ لَا يَعْلَمُونَ
شَيْئًا وَلَا يَهْتَدُونَ ﴿١٠٤﴾

**105** ఓ విశ్వసించిన వారలారా! మీరు మీ గురించి జాగ్రత్తపడండి. మీరు గనక సన్మార్గంలో నడుస్తున్నట్లయితే దారి తప్పిన వారు మీకు ఎలాంటి నష్టం కలిగించజాలరు.[165] మీరంతా అల్లాహ్ వద్దకే మరలిపోవలసి ఉంది. అప్పుడు ఆయన మీరు చేసిన కర్మలన్నింటినీ మీకు తెలుపుతాడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا عَلَيْكُمْ أَنفُسَكُمْ ۖ لَا يَضُرُّكُم مَّن ضَلَّ إِذَا
اهْتَدَيْتُمْ ۚ إِلَى اللَّهِ مَرْجِعُكُمْ جَمِيعًا فَيُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿١٠٥﴾

**1. బహీరా :** పాలు పితకకుండా వదలివేయబడే పశువు. ఆ పాలు దేవతలకు ప్రత్యేకం అని అనేవారు. ఇలాంటి పశువుల పొదుగులను ఎవరూ ముట్టుకోరు.

**2. సాయిబా :** ఇవి దేవతల పేర వదలి వేయబడిన పశువులు. వాటిని వాహనంగా గానీ, బరువు మోయటానికిగాని ఉపయోగించేవారు కారు.

**3. వసీలా :** ఒకసారి ఆడ ఒంటెను ఈని, రెండవసారి కూడా ఆడ ఒంటెనే ఈనిన ఒంటెను దేవతల పేర వదలిపెట్టేసేవారు.

**4. హామ్ :** అనేక ఒంటె పిల్లల పుట్టుకకు మూలంగా నిలిచిన మగ ఒంటె. ఇటువంటి మగ ఒంటె చేత వ్యవసాయ పనులు చేయించటం, వాహనంగా ఉపయోగించటం భావ్యం కాదని తలచి దాన్ని దేవతల పేర వదలిపెట్టేవారు. ఈ విధంగా దేవతల పేర పశువులను వదలిపెట్టిన ప్రప్రథమ వ్యక్తి అమ్ర్ బిన్ ఆమిర్ ఖుజాయి అని కూడా ఈ హదీసు ద్వారా తెలియవస్తోంది. “అతడు నరకంలో ప్రేగులు లాగటం నేను చూశాను” అని మహాప్రవక్త (సఅసం) తెలిపారు (సహీహ్ బుఖారీ : అల్ మాయిదా సూరా వ్యాఖ్యానం). అల్లాహ్ ఈ విధంగా పశువులను నిర్ణయించలేదనీ,

**106** ఓ విశ్వాసులారా! మీలో ఎవరి కయినా మరణ సమయం దగ్గరపడి, అతడు విల్లు చెప్పదలచినప్పుడు మీలోని ఇద్దరు వ్యక్తులు సాక్షులుగా ఉండటం భావ్యం. ఆ ఇద్దరు వ్యక్తులూ ధర్మచింతన గలవారై ఉండాలి. (వారు మీ వారై ఉండాలి).[166] లేదా మీరు ప్రయాణావస్థలో

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا شَهَادَةُ بَيْنِكُمْ إِذَا حَضَرَ أَحَدَكُمُ الْمَوْتُ
حِينَ الْوَصِيَّةِ اثْنَانِ ذَوَا عَدْلٍ مِّنكُمْ أَوْ آخَرَانِ مِنْ غَيْرِكُمْ إِنْ
أَنتُمْ ضَرَبْتُمْ فِي الْأَرْضِ فَأَصَابَتْكُم مُّصِيبَةُ الْمَوْتِ

మొక్కుబడులను ఆయన తన కోసమే ప్రత్యేకించాడని ఈ ఆయతులో విశదపరచ బడింది. అయితే దేవతల పేర జంతువులను కేటాయించే పద్ధతులు ముష్రిక్కులు సృష్టించినవే. దేవతల, మిథ్యాదైవాల పేర జంతువులను అచ్చువేసి వదిలే ఆచారం నేటికీ ముష్రిక్కులలోనూ, కథాకథిత ముస్లిములలోనూ అమల్లో ఉంది. దైవం కాపాడుగాక!

165. ఈ ఆయతును అర్థం చేసుకోవటంలో కొంతమంది పొరబడ్డారు. తమ స్వీయ ఆచరణ పట్ల శ్రద్ధవహిస్తే సరిపోతుందనీ, మంచిని పెంచవలసిన, చెడులను నిర్మూలించవలసిన అవసరం లేదని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ అభిప్రాయం సరైంది కాదు. ఎందుకంటే సమాజంలో మంచిని పెంపొందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఒక ముస్లిం గనక ఈ విద్యుక్త ధర్మాన్ని త్యజిస్తే అసలు అతను సన్మార్గం మీదే ఉన్నట్లు కాదు. ఎందుకంటే 'సన్మార్గం' అన్నమాటలో మంచిని గురించి ఆజ్ఞాపించే, చెడుల నుంచి ఆపే బాధ్యత కూడా ఉంది. మరోవైపు పై ఆయతులో అల్లాహ్ **'ఇజహ్ తదైతుమ్'** (మీరు సన్మార్గంలో నడుస్తున్నప్పుడు) అనే నియమం పెట్టాడు. దీనిద్వారా తెలిసేదేమిటంటే మంచిని పెంచే, చెడుని త్రుంచే గురుతర బాధ్యతను విస్మరించి, కేవలం స్వీయ సంస్కరణకు మాత్రమే పరిమితమయిపోతే దానివల్ల ప్రయోజనం ఏమీ ఉండదు. అందుకే, ప్రజలు ఈ ఆయతును అర్థం చేసుకోవటంలో పొరబడ్డారని హజ్రత్ అబూబక్ర్ (రజి)కు తెలిసినప్పుడు, "ప్రజలారా! మీరు ఈ ఆయతును అన్వయింపజేయటంలో పొరబడ్డారు. దైవప్రవక్త (సఅసం) ప్రబోధిస్తుండగా నేను విన్నాను – 'చెడు జరుగుతుండగా ప్రజలు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తే, దాన్ని సంస్కరించే ప్రయత్నం చేయకపోతే అల్లాహ్ వారిని తన శిక్షకు గురిచేసే సమయం దగ్గర పడిందనుకోండి" (ముస్నదె అహ్మద్: సంపుటి–1 ; తిర్మిజీ – హదీసు – 2178. అబూ దావూద్ – 4338 వ హదీసు). ఇంతకీ ఈ ఆయతు యొక్క అసలు అర్థం ఏమిటంటే, మీరు ఎంతగా బోధపరచినప్పటికీ జనులు మంచి వైపుకు మరలకపోతే, మీకు వాటిల్లే నష్టం ఏమీ ఉండదు. మీరు మాత్రం సన్మార్గాన ఉండి, చెడుల జోలికి పోకుండా ఉంటే చాలు. అయితే సమాజం నైతికంగా మరీ దిగజారిపోయి

تَحْبِسُونَهُمَا مِنْ بَعْدِ الصَّلٰوةِ فَيُقْسِمٰنِ بِاللّٰهِ اِنِ ارْتَبْتُمْ
لَا نَشْتَرِيْ بِهٖ ثَمَنًا وَّلَوْ كَانَ ذَا قُرْبٰى ۙ وَلَا نَكْتُمُ شَهَادَةَ
اللّٰهِ اِنَّآ اِذًا لَّمِنَ الْاٰثِمِيْنَ ﴿١٠٦﴾

ఉండి, మీకు మరణ విపత్తు దాపురిస్తే[167] అన్యులిద్దరిని కూడా సాక్షులుగా తీసుకోవచ్చు. ఒకవేళ మీకు అనుమానం కలిగితే నమాజు అనంతరం ఆ ఇద్దరినీ ఆపుకోండి. మరి వారిద్దరూ దేవునిపై ప్రమాణం చేసి ఇలా చెప్పాలి : "మేము స్వప్రయోజనం కోసం ప్రమాణాలను అమ్ముకునేవాళ్ళం కాము.[168] (మేము సాక్ష్యమిచ్చే వ్యక్తి) మా బంధువు అయినాసరే (మేము నిష్పక్షపాతంగానే వ్యవహరిస్తాము). అల్లాహ్ యొక్క సాక్ష్యాన్ని మేము దాచి పెట్టము. ఒకవేళ మేమలా చేస్తే ఘోరమైన పాపానికి పాల్పడిన వారమవుతాము."

---

మంచిని పెంపొందించటానికి పరిస్థితులు ఏమాత్రం అనువుగా లేనపుడు, ప్రాణ భయం ఉన్నప్పుడు ఈ బాధ్యతను – తాత్కాలికంగా – విడనాడవచ్చు.

166. "వారు మీ వారై ఉండాలి" – అంటే 'ముస్లిములై ఉండాలి' అని కొంతమంది తలపోయగా, 'వీలునామా వ్రాసే వాని తెగవారై ఉండాలి' అని మరి కొంతమంది భావించారు. "అన్యులిద్దరు" అన్న వాక్యంలో కూడా రెండు అర్థాలున్నాయి. 1. ముస్లిమేతరులూ (గ్రంథవహులు) కావచ్చు లేదా మరణశాసనం వ్రాసేవాని తెగకు చెందని వ్యక్తులు అని కూడా కావచ్చు.

167. మనిషి ప్రయాణావస్థలో తీవ్రంగా వ్యాధిగ్రస్తుడై, బ్రతికి బయటపడే ఆస్కారం లేనపుడు న్యాయవంతులైన ఇద్దరు వ్యక్తులను సాక్షులుగా పెట్టి వీలునామా వ్రాయదలిస్తే వ్రాయవచ్చు.

168. అంటే సాక్షులు మోసానికి పాల్పడినట్లుగానీ, వీలునామాను మార్చినట్లుగానీ మృతుని వారసులకు అనుమానం వస్తే వారు నమాజు చేసిన తరువాత జనుల సమక్షంలో నిలదీసి వారినుంచి ప్రమాణం తీసుకోవాలి. మరోవైపు ప్రమాణం చేసేవారు కూడా, తాము ఈ వ్యవహారంలో ఎలాంటి ప్రతిఫలం తీసుకోవటంగానీ, లబ్ధిని పొందటం గానీ చేయలేదని చెప్పాలి.

**107** ఆ తరువాత ఆ ఇద్దరు సాక్షులు ఏదయినా పాపానికి పాల్పడ్డారని తెలిస్తే,[169] ఎవరికి వ్యతిరేకంగానయితే పాపం జరిగిందో వారిలో (మృతునికి) చాలా దగ్గరి వారైన ఇద్దరు వ్యక్తులు ముందుకు వచ్చి ఆ ఇద్దరి స్థానంలో నిలబడి,[170] "వారిద్దరి సాక్ష్యం కన్నా మా సాక్ష్యం ఎక్కువ సత్యబద్ధమైనది. ఈ విషయంలో మేము ఎలాంటి అతిక్రమణకూ పాల్పడటంలేదు. మేమే గనక అలా చేస్తే పరమ దుర్మార్గుల మవుతాము" అని అల్లాహ్‌పై ప్రమాణం చేసి చెప్పాలి.

**108** ఈ పద్ధతివల్ల వారు యథాతథంగా సాక్ష్యమిస్తారనీ, తాము ప్రమాణాలు చేసిన తరువాత ప్రమాణాలు తమకు వ్యతిరేకంగా పరిణమిస్తాయన్న భయం[171] వారికి ఉంటుందని ఆశించబడుతోంది. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. వినండి! అల్లాహ్ అవిధేయ జనులకు సన్మార్గం చూపడు.

فَإِنْ عُثِرَ عَلَىٰٓ أَنَّهُمَا ٱسْتَحَقَّآ إِثْمًا فَـَٔاخَرَانِ يَقُومَانِ مَقَامَهُمَا
مِنَ ٱلَّذِينَ ٱسْتَحَقَّ عَلَيْهِمُ ٱلْأَوْلَيَـٰنِ فَيُقْسِمَانِ بِٱللَّهِ
لَشَهَـٰدَتُنَآ أَحَقُّ مِن شَهَـٰدَتِهِمَا وَمَا ٱعْتَدَيْنَآ إِنَّآ إِذًا
لَّمِنَ ٱلظَّـٰلِمِينَ ﴿١٠٧﴾

ذَٰلِكَ أَدْنَىٰٓ أَن يَأْتُوا۟ بِٱلشَّهَـٰدَةِ عَلَىٰ وَجْهِهَآ أَوْ يَخَافُوٓا۟ أَن
تُرَدَّ أَيْمَـٰنٌۢ بَعْدَ أَيْمَـٰنِهِمْ ۗ وَٱتَّقُوا۟ ٱللَّهَ وَٱسْمَعُوا۟ ۗ وَٱللَّهُ
لَا يَهْدِى ٱلْقَوْمَ ٱلْفَـٰسِقِينَ ﴿١٠٨﴾

169. అంటే వారు చేసిన ప్రమాణం బూటకమని స్పష్టమైపోతే.

170. అంటే మృతుని వారసులు, సమీపబంధువులైన ఇరువురు వ్యక్తులు ముందుకు వచ్చి, మొదటి సాక్షులిద్దరూ అన్యాయానికి పాల్పడ్డారనీ, తమకు చెందవలసిన హక్కును కాజేశారని నొక్కిచెప్పాలి. ఈ వ్యవహారంలో తాము ఎలాంటి మోసానికి పాల్పడటం లేదనీ, ఎవరిపైనా నీలాపనిందలు మోపటం లేదని ప్రకటించాలి.

171. ఇలా ఒకటికి రెండుసార్లు నిలదీసి ప్రమాణాలు తీసుకునే పద్ధతివల్ల జనులు సాక్ష్యాల విషయంలో జాగ్రత్తపడే అవకాశం ఉంది. ఎందుకంటే వారు గనక అబద్ధపు ప్రమాణాలు చేస్తే ఏ క్షణంలోనయినా బండారం బయటపడవచ్చు. ఈ ఆయతు అవతరణ వెనుక బుదైల్ బిన్ అబూ మర్యమ్ సంఘటన ఒకటి ఉంది. ఆయన

یَوۡمَ یَجۡمَعُ اللّٰہُ الرُّسُلَ فَیَقُوۡلُ مَاذَاۤ اُجِبۡتُمۡ ؕ قَالُوۡا لَا عِلۡمَ لَنَا ؕ اِنَّکَ اَنۡتَ عَلَّامُ الۡغُیُوۡبِ ﴿۱۰۹﴾

**109** ఏ రోజున అల్లాహ్ ప్రవక్తలందరినీ సమావేశపరచి "మీకు ఏం సమాధానం లభించింది?" అని అడుగుతాడో ఆ రోజు, "మాకేమీ తెలియదు.[172] నిశ్చయంగా రహస్య విషయాల గురించి పరిపూర్ణ జ్ఞానం కలవాడవు నువ్వే" అని వారంటారు.

ఒకసారి వర్తకం నిమిత్తం సిరియా వెళ్ళారు. అక్కడ తీవ్రంగా జబ్బుపడి, మరణ సమయం ఆసన్నమయిందని భావించారు. ఆయన దగ్గర వర్తక సామగ్రితో పాటు ఒక వెండి పాత్ర కూడా ఉంది. అప్పుడాయన ఇద్దరు క్రైస్తవులను సాక్షులుగా తీసుకుని, తన తదనంతరం ఈ సామగ్రి తన వారసులకు అందజేయాలని చెప్పారు. ఆ తరువాత ఆయన చనిపోయారు. ఆ సాక్షులిరువురూ తిరిగి వచ్చాక వర్తక సామగ్రిని మాత్రం వారసులకు ముట్టజెప్పారు. కాని వెండిపాత్రను అమ్ముకుని చెరి సగం పంచుకున్నారు. ఆ సామగ్రిలో ఒక కవరు కనిపించింది. అందులో వస్తుసామగ్రి జాబితా కూడా ఉంది. దాని ప్రకారం ఒక వెండిపాత్ర లెక్కలోకి రావటం లేదు. దాని గురించి వారిని అడిగితే తమకేమీ తెలియదని అబద్ధపు ప్రమాణం చేశారు. అయితే ఆ పాత్రను వాళ్లు ఒక నగల వ్యాపారికి అమ్మినట్లు తెలిసింది. అప్పుడు మృతుని వారసులు ఆ ముస్లిమేతర సాక్షులకు వ్యతిరేకంగా ప్రమాణం చేసి ఆ పాత్ర పైకాన్ని రాబట్టుకున్నారు. ఈ ఉల్లేఖనం ప్రామాణికత రీత్యా బలహీనమైనది (తిర్మిజీ). అయితే మరొక ఆధారం ద్వారా హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) చేత కూడా ఈ సంఘటన సంక్షిప్తంగా ఉల్లేఖించబడింది. అల్లామా అల్బానీ దీనిని ప్రామాణికమైందిగా ఖరారు చేశారు (సహీహ్ తిర్మిజీ – సంపుటి – 3, నెంబర్ – 2449).

172. తమజాతి ప్రజలు తమ పట్ల చేసిన వ్యవహారం గురించి ప్రవక్తలకు తెలిసే ఉంటుంది. అయితే ప్రళయదినం నాటి భీతావహ పరిస్థితి వల్లనో లేక ప్రళయదిన అధినేత అయిన అల్లాహ్ సమక్షంలో మాట్లాడే ధైర్యం లేకనో వారు చెప్పటానికి నిరాకరిస్తారు. లేదా తాము చనిపోయిన తరువాత ఆయా జాతుల వారు అవలంబించిన పోకడలను గురించి తమకు ఏమీ తెలియదన్నది వారి ఉద్దేశమై ఉండవచ్చు. అదీగాక రహస్య విషయాల జ్ఞానమంతా అల్లాహ్‌కు మాత్రమే ఉంది. ఆ విషయాన్నే ప్రవక్తలు వెల్లడించారు.

దీన్నిబట్టి బోధపడేదేమిటంటే దైవప్రవక్తలకు అగోచర విషయాల జ్ఞానం ఉండదు. కేవలం అల్లాహ్ మాత్రమే అగోచర విషయాల జ్ఞాని. కాకపోతే దైవదౌత్య బాధ్యతల నిర్వహణకు సంబంధించిన కొన్ని విషయాలు ప్రవక్తలకు తెలియజేయబడతాయి.

**110** అప్పుడు అల్లాహ్ ఈ విధంగా అడుగుతాడు : “మర్యమ్ కుమారుడవైన ఓ ఈసా! నేను నీకూ, నీ తల్లికి ప్రసాదించిన అనుగ్రహాన్ని జ్ఞప్తికి తెచ్చుకో. అప్పుడు రూహుల్ ఖుదుస్[173] ద్వారా నేను నీకు సహాయం చేశాను. నీవు ఊయలలో ఉన్నప్పుడు,[174] పెద్దవాడైన తరువాత కూడా ప్రజలతో మాట్లాడేవాడివి. అప్పుడు నేను నీకు గ్రంథాన్నీ, వివేకాన్నీ తౌరాతునూ, ఇంజీలునూ[175] నేర్పాను. అప్పుడు నీవు నా అనుమతితో, మట్టితో పక్షి ఆకారం లాంటిదాన్ని తయారుచేసి, అందులోకి ఊదగానే నా అనుమతితో అది (నిజంగానే) పక్షి అయిపోయేది. అలాగే నీవు నా అనుమతితో పుట్టుగుడ్డినీ, కుష్టు రోగినీ బాగుచేసే వాడివి. నా అనుమతితో మృతులను లేపి నిలబెట్టే వాడివి.[176] నీవు

اِذْ قَالَ اللّٰهُ يٰعِيْسَى ابْنَ مَرْيَمَ اذْكُرْ نِعْمَتِيْ عَلَيْكَ وَعَلٰى
وَالِدَتِكَ ۘ اِذْ اَيَّدْتُّكَ بِرُوْحِ الْقُدُسِ ۣ تُكَلِّمُ النَّاسَ
فِي الْمَهْدِ وَكَهْلًا ۚ وَاِذْ عَلَّمْتُكَ الْكِتٰبَ وَالْحِكْمَةَ وَالتَّوْرٰىةَ
وَالْاِنْجِيْلَ ۚ وَاِذْ تَخْلُقُ مِنَ الطِّيْنِ كَهَيْـَٔةِ الطَّيْرِ
بِاِذْنِيْ فَتَنْفُخُ فِيْهَا فَتَكُوْنُ طَيْرًاۢ بِاِذْنِيْ وَتُبْرِئُ

అవి కూడా వహీ ద్వారా తెలియపరచబడతాయి. ఒకరి ద్వారా ఒక విషయాన్ని తెలుసుకునేవారు అగోచర విషయాల జ్ఞాని కాజాలరు. ప్రత్యక్షంగా అన్ని విషయాల జ్ఞానం కలవాడు మాత్రమే అగోచర జ్ఞాని కాగలడు.

173. ‘రూహుల్ ఖుదుస్’ అంటే దైవదూత హజ్రత్ జిబ్రయీల్ (అలైహిస్సలాం) అని భావం. ఇంతకుముందు అల్ బఖరా సూరాలోని 87వ ఆయతులో కూడా ఈ విషయం వచ్చింది.

174. హజ్రత్ మర్యమ్ (అలైహిస్సలాం) పసికందు అయిన ఈసాను ఎత్తుకుని తన జాతి ప్రజల వద్దకు వచ్చినప్పుడు, వారు ఆ పసివాణ్ణి చూసి ఆశ్చర్యపోయారు. ఆయన పుట్టుక గురించి ప్రజలు రకరకాల ప్రశ్నల వర్షం కురిపించసాగారు. తల్లడిల్లిన ఆ తల్లి ఆ పసివాని వంక చూడగా, పాలు త్రాగే వయసులోనే ఆ బాలుడు దైవాజ్ఞతో తన జాతి జనులతో మాట్లాడాడు. ‘పెద్దవాడైన తరువాత కూడా సంభాషించాడు’ అంటే ప్రవక్తగా నియుక్తుడైన పిమ్మట దైవసందేశాన్ని అందజేశాడని అర్థం.

175. ఆలి ఇమ్రాన్ సూరాలోని 48వ ఆయతు క్రింద ఈ వివరణ ఇవ్వబడింది.

176. ఈ మహిమల ప్రస్తావన కూడా ఆలి ఇమ్రాన్ సూరాలోని 49వ ఆయతులో వచ్చింది.

స్పష్టమైన నిదర్శనాలతో ఇస్రాయీలు వంశీయుల వద్దకు వచ్చినపుడు, 'ఇది స్పష్టమైన మాయాజాలం తప్ప మరేమీ కాదు' అని వారిలోని సత్య తిరస్కారులు చెప్పారు.[177] ఆ సమయంలో మేము వారిని నీ నుంచి ఆపాము.[178]

الْأَكْمَهَ وَالْأَبْرَصَ بِإِذْنِي وَإِذْ تُخْرِجُ الْمَوْتَىٰ بِإِذْنِي وَإِذْ كَفَفْتُ بَنِي إِسْرَائِيلَ عَنكَ إِذْ جِئْتَهُم بِالْبَيِّنَاتِ فَقَالَ الَّذِينَ كَفَرُوا مِنْهُمْ إِنْ هَٰذَا إِلَّا سِحْرٌ مُّبِينٌ ﴿١١٠﴾

177. ప్రవక్త మాటలను ధిక్కరించేవారు సాధారణంగా అతను చూపే సూచనలను, మహిమలను జాలవిద్య అని చెప్పి తేలిగ్గా కొట్టిపారేస్తారు. జాలవిద్య తాంత్రిక విద్యలకు సంబంధించినది. దైవప్రవక్తలు ఇలాంటి మంత్రతంత్రాల జోలికి అసలుపోరు. పైగా ప్రవక్తల ద్వారా ప్రస్ఫుటమయ్యే మహిమలు సర్వాధికారి అయిన అల్లాహ్ శక్తికి ప్రబల తార్కాణంగా ఉంటాయి. ఎందుకంటే ఈ మహిమలు దైవాజ్ఞతోనే ఉనికిలోకి వస్తాయి. వాటి వెనుక దేవుని పరమార్థం ఉంటుంది. ఏ ప్రవక్త అయినా తాను కోరినప్పుడల్లా దైవాజ్ఞతో నిమిత్తం లేకుండా మహిమలను చూపలేడు. అందుకే హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు) గారి మహిమల ప్రస్తావన వచ్చినప్పుడు అల్లాహ్ నాలుగుసార్లు 'నా అనుమతితో' అని చెప్పాడు. ప్రవక్త ఈసా ఏ మహిమను చూపినా అది తన ఆజ్ఞమేరకే జరిగిందని అల్లాహ్ స్పష్టం చేశాడు. ఈ కారణంగానే వివిధ మహిమలు చూపమని మక్కాలోని ముష్రిక్కులు అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం)ను కోరినప్పుడు, ఆయన ఏమన్నారో చూడండి : "నా ప్రభువు పరమ పవిత్రుడు (ఆయనకు ఏదీ అసాధ్యం కాదు. ఆయన బలహీనతలన్నింటికీ అతీతుడు. అయితే మహిమలు చూపవలసిన అవసరం నిజంగానే ఉందా? ఉంటే ఎట్టి పరిస్థితుల్లో చూపాలి? ఈ సంగతి ఆయనకే తెలుసు. తదనుగుణంగానే ఆయన నిర్ణయం గైకొంటాడు) నేనైతే మానవుణ్ణి మరియు ప్రవక్తను మాత్రమే." అంటే నా అంతట నేను ఎలాంటి మహిమలు చూపలేను. (వివరాలకు బనీ ఇస్రాయీల్ సూరా 91 – 93 ఆయతులు చూడండి).

మొత్తమ్మీద చెప్పొచ్చేదేమంటే దైవప్రవక్తలు చూపే మహిమలకు మంత్రతంత్రాలతో, చేతబడితో ఎలాంటి సంబంధం లేదు. ఒకవేళ సంబంధమే గనక ఉండి ఉంటే మంత్రగాళ్లు ప్రవక్తల మహిమలకు విరుగుడును కూడా కనుగొనేవారు. ప్రపంచంలోని పేరుమోసిన మంత్రగాళ్ళంతా కలసి కూడా దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) మహిమలకు విరుగుడును ప్రదర్శించలేకపోయారు. పైగా దైవాజ్ఞతో ప్రదర్శించబడిన మహిమలను తాము ఎదుర్కోలేమని తెలియగానే వారు ముస్లింలుగా మారిపోయారు.

178. యూదులు హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు)ను చంపటానికి పన్నిన కుట్ర గురించి ఈ వాక్యంలో సూచించటం జరిగింది. అల్లాహ్ వారి బారినుంచి ఆయన్ని కాపాడుతూ,

وَاِذۡ اَوۡحَیۡتُ اِلَی الۡحَوَارِیّٖنَ اَنۡ اٰمِنُوۡا بِیۡ وَبِرَسُوۡلِیۡ
قَالُوۡۤا اٰمَنَّا وَاشۡهَدۡ بِاَنَّنَا مُسۡلِمُوۡنَ ﴿۱۱۱﴾

**111** "మీరు నన్నూ, నా ప్రవక్తనూ విశ్వసించండి" అని నేను హవారీలకు ఆజ్ఞాపించినప్పుడు,[179] "మేము విశ్వసించాము, మేము పూర్తిగా విధేయులమయ్యాము అన్నదానికి నువ్వు సాక్షిగా ఉండు" అని వారన్నారు.

اِذۡ قَالَ الۡحَوَارِیُّوۡنَ یٰعِیۡسَی ابۡنَ مَرۡیَمَ هَلۡ یَسۡتَطِیۡعُ
رَبُّكَ اَنۡ یُّنَزِّلَ عَلَیۡنَا مَآئِدَةً مِّنَ السَّمَآءِ ؕ قَالَ
اتَّقُوا اللّٰهَ اِنۡ كُنۡتُمۡ مُّؤۡمِنِیۡنَ ﴿۱۱۲﴾

**112** "మర్యమ్ కుమారుడవైన ఓ ఈసా! నీ ప్రభువు మా కోసం ఆహార పదార్థాలతో నిండిన ఒక పళ్లాన్ని ఆకాశం నుంచి దింపగలడా?"[180] అని హవారీలు అడిగిన సందర్భం జ్ఞాపకం చేసుకోదగినది. అప్పుడు ఈసా, "మీరే గనక విశ్వాసులైతే అల్లాహ్‌కు భయపడండి"[181] అన్నాడు.

---

ఆయన్ని ఆకాశంపైకి లేపుకున్నాడు. వివరాలకు ఆలి ఇమ్రాన్ సూరాలోని 54వ ఆయతును చూడండి.

179. "హవారీలు" అంటే దైవప్రవక్త ఈసా (అలైహిస్సలాం)ను విశ్వసించి, ఆయనకు మద్దతుగా నిలిచిన అనుయాయులు. వారు మొత్తం 12 మంది అని చెప్పబడుతోంది. ఇక్కడ 'వహీ' అంటే దైవదూత ద్వారా పంపబడిన 'వహీ' కాదు. ఇక్కడ 'వహీ' అంటే భావం దేవుని తరఫున కొంతమంది మనసులలో కల్పించబడే సద్బుద్ధి. లేక దివ్య సంకేతం. ఇలాంటి సంకేతమే దైవప్రవక్త మూసా తల్లిగార్కి, దైవప్రవక్త ఈసా మాత హజ్రత్ మర్యమ్ గారికి కూడా ఇవ్వబడింది. ఈ సంకేతాన్నే దివ్య ఖుర్ఆన్ 'వహీ'గా పేర్కొన్నది.

ఇక్కడ సంకేతాన్ని 'వహీ'గా పేర్కొనటం చూసి కొంతమంది, మూసా ప్రవక్త తల్లి మరియు మర్యమ్ లిరువురూ స్త్రీ ప్రవక్తలయి ఉంటారనీ, వారి మీదకు కూడా వహీ అవతరిస్తూ ఉండవచ్చనీ తలపోశారు. కాని ఇది సరైనది కాదు.

180. అరబీలో 'మాయిద' అని అనబడింది. మాయిద అంటే ఆహారంతో కూడుకున్న పాత్ర, పళ్ళెం అని అర్థం. అందుకే వడ్డించిన విస్తరి అన్న భావంలో కూడా దీన్ని తీసుకుంటారు. ఈ సూరా కూడా ఈ పేరుతోనే ఉంది అన్నది గమనార్హ విషయం. దైవప్రవక్త ఇబ్రాహీం లోగడ ఏ విధంగానయితే మరణానంతర జీవితాన్ని కళ్ళారా చూడాలని అభిలషించారో అదేవిధంగా హవారీలు తమ ఆత్మ తృప్తికోసం ఇలాంటి ఒక పాత్రను ఆకాశం నుంచి దించమని కోరారు.

181. అంటే, మీరు ఇలాంటి విపరీతమైన కోర్కెలు కోరకండి. ఇలాంటి కోర్కెలు మీ పాలిట

قَالُوا نُرِيدُ أَن نَّأْكُلَ مِنْهَا وَتَطْمَئِنَّ قُلُوبُنَا وَنَعْلَمَ أَن قَدْ
صَدَقْتَنَا وَنَكُونَ عَلَيْهَا مِنَ الشَّاهِدِينَ ﴿١١٣﴾

**113** దానికి వారిలా అన్నారు : "అందులోని ఆహారాన్ని తినాలని, తద్వారా మా మనసులు సంతృప్తి చెందాలనీ, నీవు మాకు చెప్పినదంతా సత్యమనే నమ్మకం మాలో మరింత పెరగాలనీ, మేము సాక్ష్యమిచ్చే వారం కాగలగాలనీ కోరుకుంటున్నాము."

قَالَ عِيسَى ابْنُ مَرْيَمَ اللَّهُمَّ رَبَّنَا أَنزِلْ عَلَيْنَا مَائِدَةً مِّنَ السَّمَاءِ
تَكُونُ لَنَا عِيدًا لِّأَوَّلِنَا وَآخِرِنَا وَآيَةً مِّنكَ ۖ وَارْزُقْنَا
وَأَنتَ خَيْرُ الرَّازِقِينَ ﴿١١٤﴾

**114** అప్పుడు మర్యమ్ కుమారుడగు ఈసా ఇలా వేడుకున్నాడు : "ఓ అల్లాహ్! మా ప్రభూ! ఆకాశం నుంచి మాపై ఆహారంతో నిండిన పళ్లాన్ని దించు. దాన్ని మా కొరకు అనగా మాలోని తొలివారు, తుది వారందరికీ సంతోషకరమైన విషయం (పండుగ) కావాలి.[182] ఇంకా నీ తరఫున అది ఒక సూచన కాగలగాలి. నీవు మాకు ఆహారం ప్రసాదించు. నీవు అందరికన్నా శ్రేష్ఠమైన ఆహార ప్రదాతవు."

పరీక్షగా పరిణమించవచ్చు. మీ కోరిక మేరకు ఒకవేళ ఇలాంటి మహిమ మీకు చూపించబడిన తరువాత కూడా మీరు విశ్వాసంలో బలహీనులుగా మారితే, అది మీ శిక్షకు కారణంగా మారవచ్చు. అందుకే మీరు ఇలాంటి విపరీతమైన డిమాండ్లు చేసి దైవాగ్రహాన్ని కొనితెచ్చుకోకండి. దైవానికి భయపడండి అని హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) హవారీలకు నచ్చజెప్పారు.

182. ఇస్లామీయ షరీయతుల్లో పండుగ అంటే అర్థం జాతీయపండుగో, స్వాతంత్ర్య దినోత్సవమో కాదు. అవధులు మీరిన ఆనంద ప్రలాపనలతో, నీతీ నియమాలకు తిలోదకాలిచ్చి, షరీయతు ఆదేశాలను కాలరాచి తైతక్కలాడే ఉత్సవం అంతకన్నా కాదు. ఈ రోజుల్లో పర్వదినాన్ని ఈ అర్థంలోనే తీసుకోవటం పరిపాటి అయి పోయింది. కాని ఆకాశ ధర్మాలలో (షరీయతులలో) అసలు పండుగ అనేది ఒక సామూహిక ఉత్సవం అయి ఉంటుంది. ఆ రోజు ఆ సమాజంలోని సభ్యులంతా కలసి దేవుడు చేసిన మేళ్లకు గాను కృతజ్ఞతలు తెలుపుకుంటారు. ఆయన గొప్పదనాన్ని, ఔన్నత్యాన్ని చాటిచెప్పే తక్బీర్లు పలుకుతారు. దైవదాస్య భావం తొణికిసలాడే విధంగా స్తుతిగీతికను ఆలాపిస్తారు. దైవప్రవక్త ఈసా (అలైహిస్సలాం) ఆ రోజును 'పండుగ

قَالَ اللّٰهُ اِنِّیْ مُنَزِّلُهَا عَلَیْكُمْ ۚ فَمَنْ یَّكْفُرْ بَعْدُ مِنْكُمْ فَاِنِّیْۤ اُعَذِّبُهٗ عَذَابًا لَّاۤ اُعَذِّبُهٗۤ اَحَدًا مِّنَ الْعٰلَمِیْنَ ﴿۱۱۵﴾

**115** దానికి అల్లాహ్ ఇలా జవాబిచ్చాడు: "సరే, ఆ ఆహారాన్ని నేను మీపై అవత రింపజేస్తాను.[183] మరి ఆ తరువాత కూడా మీలో ఎవరయినా అవిశ్వాసానికి పాల్పడితే లోకంలో ఎవరికీ విధించ నటువంటి శిక్షను వారికి విధిస్తాను."

రోజు'గా జరుపుకోవాలని అభిలషించటంలోని పరమార్థం కూడా అదే. కొంతమంది మహానుభావులు ఈ 'మాయిద పండుగ' (ఈదె మాయిద)ను ఆధారంగా చేసుకుని 'ఈదె మీలాద్' కూడా అటువంటి సంతోషదాయక ఘడియేనని భాష్యం చెప్పారు. కాని అసలు ఈ 'ఈదె మాయిద' 'షరీయతె ముహమ్మదీ'కి సంబంధించినదే కాదు. ఒకవేళ ఇస్లాం గనక దాన్ని కొనసాగించదలిస్తే ఆ మేరకు ప్రకటన చేయబడేది. అదలా ఉంచితే, ఆ రోజు పండుగ రోజు కాగలగాలి అన్న అభిలాషను మాత్రమే ప్రవక్త ఈసా వెల్లడించారు. ఒకవేళ పండుగ అన్నా కూడా దాన్ని, పై వాక్యాల్లో వివరించినట్టుగానే అర్థం చేసుకోవాలి. కాని 'ఈదె మీలాద్'లో ఇటువంటివేమీ లేవు. కనుక బిద్అతీలు జరుపుకునే 'ఈదె మీలాద్'కు ఇస్లామీయ షరీయతులో ఎలాంటి ఆధారం లేదనీ, అది ధర్మంలో కల్పించబడిన ఓ సరికొత్త పోకడ (బిద్అత్) అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఇస్లాంలో రెండే రెండు పండుగలున్నాయి. 1. ఈదుల్ ఫిత్ర్ 2. ఈదుల్ అజ్హా. ఈ రెండు పండుగలు మినహా మరో పండుగ ఏదీ లేదు.

183. ఇంతకీ ఆ ఆహార పదార్థాల పాత్ర ఆకాశం నుంచి అవతరించిందా? లేదా? దీన్ని విడమరచి చెప్పే ప్రామాణికమైన, స్పష్టమైన దైవప్రవక్త (స) గారి హదీసు ఏదీ లేదు. కాకపోతే ఇమామ్ షౌకానీ, ఇమామ్ ఇబ్నె జరీర్ తబ్రీ సహా అధికసంఖ్యాక విద్వాంసులు "ఆ పాత్ర అవతరించింది" అనే అంటున్నారు. "దాన్ని మీపై అవతరింపజేస్తాను" అన్న ఖుర్ఆన్ వాక్యాన్ని వారు ఆధారంగా తీసుకున్నారు. అల్లాహ్ వాగ్దానం సత్యబద్ధం అన్న విషయంలో ఎలాంటి సందేహానికి తావు లేదుగాని, "అవతరింపజేసిన తరువాత కూడా ఎవరయినా విశ్వాసఘాతకులుగా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షిస్తాను" అని ఆయన చెప్పటాన్ని బట్టి దేవుని వాగ్దానం షరతుతో కూడుకున్నదైపోయింది. దేవుడు ఈ షరతు విధించేసరికి 'ఆహారపాత్రను దించవలసిన అవసరం లేద'ని హవారీలు చెప్పారని మరికొంతమంది విద్వాంసులు పేర్కొన్నారు. ఇమామ్ ఇబ్నె కసీర్ కూడా ఈ వాదనను సమర్థించారు. ఆ పాత్ర అవతరించిందన్న విషయం క్రైస్తవులలో కూడా ప్రసిద్ధిచెందలేదు. క్రైస్తవ గ్రంథాలలో కూడా పొందుపర చబడి లేదు. నిజంగా అది అవతరించి ఉంటే ఆ విషయం ఖ్యాతి గడించటమే గాక,

وَإِذْ قَالَ اللَّهُ يَٰعِيسَى ابْنَ مَرْيَمَ ءَأَنتَ قُلْتَ لِلنَّاسِ اتَّخِذُونِي
وَأُمِّيَ إِلَٰهَيْنِ مِن دُونِ اللَّهِ ۖ قَالَ سُبْحَٰنَكَ مَا يَكُونُ لِي أَنْ أَقُولَ
مَا لَيْسَ لِي بِحَقٍّ ۚ إِن كُنتُ قُلْتُهُۥ فَقَدْ عَلِمْتَهُۥ ۚ تَعْلَمُ مَا فِي نَفْسِي
وَلَا أَعْلَمُ مَا فِي نَفْسِكَ ۚ إِنَّكَ أَنتَ عَلَّٰمُ الْغُيُوبِ ﴿١١٦﴾

**116** (ఆ తరువాత) "మర్యమ్ పుత్రుడవైన ఓ ఈసా! అల్లాహ్‌ను వదలి నన్నూ, నా తల్లిని ఆరాధ్య దైవాలుగా చేసుకోండి అని, నీవు ప్రజలకు చెప్పావా?"[184] అని అల్లాహ్ (నిలదీసి) అడిగే సందర్భం కూడా స్మరించుకోదగినదే. అప్పుడు ఈసా ఇలా విన్నవించుకుంటారు: "(ఓ అల్లాహ్!) నిన్ను పరమ పవిత్రునిగా భావిస్తున్నాను. ఏ మాటను అనే హక్కు నాకు లేదో అలాంటి మాటను అనటం నాకేమాత్రం తగదు. ఒకవేళ నేను గనక అలాంటిదేదైనా అని ఉంటే అది నీకు తెలిసి ఉండేది. నా మనసులో ఏముందో కూడా నీకు తెలుసు. కాని నీలో ఏముందో నాకు తెలీదు.[185] నిశ్చయంగా నీవు సమస్త గుప్త విషయాలను ఎరిగినవాడవు.

వారి గ్రంథాలలో కూడా గ్రంథస్థం అయి ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు. వాస్తవం అల్లాహ్‌కే తెలుసు.

184. ఈ ప్రశ్న తీర్పుదినాన వేయబడుతుంది. అల్లాహ్‌ను వదలి ఇతరత్రా వస్తువులను, మనుషులను ఆరాధ్య దైవాలుగా చేసుకున్న వారికి ఇది హెచ్చరిక లాంటిది. మీరు ఎవరిని ఆరాధ్యదైవాలుగా, అక్కరలు తీర్చేవారుగా తలపోశారో వారు కూడా దేవుని దర్బారులో నిలదీయబడతారు. రెండో విషయం ఏమంటే, క్రైస్తవులు ఏసుక్రీస్తుతో పాటు ఆయన తల్లి అయిన మర్యమ్‌ను కూడా దైవంగా చేసుకున్నారు. మూడో ముఖ్య విషయం: దైవేతర ఆరాధ్యదేవుళ్లు (మిన్‌దూనిల్లాహ్) అంటే ముష్రిక్కులు పూజించే రాళ్లు రప్పలు, చెట్టుపుట్టలు మాత్రమే కాదు. ప్రజలు ఏదో ఒక ఉద్దేశంతో, భక్తితో ఆరాధించే పుణ్యపురుషులు, సజ్జనులు, మహనీయులు కూడా 'దైవేతర ఆరాధ్య దేవుళ్ళ' కోవలోకి వస్తారు. ఉదాహరణకు : హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు), హజ్రత్ మర్యమ్ (అలైహిస్సలాం).

185. తనవద్ద అగోచర జ్ఞానం లేదని దైవప్రవక్త ఈసా (అలైహిస్సలాం) ఎంత స్పష్టంగా, మరెంత నిర్ద్వంద్వంగా చెబుతున్నారో చూడండి!

مَا قُلْتُ لَهُمْ إِلَّا مَا أَمَرْتَنِي بِهِ أَنِ اعْبُدُوا اللَّهَ رَبِّي وَرَبَّكُمْ
وَكُنتُ عَلَيْهِمْ شَهِيدًا مَّا دُمْتُ فِيهِمْ فَلَمَّا تَوَفَّيْتَنِي كُنتَ
أَنتَ الرَّقِيبَ عَلَيْهِمْ وَأَنتَ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ ﴿١١٧﴾

**117** 'నా ప్రభువూ, మీ ప్రభువూ అయిన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి' అని నీవు చెప్పమని ఆజ్ఞాపించిన విషయం తప్ప మరో మాటను నేను వారికి చెప్పలేదు.[186] నేను వారిమధ్య ఉన్నంత కాలం వారిపై సాక్షిగా ఉన్నాను. నీవు నన్ను పైకి లేపుకున్న తరువాత నువ్వే వారిని కనిపెట్టుకుని ఉన్నావు.[187] వాస్తవానికి అన్ని విషయాలను కనిపెట్టుకుని ఉండేవాడవు నువ్వే.

186. హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) ఉయ్యాలలో ఉన్న పసితనంలోనూ, యుక్తవయస్సు వచ్చిన తరువాత కూడా ప్రజలను ఏకదైవారాధన వైపుకు పిలిచారన్నది గమనార్హ విషయం.

187. అరబీలో **'తవఫ్ఫైతనీ'** అని అనబడింది. ప్రపంచం నుండి నీవు నన్ను రప్పించుకున్న తరువాత అని దీనిభావం. ఆలి ఇమ్రాన్ సూరాలోని 55వ ఆయతులో కూడా దీని ప్రస్తావన వచ్చింది. దీన్నిబట్టి బోధపడేదేమిటంటే ప్రవక్తలకు ఏ విషయాలు తెలిసినా, అవి దైవప్రసాదితం అయి ఉంటాయి. అంతకుమించి వారివద్ద గుప్త విషయాల జ్ఞానం ఉండదు. ఒకరి మార్గదర్శకం లేకుండా ఆది నుంచి అంతం వరకూ సమస్త విషయాల జ్ఞానం కలవాడే 'రహస్య విషయాల జ్ఞాని' అనబడతాడు. ఈ రకమయిన జ్ఞానం అల్లాహ్‌కు తప్ప వేరెవరికీ లేదు. అందుచేత అల్లాహ్ మాత్రమే అగోచర విషయాల జ్ఞాని. ఈ గుణం వేరొకరిలో లేదు.

ఒక హదీసులో ఇలా ఉంది : ప్రళయదినాన హష్ర్ మైదానంలో, మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) అనుయాయులు కొంతమంది ఆయన (స) వైపుకు వస్తూ ఉంటారు. కాని దైవదూతలు వారిని పట్టుకుని వేరొకవైపు లాక్కుపోతుంటారు. "వారిని నా వద్దకు రానివ్వండి. వాళ్లు నా అనుయాయులు" అని ఆయన (స) చెప్పగా, "(ఓ ముహమ్మద్! వీళ్ల నిజస్వరూపం) మీకు తెలీదు. మీ తదనంతరం వీళ్లు ధర్మంలో లేనిపోని కొత్త విషయాలను కల్పించారు" అని దైవదూతలంటారు.

ఈ సంగతి తెలియగానే తను కూడా, సదాచారి అయిన దైవదాసుడు ఈసా (అలైహిస్సలామ్) చెప్పినట్టు "నేను వారి మధ్య ఉన్నంతకాలం వారిపై సాక్షిగా ఉన్నాను. నీవు నన్ను పైకి లేపుకున్న తర్వాత నువ్వే వారిని కనిపెట్టుకొని ఉన్నావు" అని

**118** ఒకవేళ నీవు వారిని శిక్షించినట్లయితే వారు నీ దాసులు. నీవు గనక వారిని క్షమించినట్లయితే నిశ్చయంగా నీవు సర్వాధిక్యుడవు, వివేచనాపరుడవు."[188]

إِن تُعَذِّبْهُمْ فَإِنَّهُمْ عِبَادُكَ وَإِن تَغْفِرْ لَهُمْ فَإِنَّكَ أَنتَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿١١٨﴾

**119** అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తాడు: "ఈ రోజు సత్యవంతులకు వారి సత్యం ప్రయోజనకరమవుతుంది.[189] క్రింద కాలువలు ప్రవహించే (స్వర్గ) వనాలు వారికి ప్రాప్తిస్తాయి. అందులో వారు కలకాలం ఉంటారు. అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు. వారు అల్లాహ్ పట్ల సంతుష్టులయ్యారు. వాస్తవానికి గొప్ప సాఫల్యమంటే ఇదే.

قَالَ اللَّهُ هَٰذَا يَوْمُ يَنفَعُ الصَّادِقِينَ صِدْقُهُمْ لَهُمْ جَنَّاتٌ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا رَّضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ ذَٰلِكَ الْفَوْزُ الْعَظِيمُ ﴿١١٩﴾

**120** భూమి, ఆకాశాలు ఇంకా వాటిలో ఉన్న సమస్త వస్తువుల ఆధిపత్యం అల్లాహ్‌దే. ఆయన అన్నింటిపై అధికారం కలవాడు.

لِلَّهِ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا فِيهِنَّ وَهُوَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿١٢٠﴾

దేవునితో అంటానని ముహమ్మద్ (సఅసం) చెప్పారు. (సహీహ్ బుఖారీ : తఫ్సీర్ సూరతుల్ మాయిద ; సహీహ్ ముస్లిం – బాబు ఫనాయిద్దున్యా వ బయానుల్ హష్ర్ యౌమల్ ఖియామ).

188. అల్లాహ్! వీళ్ల వ్యవహారం పూర్తిగా నీ అధీనంలో ఉంది. నీవు ఎలా వ్యవహరించినా అది నీ యిష్టం. నిన్ను నిలదీసి అడిగే వారెవరూ లేరు అన్నది హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) పలుకుల ఆంతర్యం.

"ఆయన తాను చేసే పనులకు ఎవరి ముందూ జవాబుదారు కాడు. కాని అందరూ (ఆయన ముందు) జవాబుదారులే" (అల్ అంబియా – 23). ఈ ఆయతులో దేవుని సమక్షంలో దాసుని అశక్తత, నిస్సహాయ స్థితి వ్యక్తపరచటంతో పాటు, దేవుని ఔన్నత్యం, శక్తి, తిరుగులేని అధికారం, సార్వభౌమత్వం కూడా వివరించబడ్డాయి. ఈ రెండు విషయాల ఆధారంగా మన్నింపు కూడా అర్థించబడింది. సుబ్‌హానల్లాహ్! ఎంత విచిత్రమైన, నిగూఢమైన వచనమిది!! అందుకే మహాప్రవక్త (సఅసం) ఒక రోజు

రాత్రి నఫిల్ నమాజులో ఖుర్‌ఆన్ పారాయణం చేస్తూ ఈ ఆయతు దగ్గరకు రాగానే తన ఉద్వేగాన్ని ఆపుకోలేకపోయారు. ఆయన (స) మనోఫలకంపై దీని ప్రభావం ఎంతగా పడిందంటే అన్ని రకాతులలోనూ ఈ ఆయతునే పఠించసాగారు. ఈ పఠనం తెల్లవారేదాకా సాగింది (ముస్నదె అహ్మద్ – సంపుటి: 5,పేజీ – 149).

189. ఆ రోజు ఏక దైవారాధకులకు మాత్రమే వారి ఏక దైవారాధన లాభకరం అవుతుందని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఈ ఆయతుకు భావార్థం చెప్పారు. అంటే ఆ రోజు బహుదైవారాధకుల క్షమాపణలు స్వీకరించబడవన్నమాట.